ఇన్స్పెక్షన్ ప్యానల్ సమీక్ష కోసం అభ్యర్థనకు
భారతదేశం: ప్రతిపాదిత అమరావతి
సుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్
(పి౧౬౫౮౦౫) యొక్క **యాజమాన్య**
ప్రతిస్పందన

భారతదేశం యొక్క ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనను యాజమాన్యం సమీక్షించింది: ప్రతిపాదిత అమరావతి పాలనీయ ముఖ్యపట్టణ నగర అభివృద్ధి ప్రాజెక్ట్ (పి౧౬౫౮౦౫), ఇన్స్పెక్షన్ ప్యానల్ ద్వారా మే ౨౪ మరియు మే౨౮, ౨౦౧౮ న రెండు భాగాలుగా అందుకోబడింది అమరియు జూన్ ౧౨, ౨౦౧౮ న రిజిస్టర్ చేయబడింది (ఆర్క్యు౧౮/౦౪). యాజమాన్యం ఈ క్రింది ప్రతిస్పందనను సిద్ధం చేసింది.

జూలై ౨౧, ౨౦౧౮

ఈ పత్రం ఒక అనువాదం, ఇది ఆసక్తిగల పక్షాలకు ఒక సేవగా అందించబడుతుంది. ఈ అనువాదం యొక్క టెక్స్ట్ గనక ఇంగ్లీషులోని అసలు అధికారిక పత్రం యొక్క ఏదైనా టెక్స్ట్ తో అసంబద్ధంగా ఉంటే, ఇంగ్లీషులోని అసలు అధికారిక పత్రంది చెల్లుబడి అవుతుంది.

అంశాలు

సంకేతాక్షరాలు మరియు సంక్షిప్త పదాలు iv

I. ఉపోద్ఘాతం ౧

II. అభ్యర్థన ౧

III. ప్రాజెక్ట్ 3

IV. యాజమాన్య ప్రతిస్పందన ౧౦

V. ముగింపు ౨౨

చిత్రాలు

చిత్రము ౧. నగర సరిహద్దులలో చేర్చవలసిన గ్రామాలతో పాటు, ప్రణాళీకరించబడిన అమరావతి నగర చిత్రపటము (ఐబిఆర్‌డి నం. ౪3౦౧౧)

అనుబంధాలు

అనుబంధం ౧ క్లెయిమ్స్ మరియు
ప్రతిస్పందనలు అనుబంధం ౨. ఎల□పిఎస్
కొరకు మద్దతు లేఖ
అనుబంధం 3. తాఖీదు అర్జీ మరియు సుప్రీం కోర్టు జడ్జిమెంట్
అనుబంధం ౪ సంప్రదింపు వర్క్‌షాప్ పై స్థానిక మాధ్యమ కవరేజ్

సంకేతాక్షరములు మరియు సంక్షిప్త పదాలు

ఎఐఐబి	ఏషియన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్
ఎపి	ఆంధ్ర ప్రదేశ్
ఎపిసిఆర్డిఎ	ఆంధ్ర ప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ
ఎఎస్సిసిడిపి	అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్
బిపి	బ్యాంక్ ప్రక్రియ
ఇఐఎ	వాతావరణ ప్రభావ అంచనా
ఇఎంపి	వాతావరణ నిర్వహణ ప్రణాళిక
ఇఎస్ఎంఎఫ్	వాతావరణ మరియు సామాజిక నిర్వహణ ఫ్రేం వర్క్
ఇఎస్ఎంపి	వాతావరణ మరియు సామాజిక నిర్వహణ ప్రణాళిక
ఐబిఆర్డి	పునర్నిర్మాణము మరియు అభివృద్ధి కొరకు అంతర్జాతీయ బ్యాంక్
ఐఎస్డిఎస్	ఇంటెగ్రేటెడ్ సేఫ్ గార్డ్స్ డేటా షీట్
కిమీ	కిలో మీటర్
ఎల్ఎఆర్ఆర్ చట్టం	భూ స్వాధీన, పునరావాస మరియు పున:పరిష్కార చట్టం
ఎల్పి	భూ సేకరణ
ఎల్పిఎస్	భూ సేకరణ పథకం
ఓపి	ఆపరేషనల్ విధానం
పిఐడి	ప్రాజెక్ట్ సమాచార పత్రం
ఆర్ఎపి	పున:పరిష్కార చర్య ప్రణాళిక
ఆర్పిఎఫ్	పున:పరిష్కార విధాన ఫ్రేం వర్క్
ఎస్ఇఎస్ఎ	వ్యూహాత్మక వాతావరణ మరియు సామాజిక అంచనా
ఎస్ఐఎ	సామాజిక ప్రభావ అంచనా

కరెన్సీ యూనిట్ - భారతీయ రూపాయి (జూన్౨౬, ౨౦౧౬ వరకు)

అమెరికన్ డాలర్ ౧ = రూ. ౬౪.౩౮౬౦

రూ. ౧ = ౦.౦౧౫౫౦ అమెరికన్ డాలర్

ఎక్జిక్యూటివ్ సారాంశము

ఇన్స్పెక్షన్ ప్యానెల్ అభ్యర్ధన మరియు నేపథ్యం

i. *ప్రతిపాదిత భారత్: అమరావతి పాలనీయ ముఖ్య పట్టణ అభివృద్ధి ప్రాజెక్ట్ (ఎఎస్‌సిసిడిపి లేదా ప్రాజెక్ట్) ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన* రాజధాని నగరం, *అమరావతి నగర అభివృద్ధికి సహకరించడం లక్ష్యంగా కలిగి ఉంది. నిర్దిష్టంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్, కొన్ని ఎంపిక చేయబడిన, కొత్త మౌలిక సదుపాయలకు, ఇప్పటికే ఉన్న గ్రామీణ మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేసుకోవడం, వరదలనుండి ఉపశాంతి పొందడం ద్వారా వాతావరణ అనుకూలతను పెంచుకోవడం, మరియు అమరావతి నగర పరిధిలోని ఎంపిక చేయబడిన ప్రస్తుత మరియు భవిష్య నివాసితులకు మెరుగైన నగర సేవల ద్వారా పయోజనం కలిగించగల నగర పాలనా సామర్థ్యాన్ని నిర్మించడానికి ఆర్థిక సహాయాన్ని ఎంచుకుంది.* అదనంగా, ప్రస్తుత సంస్థలైన, అమలుపరచు ఏజెన్సీ వంటివి మరియు కొత్త అమరావతి నగరం క్రింద ఏర్పరచబడే సంస్థలు, ప్రతిపాదిత ప్యాజెక్ట్ క్రింద, ఈ సంస్థాగత అభివృద్ధి చర్యల వలన మరియు సాంకేతికత తోడ్పాటు వలన లబ్ధిపొందుతాయి.

ii. *అమరావతి నగరానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు భూ సేకరణ, సంప్రదింపుల సెటిల్మెంట్ మరియు ప్రఖ్యాత డొమైన్ ద్వారా భూమిని సేకరిస్తున్నారు.* అమరావతి నగరం కొరకు సేకరించబడు (సుమారుగా ౮౬ శాతం) ఎక్కువ భూమి, భూసేకరణ పథకం క్రింద చేయబడుచున్నది, ఇందులో వ్యవసాయ భూమిని, ఇందులో పాల్గొనే భూయజమానుల నుండిసేకరించబడుతుంది, వారు వారి భూమిని నగరం కొరకు బదిలీ చేసి, ఆ తరువాత చిన్నవిగా, కానీ సర్వీస్ చేయబడిన నగరీకరణ ప్లాట్లుగా పొందుతారు.

iii. *గణనీయమైన నగర అభివృద్ధి సవాళ్ళను భారతదేశం ఎదుర్కొంటూంది కాబట్టి, నగర ప్రాంతాలలో పెరుగుతున్న జనాభాకోసం భూమి లభ్యత లేకపోవడం వలన, దేశంల బ్యాంక్ నియామకంలో ఒక నూతనపరికల్పన భూ వినియోగ విధానం ఉపయోగించడంలో ప్రతిపాదిత ప్రాజెక్ట్ అనేదు ముఖ్యమైన అడుగు కావచ్చు.* భారతదేశంలో, నేపాల్ మరియు ప్రపంచంలోని ఎన్నో చోట్ల (ఉదా., ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, కొరియా, యునైటెడ్ స్టేట్స్) లో విజయవంతంగా ఉపయోగించబడింది.

iv. *ప్రతిపాదిత ప్రాజెక్ట్ పస్తుతం సిద్ధం చేయబడుతూ ఉంది మరియు ఇంకా అప్రైజ్ చేయబడలేదు, ఇంకా సంరక్షణా పత్రాలు తుదిరూపు దాల్చుకోలేదు.* ప్రాజెక్ట్ ఆవృత్తంలోని తదుపరి దశ, నిర్ణయ సమావేశం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పరిధి మరియు డిజైన్ ను యాజమాన్యం వీక్షించి, అప్రైజల్ ను అధీకృతం చేయాలా లేదా అని నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయ సమావేశం ౨౦౧౭ చివరలో జరగవచ్చని ఆశించడమైనది.

v. *ఎల్‌పిఎస్ ద్వారా ప్రతిపాదిత కొత్త ముఖ్యపట్టణానికి భూ సేకరణ వలన మరియు ఇతర మార్గాలలో మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన పనుల వలన వారికి హాని కలుగుతుందని అభ్యర్ధనదారులు ఆపాదించారు. ఇన్స్పెక్షన్* కొరకు వారి అభ్యర్ధనలో అభ్యర్ధనదారులు వారు ఎల్‌పిఎస్ లో చేరలేదని నోట్ చేసారు. అభ్యర్ధన దారులు తమను ఎల్‌పిఎస్ లో చేరాలని బలవంతం చేస్తున్నారని మరియు ఎల్‌పిఎస్ లేదా సంప్రదింపుల పరిష్కారం మరియు ప్రఖ్యాత డొమైన్ క్రింద పొందిన భూమి వలన వారి జీవనభృతులకు, పర్యావరణానికి, ఆహార సంరక్షణకు, పున:పరిష్కారానికి మరియు సంప్రదింపుల లోపానికి హాని కలిగిస్తుందని ఆపాదించారు.

యాజమాన్య ప్రతిస్పందన

vi. *అమరావతి నగర అభివృద్ధి కొరకు పొందిన భూమి కొరకు పరిహారానికి సంబంధించిన అభ్యర్ధనదారుల ఆందోళనలను యాజమాన్యం అర్ధం చేసుకుంది.* అభ్యర్ధనదారుల నుండి చేయబడిన ఆపాదనలను యాజమాన్యం జాగ్రత్తగా సమీక్షించింది మరియు ప్రతిపాదిత పాజెక్ట్, బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లుగా ఏదైనా బ్యాంక్ సహకారం ఉండునట్లుగా నిర్ధారించుకుంటుంది. ---

----

యాజమాన్యం, ఋణగ్రహీతతో కలిసి ఒక కార్యాచరణ ప్రణాళికపై సమ్మతించి, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళలనలను పరిష్కరిస్తుంది.

vii. *ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య అపాయాలు మరియు ప్రభావాల తగిన విశ్లేషణ తరువాత మరియు బ్యాంక్ యొక్క సంతృప్తి మేరకు వాటిని పరిష్కరించడానికి తగిన ఉపశాంతి ప్రమాణాలనుమాత్రమే ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకు వెళ్ళాలనేది యాజమాన్యం నిర్ణయిస్తుంది.* నిర్ణయ సమావేశానికి ముందుగా, యాజమాన్యం, తగినవిధంగా సంప్రదించబడిన సురక్షణా పత్రాలను పూర్తి చేయుటకు మరియు ఎల్‌పిఎస్, సంప్రదింపుల సెటిల్మెంట్ మరియు ఉద్భవన డొమైన్ తో సహా ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద భూమి స్వాధీనంచేసుకోబడు ప్రక్రియ యొక్క విశ్లేషణ తరువాత కట్టుబడి ఉంటుంది; మరియు సంభావ్య పర్యావరణ మరియు సామాజిక అపాయాలు మరియు ప్రభావాలు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఇవి ఎలా పరిష్కరించబడతాయి అనేదానిపై అంచనా వేస్తుంది. ఇంకా నిర్ణయ సమావేశం ముందు, యాజమాన్యం, కొనసాగుతున్న సంప్రదింపు కొరకు ఒక ప్రణాళిక పూర్తి చేయడానికి మరియు ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి ఇబ్బందులను పరిష్కరించు వ్యవస్థను ఏర్పరచడానికి, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు దాని సురక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహంతో పనిచేస్తుంది.

viii. *అభ్యర్థనదారుల బలవంతాన్ని యాజమాన్యం చాలా తీవ్రంగా పరిగణిస్తుంది మరియు ఎలాంటి బలవంతపు రూపాన్ని మాఫీ చేయదని నొక్కి వక్కాణిస్తోంది.* కొన్ని బలవంతపు ఆపాదనలలో ప్రత్యేకంగా పేర్లున్న భూ యజమానులను యాజమాన్యం కలిసింది, వీరికి బ్యాంక్ వారు ఎలాంటి బలవంతం చేయడంకానీ లేదా అలాంటివి జరగబోవని హామీ ఇచ్చారు. అమరావతి నగరంలో మరిన్ని అవకాశాల కొరకు ప్రాంతంలోని గ్రామాలను చాలా సార్లు సందర్శించి, బాధిత ప్రజలను సంప్రదించి, బలవంతపు ఆపాదనల గురించిన మరింత సమాచారం సేకరించింది. ఈ సమస్య సంబంధంగా అదనపు సమాచారం అందుకోవడానికి స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులను చేయడానికి ఒక స్వంతంత్ర పక్షాన్ని నియమించు ప్రకియలో యాజమాన్యం ఉంది.

ix. *యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలు చేయు ఏజెన్సీతో మరియు సంఘాలతో కలిసి పనిచేసి, ఒక స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను చేపడుతుంది.* క్రియాశీలక మరియు బలవంత రహితంగా బహిరంగ వాటాదారుల నియామకం, అనేది ప్రాజెక్ట్ కోసం, బ్యాంక్ సహకారాన్ని ఒక ముందస్తు ఆవశ్యకత అని ప్రభుత్వానికి తెలపండి మరియు యాజమాన్యం, ప్రాజెక్ట్ డిజైన్ ల వాటాదారుల ఇన్పుట్ ను తీసుకోవాలని ఆశిస్తుంది; బ్యాంక్ వారు, సంఘాల ద్వారా విశ్వసించబడిన స్థానిక సంస్థలతో లేదా స్వతంత్ర తృతీయపక్షంతో కూడా కలిసి పనిచేసి వాటాదారుల అభిప్రాయాలను సేకరించి, ఏదైనా బలవంతాన్ని గుర్తిస్తుంది.

x. *యాజమాన్యం, జీవనభృతులు మరియు రీసెటిల్మెంట్ పై ప్రతిపాదిత పాజెక్ట్ యొక్క సంభావ్య ప్రభావాలను, తగినవిధంగా అంచనావేయబడినవి, నిర్ధారించుకొనుటకు మరియు ఏవైనా గుర్తించబడిన ప్రభావాలు బ్యాంక్ విధానం ప్రకారంగా నిర్వహించబడునట్లుగా నిర్ధారించుకొనుటకు కట్టుబడి ఉంటుంది.* ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్ సహకారంతో ముందుకు వెళ్ళాలా వద్దా అని నిర్ణయించుకునే ముందుగా బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉంటుందని యాజమాన్యం ధృవీకరిస్తుంది.

xi *ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు ఆర్థిక సహాయం అందించాలా లేదా అని యాజమాన్యం ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత యొక్క తొలిదశలోనే ఉందని, అందుచేట బ్యాంక్ విధానాలు మరియు ప్రక్రియల యొక్క గణనీయమైన అనువర్తనం ఇంకా తీసుకోబడలేదని యాజమాన్యం గమనించింది.* ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో కలిసి ముందుకెళ్ళాలా లేదా అనే నిర్ణయాన్ని, యాజమాన్యం, సంభావ్య ప్రాజెక్ట్ అపాయాల యొక్క తగిన విశ్లేషణ తరువాత తీసుకుంటుంది మరియు వాటిని పరిష్కరించడానికి తగిన ఉపశాంతి ప్రమాణాలు అభివృద్ధి చేయబడి, బ్యాంక్ సంతృప్తి మేరకు సంప్రదించబడతాయి.

I. ఉపోద్ఘాతం

1. మే ౨౫, ౨౦౧౭న, ప్యానెల్, ప్రతిపాదిత ఇండియా యొక్క ఇన్స్పెక్షన్ కొరకు ఒక అభ్యర్ధనను అందుకుంది: అమరావతి పాలనీయ ముఖ్య పట్టణ అభివృద్ధి ప్రాజెక్ట్ (ద ప్రాజెక్ట్).[1] మే ౨౭, ౨౦౧౭న, అభ్యర్ధనకు మద్ధతుగా మరొక కమ్యూనికేషన్ ను ప్యానెల్ అందుకుంది. రెండు అభ్యర్ధనలు కలిపి ఒకేఒక అభ్యర్ధనగా జూన్ ౧౨, ౨౦౧౭ న నమోదు చేయబడ్డాయి (ఆర్క్యు౧౭/౦౪).

2 *పాఠ్యాంశం యొక్క నిర్మాణం.* ఈ పత్రంలో ఈక్రింది విభాగాలుంటాయి: ౨వ విభాగంలో అభ్యర్ధన ఉంటుంది; మూడవ విభాగంలో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంపూర్ణ వీక్షణ ఉంటుంది; నాలుగవ విభాగంలో యాజమాన్య ప్రతిస్పందన ఉంటుంది మరియు ఐదవ విభాగంలో ముగింపు ఉంటుంది. అనుబంధం ౧ లో అభ్యర్ధనదారుల క్లెయిములు, యాజమాన్య వివరమైన ప్రతిస్పందనలతో సహా టేబుల్ ఫార్మాట్ లో ఉంటాయి. అనుబంధం ౨ లో ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు మద్ధతు లేఖ, అనుబంధం 3 లో సుప్రీం కోర్టు ఫైలింగ్ మరియు నిర్ణయాల వివరాలు, మరియు అనుబంధం ౪ లో ప్రాజెక్ట్ సంబంధిత సమస్యల యొక్క స్థానిక మాధ్యమ కవరేజ్ ఉదాహరణలు ఉంటాయి.

• అభ్యర్ధన

3. ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్ధన అనేది (అభ్యర్ధన) భారతదేశంలోని, ఆంధ్ర ప్రదేశ్, లోని అమరావతి అనే ప్రదేశం నుండి భూ యజమానుల ద్వారా (అభ్యర్ధనదారులు) సమర్పించబడింది. ప్రతిపాదిత నూతన అమరావతి నగరం కొరకు కావలసిన భూ స్వాధీనం నుండి తమకు హాని ఉందని, ప్రత్యేకంగా భూసేకరణ నుండి హాని ఉందని మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన ఇతర చర్యల వలన హాని ఉందని అభ్యర్ధనదారులు ఆపాదించారు. అభ్యర్ధన దారులు తమ జీవనభృతి, పర్యావరణం, ఆహార సంరక్షణ, పున:పరిష్కారం మరియు సంప్రదింపుల లోపం లాంటివాటి హాని కలుగిందని, ఇవి బ్యాంక్ వారికి కట్టుబడకుండా ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు పర్యావరణ మరియు సామాజిక విధానాలను రూపొందించడం వలన కలిగిందని క్లెయిమ్ చేసారు. ఇన్స్పెక్షన్ కొరకు వారి అభ్యర్ధనలో, అభ్యర్ధనదారులు, వారు భూ సేకరణ పథకంలో చేరనందువలన ఈ అభ్యర్ధన చేయవలసి వచ్చిందని చెప్పారు.

4. అభ్యర్ధనలో రెండు అనుబంధాలు ఉన్నాయి, ఇందులో నలుగురు అభ్యర్ధనదారుల సంతకాలు, వారి ప్రకటనలు మరియు అదనపు ఉల్లేఖనాలు, వీడియోలకు మరియు ఒక వ్యాసానికి లింకులతోసహా పొందుపరచబడ్డాయి. అభ్యర్ధనదారులు వారి గుర్తింపును గోప్యంగా ఉంచాలని కోరారు. అదనంగా, అమరావతి నగరం యొక్క ప్లాన్ నిర్మాణానికి సంబంధించిన నివేదికలు, మాధ్యమ వ్యాసాలు మరియు కోర్టు పత్రాలన్నీ కలిసి ౨3 అనుబంధాలు ఉన్నాయి:

- అనుబంధం ౧ ముసాయిదా దృష్టి కోణ ప్రణాళిక – ౨౦౫౦ ఎపిసిఆర్‌డిఏ – బహిరంగ నోటీసు;
- అనుబంధం ౨ ఎపిసిఆర్ డిఏ బహిరంగ నోటీసు ౧౨.౨౬.౨౦౧౫;
- అనుబంధం 3 రాజధాని నగర చిత్రాలు;
- అనుబంధం ౪ అమరావతి రాజధాని నగరం

[1] అక్టోబర్ ౮, ౨౦౧౬న, ఇదే ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తనిఖీ కొరకు ఒక ముందస్తు అభ్యర్ధనను ప్యానల్ అందుకుంది. నాన్-రిజిస్ట్రేషన్ నోటీసును డిసెంబర్ ౧౯, ౨౦౧౬న జారీ చేయబడింది, ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత తొలిదశలలోనే ఉందని మరియు అవి ఆపాదించబడిన హానికి సంబంధించిన వాటికి బ్యాంక్ ద్వారా ఎలాంటి చర్య లేదా మినహాయింపు జరగలేదనేదానిపై ఆధారపడి జారీచేయబడింది.

- అనుబంధం ౫ ఎపిసిఆర్డిఎ కొరకు ముసాయిదా దృష్టి కోణ ప్రణాళిక ఆక్షేపణలు – ౨౦౫౦
  అనుబంధం ౬ మాస్టర్ ప్లాన్ పై ఆక్షేపణలు

- అనుబంధం ౬ మాస్టర్ ప్లాన్ పై ఆక్షేపణలు;

- అనుబంధం ౭ భారతదేశంలో ని ప్రజా ప్రాజెక్టులు రాజకీయనాయకుల చపలత్వంపై ఎలా ఆధారపడి ఉన్నాయో అమరావతి వెల్లడిస్తుంది;

- అనుబంధం ౮ ఆక్షేపణలు మరియు సూచనలు సంక్షిప్త పత్రం ౦౨ సెప్టెంబరు ౧౬;

- అనుబంధం ౯ అమరావతి – లావాదేవీల మరియు బెదిరింపుల యొక్క ఒక ప్రకృతి దృశ్యం;

- అనుబంధం ౧౦ స్థితి కాగిత అమరావతి ముఖపట్టణ అభివృద్ధి మరియు సమస్యలు ౨౯ జనవరి ౧౭;

- అనుబంధం ౧౧ ఎన్జిటి మరియు కోర్టులలో కొనసాగుతున్న కేసులు;

- అనుబంధం ౧౨ ఢిల్లీలోని బ్యాంక్ యాజమాన్యంతో ఎఎస్సిఐ యొక్క స్వతంత్ర అంచనా పై ఇమెయిల్;

- అనుబంధం ౧౩ అక్టోబర్ ౨౦౧౬ ప్రపంచ బ్యాంక్ తో సమావేశం;

- అనుబంధం ౧౪ ఢిల్లీలోని బ్యాంక్ యాజమాన్యం నుండి ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్పిఎఫ్ సంప్రదింపు ప్రక్రియపై ఇమెయిల్ ప్రతిస్పందన;

- అనుబంధం ౧౫ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్పిఎఫ్ పై ప్రాజెక్ట్ ఐడి పి౧౫౪౮౦౮ ౧౫ జనవరి ౧౭పై ఆక్షేపణలు;

- అనుబంధం ౧౬ ప్రపంచబ్యాంకు ఇబ్బందుల పరిష్కార సర్వీస్ తో సంభాషణ;

- అనుబంధం ౧౭ ఇసి నుండి ఇఐఎ నివేదిక అమరావతి;

- అనుబంధం ౧౮ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆర్డర్;

- అనుబంధం ౧౯ జిఓ నం ౭౫ జారీచేయబడింది ౦౪.౦౧.౨౦౧౫;

- అనుబంధం ౨౦ ఎంఎస్ జిఓ నం ౧ –ఎల్పిఎస్ నియమాలు వాస్తవాలు;

- అనుబంధం ౨౧ వాస్తవాల పుస్తకం;

- అనుబంధం ౨౨ భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు; మరియు

- అనుబంధం ౨౩ ప్రాజెక్ట్ ఐడి పి౧౫౪౮౦౮ ౨౬ మే ౧౭ లో ఇన్స్పెక్షన్ ప్యానల్ జోక్యం కొరకు సిఆర్ఎఫ్ఎఫ్ అభ్యర్థన

5. అభ్యర్థనదారుల క్లెయిములు, యాజమాన్యం ద్వారా వివరమైన ప్రతిస్పందనలతో సహా. అనుబంధం ౧ లో అందించబడ్డాయి.

ప్రతిపాదిత అమరావతి పాలనీయ ముఖ్య పట్టణ అభివృద్ధి ని విశ్లేషిస్తుంది

II. ప్రాజెక్ట్

6. ***విషయం.*** బ్యాంక్ ప్రస్తుతం, భారత ప్రభుత్వ మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ (ఎపి) మే ౨౦౧౬ లో చేసిన అభ్యర్థన మేరకు ప్రతిపాదిత ప్రాజెక్ట్ ను సిద్ధం చేస్తూంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఐబిఆర్డి ద్వారా ౩౦౦ మిలియన్ల అమెరికన్ డాలర్ల సహాయం అందించబడుతోంది, ఇంకా ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంక్ (ఎఐఐబి) నుండి ౨౦౦ మిలియన్ అమెరికన్ డాలర్ల ఉప సహాయం అందించబడుతోంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఎంచుకోబడిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరియు ఎపిప్రభుత్వంవారి కొనసాగుతున్న కొత్త రాజధాని నగరం, అమరావతి నగరంతో అనుసంధానించడానికి సాంకేతికతకు మద్దతు ఇవ్వడంపై దృష్టి సారించింది.

7. ౨౦౧౪లో ఎపి రాష్ట్ర విభజన తరువాత, అమరావతి నగరం ఒక కొత్త రాజధాని నగరంగా అభివృద్ధి పరచబడుతోంది. అమరావతి నగరం కొరకు ప్రదేశాన్ని ౨౦౧౪ చివర్లో ఎపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఎంచుకుంది, ఇది ఆ ప్రాంతపు చారిత్రాత్మక విశిష్ఠ మరియు దాని ఆర్థిక సామర్థ్యం, ప్రత్యేకంగా దాని శక్తివంతమైన రవాణా మౌలిక సదుపాయాల వ్యవస్థ, అనేక ఆర్థిక కేంద్రాలకు చేరుకోగలగడం, నైపుణ్య కార్మికులకు మంచి ప్రాప్యత మరియు పెరుగుతున్న నగర జనాభా కొరకు నీటి వనరుల ఆధారంగా నిర్ణయించింది. అమరావతి నగర అభివృద్ధి కొనసాగుతోంది మరియు కొంత నిర్మాణం ప్రారంభమైంది, ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఆర్థిక సహాయంపొందిన కొన్ని రహదారులు కూడా ఉన్నాయి. ప్లాన్ ముఖ్యపట్టణ చిత్రపటం చిత్రం ౧ లో ఉంది.

8. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యపట్టణ ప్రాంత అభివృద్ధి అధికారం (ఎపిసిఆర్డిఎ)[2] ౨— ఒక నూతనంగా ఏర్పరచబడిన, రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడి — అమరావతి నగర అభివృద్ధి ప్లానింగ్ మరియు పర్యవేక్షణ బాధ్యత కల్పించబడింది. ఎపిసిఆర్డిఎ ఏర్పరచడానికి, ఎపి ప్రభుత్వం ౨౦౧౪ లో ఎపిసిఆర్డిఎ చట్టాన్ని తీసుకువచ్చింది, ఇందులో నగర అభివృద్ధికి భూసేకరణ కొరకు ఎల్పిఎస్ ను కూడా చేర్చింది. తరువాత, ఎపిసిఆర్డిఎ, ౨౧౭ చదరపు కిమీతో సింగపూర్ ప్రభుత్వ మద్దతుతో అభివృద్ధి చెందిది. ఈ మాస్టర్ ప్లాన్ ఫిబ్రవరి ౨౦౧౬ లో ఆమోదించబడింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధతను బ్యాంక్ మే ౨౦౧౬ లో ప్రారంభించింది. అందుచేత, నగరం కొరకు ప్రాంతపు ఎంపిక, ఎల్పిఎస్ మరియు మాస్టర్ ప్లాన్ అన్నీ కూడా బ్యాంక్ జోక్యానికి ముందుగానే ఉన్నాయి.

చిత్రము 1. గ్రామాలతో కూడిన అమరావతి నగరం యొక్క చిత్రపటం నగర పరిమితిలో చేర్చబడాలి (మొత్తం భూమిలో ౫-౧౦ శాతం, ప్రతిపాదిత బ్యాంక్ మద్దతు ప్రాజెక్ట్ కోసం ఉపయోగించాలి)

---

2 ఎపిసిఆర్ డిఎ ప్రతిపాదిత బ్యాంక్ సహాయ ప్రాజెక్ట్ కొరకు ఒక అమలుపరచు ఏజెన్సీగా కూడా ఉంది.

మూలము: అమరావతి మాస్టర్ ప్లాన్ ఆధారంగా



9. *ప్రతిపాదిత బ్యాంక్ ఆర్థిక అహాయం అందించు ప్రాజెక్ట్ ప్రస్తుతం సిద్ధం చేయబడుతూ ఉంది మరియు అది పూర్వ అప్రైజల్ దశలో ఉంది.* ప్రాజెక్ట్ ఆవృత్తంలోని తదుపరి దశ, నిర్ణయ సమావేశం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పరిధి మరియు డిజైన్ ను యాజమాన్యం వీక్షించి, అప్రైజల్ ను అధీకృతం చేయాలా లేదా అని నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయ సమావేశం ౨౦౧౭ చివరలో జరగవచ్చని ఆశించడమైనది.

10. *ప్రాజెక్ట్ యొక్క ప్రస్తుత ప్రతిపాదిత లక్ష్యం, కొత్త మౌలిక సదుపాయాలకు, గ్రామ మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి, వరదల ఉపశాంతిని మెరుగుపరచడం ద్వారా వాతావరణ అనుకూలతను పెంపొందించడానికి, మరియు నగర పాలనీయ సామర్థ్యాన్ని నిర్మించడానికి ఆర్థిక సహాయం అందించడంగా* ఉంది. యాజమాన్య ప్రతిస్పందన ఇలా వివరిస్తోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్-సహకరించిన పెట్టుబడులను అమరావతి నగర అభివృద్ధి కొరకు గల మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన మొత్తం భూ వైశాల్యంలో ౫-౧౦ శాతం ఉండాలని ఆశించబడింది. అమరావతి నగరంలోని ఎంపిక చేయబడిన ప్రాంతాలలో ప్రస్తుత మరియు భవిష్య నివాసితులు (వీరిలో కనీసం ౪౦ శాతం మహిళలై ఉండాలి), ప్రతిపాదిత ప్రాజెక్ట్ నుండి, నగర రహదారులతో సహా, మెరుగైన నగర సేవల ద్వారా లబ్ధి పొందుతారు. అదనంగా, ప్రస్తుత సంస్థలైన, అమలుపరచు ఏజెన్సీ వంటివి మరియు కొత్త అమరావతి నగరం క్రింద ఏర్పరచబడే సంస్థలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద, ఈ సంస్థాగత అభివృద్ధి చర్యల వలన మరియు సాంకేతికత తోడ్పాటు వలన లబ్ధిపొందుతాయి.

11. *ప్రాజెక్ట్ అంశాలు.* ప్రస్తుతం చెప్పబడిన విధంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో మూడు అంశాలుంటాయి

- *అంశం 1: ప్రధాన నగర మరియు బలహీన అనుకూల మౌలిక సదుపాయాలు* దీని లక్ష్యం ఏమిటంటే

ప్రాధాన్య రవాణా కారిడార్స్ యొక్క నిర్మాణానికి, ఎంపిక చేయబడిన ౨౪ గ్రామాల యొక్క మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి మరియు అమరావతి నగర అభివృద్ధిలో వాటిని సమగ్రపరచడానికి మద్ధతు ఇస్తుంది. ఈ అంశం వీటికి ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రతిపాదిస్తుంది: (i)అమరావతి మాస్టార్ ప్లాన్ క్రింద ప్రణాళీకరించబదిన రహదారుల నెట్వర్క్ లో భాగంగా అంతర్గత అనుసంధానమే కాకుండా విస్తృత ప్రాంతాలకు అనుసంధానించడానికి వీలు కల్పించుటకు అధిక ప్రాధాన్యతా పరిధీయ రహదారులను సుమారుగ ౧౪౫ కిమీ మేరకు నిర్మించుట; మరియు (ii) అమరావతి నగరంలోని ఎంపిక చేయబడిన గ్రామాలలో మౌలికసదుపాయాల అప్ గ్రేడింగ్ మరియు ప్రధాన మౌలిక సదుపాయాలలో వాటి సమగ్రత. గ్రామాలలోపల మౌలిక సదుపాయాల పెట్టుబడులు నీటి సరఫరా, మురుగుపారుదల, గ్రామీణ రహదారులు, టెలికమ్యూనికేషన్స్, పవర్ వంటి వాటి అప్ గ్రేడింగ్ పైనే దృష్టి సారిస్తాయి. ఈ రోజుకు, సుమారుగా ౧౦ ప్రాధాన్య రహదారులకు ప్రతిపాదిత పెట్టుబడులలో సుమారుగా ౩౦ శాతం పెట్టుబడులు కావాల్సి వస్తాయి, ఇవి సంభ్యావ్య బ్యాంకు మద్ధతు కొరకు గుర్తించబడినవి. ఈ రహదారులకు సుమారుగా ౧౧౪౦ ఎకరాలు (నగరానికి కావాల్సిన మొత్తం భూమిలో ౫ శాతంకంటే తక్కువ) కావాల్సి ఉంటుంది. రహదారులకు కావాల్సిన భూమిలో ౯౪ శాతం భూమి, ఎల్పిఎస్ నుండి వస్తుంది, మిగిలిన ౬ శాతం భూమి, సంప్రదింపుల సెటిల్మెంట్ లేదా ప్రఖ్యాత డొమెయిన్ ఉపయోగిస్తూ సేకరించబడుతుంది. ఆశించిన ఋణ ఒప్పంద తేదీకి ముందు ఒక సంవత్సరంలో జరిగిన ఖర్చులను రెట్రోయాక్టివ్ ఫైనాన్సింగ్ గా పరిగణించబడుతుంది, ఇది పర్యావరణ మరియు సామాజిక సంరక్షణలకు లోబడి ఉంటుంది.

- ***అంశం 2: హరిత వాతావరణ అనుకూల వరదల ఉపశాంతి.*** ప్రతిపాదిత అంశం యొక్క లక్ష్యం, అమరావతి నగరంలో పాలనీయ మరియు సుహృద్భావ మౌలిక సదుపాయాలను, దాని సహజ పరిసరాలు, నదులు మరియు హరితదనం సమగ్రపరుస్తూ నిర్మించడం. ఈ అంశం వీటికి ఆర్థిక సహాయం అందిస్తుంది: (i) వరదల నుండి ఉపశాంతి పనులలో కొండవీటి వాగు నది మరియు దాని ప్రవాహాలయిన ఎర్రవాగు, కూటెల్ల వాగు, అయ్యన్న వాగు మరియు పాలవాగు యొక్క ౨౬.౫ కిమీ ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగుపరచడం; మరియు (ii) కృష్ణానది పరీవాహక ప్రాంతాన్ని శక్తివంతం చేయడం మరియు నదీ తీరంలో ఒక వృక్షాల హరిత కవచం అభివృద్ధి పరచడం.

- ***అంశం 3: సంస్థాగత అభివృద్ధి.*** ప్రతిపాదిత అంశం యొక్క లక్ష్యం, అమరావతినగరం యొక్క సంస్థాగత అభివృద్ధికి సలహాతోడ్పాటును అందివ్వడం, మరియు సమర్థవంతమైన నగర పాలన మరియు సర్వీస్ కొరకు సామర్థ్యాన్ని నిర్మించడం. ఈ అంశం ఈ క్రింది స్తంభాలను అనుసరిస్తూ ఆర్థిక సహాయం అందిస్తుంది: (i) సంస్థాగత అభివృద్ధి, ఇందులో పాలనీయ ఫ్రేంవర్క్ అనేది వినియోగ కంపెనీలకు, అమరావతి స్థానిక ప్రభుత్వం, మరియు ఒక మెట్రోపాలిటన్ పాలనీయ ఏర్పాటుకు అందించబడుతుంది; (ii) ప్రోగ్రాం మరియు ప్రాజెక్ట్ నిర్వహణ సహకారం, ప్లాన్, అభివృద్ధి, అమలు మరియు పాఅలనీయ నగర మౌలిక సదుపాయాల నిర్వహణ; మరియు (iii) పౌరుల నియామకం మరియు లాభాలు పంచుకోవడం, ఇందులో ఇ-ప్రభుత్వ వేదిక ఉంటుంది; మరియు భూ యజమానులకు, వారి కుంటుంబాలకు మరియు ఇతర వాటాదారులకు, కొత్త నగరం ద్వారా కోల్పోయిన ఆర్థిక అవకాశాలకు బదులుగా లాభం పొందుటకు ఒక నైపుణ్య నిర్మాణ ప్రోగ్రాం. అంశం క్రింద సాంకేతిక సహాయం భరించదగ్గ హౌసింగ్ కు మద్ధతు ఇస్తుంది.

12. ***పర్యావరణ మరియు సామాజిక సంరక్షణలు.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో నగర మౌలిక సదుపాయాల హరిత భూమి అభివృద్ధి ఉంటుందని మరియు ప్రతిపాదిత పెట్టుబడులలో తగినంత భూ స్వాధీనం మరియు భౌతిక నిర్వాసితం ఉంటుందని, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఓపి ౪.౦౧ ప్రకారం (పర్యావరణ అంచనా) ఎ విభాగంగా వర్గీకరించబడుతుందని ఇవ్వబడింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు అవసరమైన సంరక్షణా పత్రాలలో ఇవి ఉంటాయి: (i) ఒక వ్యూహాత్మక పర్యావరణ మరియు సామాజిక అంచనా – పర్యావరణ మరియు సామాజిక నిర్వహణా ఫ్రేంవర్క్ (ఎస్ఇఎస్ఎ- ఇఎస్ఎంఎఫ్); (ii) ఒక పున:పరిష్కార విధాన ఫ్రేంవర్క్ (ఆర్పిఎఫ్); (iii) సైట్ నిర్దిష్ట పర్యావరణ మరియు సామాజిక నిర్వహణా ప్లాన్స్ (ఇఎస్ఎంపిలు); మరియు (iv) సైటు నిర్దిష్ట పున:పరిష్కార యాక్షన్ ప్లాన్స్ (ఆర్ఎపిలు).

13. బ్యాంక్ వారి విచక్షణ ప్రకారం, ఒక ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్పిఎఫ్ లు ఎపిసిఆర్డిఎ ద్వారా తయారు చేయబడ్డాయి. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా పూర్తిగా నిర్వచించబడలేదు కాబట్టి, ఫ్రేం వర్క్ పద్ధతి, ప్లానింగ్ యొక్క తొలిదశను ప్రతిబింబిస్తుంది. బ్యాంక్ వారు రెండు పత్రాలను సమీక్షించి తమ వ్యాఖ్యలను పొందుపరచారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో కొనసాగాలా వద్దా అని నిర్ణయించడానికి, రెండు పత్రాలు కూడా బ్యాంక్ వారి సంతృప్తి మేరకు ఫైనలైజ్ చేయబడి ఉండాలి.

- ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు వర్తించగల పర్యావరణ మరియు సామాజిక విధానాలు మరియు ప్రక్రియలను రూపొందిస్తుంది. సైటు నిర్దిష్ట ఇఎస్ఎంపిలు అభివృద్ధి చేసేటప్పటికీ మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ మరియుసామాజిక ప్రభావాలకు ఉపశాంతి చర్యలు చేపట్టినపుడు ప్రక్రియలు పాటించబడాలని కూడా వివరిస్తుంది.

- ముసాయిదా ఆర్పిఎఫ్ అనేది, భూ స్వాధీనానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క నిబద్ధతను భూసేకరణ, సంప్రదింపు సెటిల్మెంట్లు మరియు బ్యాంక్ విధానంతో ప్రముఖ డొమైన్ గుండా విశ్లేషిస్తుంది

మరియు లోపాలను గుర్తిస్తుంది మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుంది. ఈ చర్యలు సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిల ద్వారా అమలు పరచబడతాయి. ఇది పెట్టుబడులు గుర్తించినంతనే, సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిల సిద్ధత కొరకు అనుసరించాల్సిన సిద్ధాంతాలు, లక్ష్యాలు మరియు ప్రక్రియలను పాటించాలని కూడా తెలుపుతుంది.

14. ప్రాజెక్ట్ ద్వారా సహకరించబడు మౌలిక సదుపాయాల కొరకు గల సంభావ్య ప్రాంతాలు, గుర్తించబడ్డాయి, సైటు నిర్దిష్ట ఇఎస్ఎంపిలు మరియు ఆర్‌ఎపిలు తయారుచేయబడుచున్నాయి మరియు ఈ సంవత్సరంలో అప్రైజల్ కు ముందు సంప్రదించబడతాయి మరియు తుదిరూపు దిద్దుకుంటాయి. సంప్రదింపుల సమయంలో అందుకోబడిన వాటాదారుల అభిప్రాయం తుది ప్రత్రాలలో సమగ్రపరచబడతాయి.

15. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకు సాగాలని బ్యాంక్ నిర్ణయిస్తే, బ్యాంక్ తోడ్పాటు పెట్టుబడులు, సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిలు, సైటు నిర్దిష్ట పర్యావరణ ప్రభావ అంచనాలు (ఇఐఎలు)కు కట్టుబడి ఉండాలి మరియు ఒక పనిచేస్తున్న ఇబ్బందుల పరిష్కార వ్యవస్థ (జిఆర్ఎం) కలిగి ఉండాలి.

16. ఎపి ప్రభుత్వం మూడు దశల జిఆర్ఎం ఏర్పాటుచేసింది. ఫిర్యాదుదారులు గ్రామ భూ స్వాధీన అధికారాన్ని, జిల్లా జాయింట్ కలెక్ట అధికారులను, వీరు ప్రాజెక్ట్ కార్యనిర్వాహకులు కూడా, మరియు రాష్ట్ర పున:పరిష్కారాన్ని మరియు పునరావాస (ఆర్ఆర్) కమిషనర్ ను కలుసుకోవచ్చు. ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ఎం ను ప్రతిపాదిత బ్యాంక్ ప్రాజెక్ట్ కొరకు ఏర్పాటుచేయబడుతుంది మరియు ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధంలేని స్వతంత్ర సభ్యులు ఉంటారు..

నేపథ్యం: అమరావతి నగరానికి మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు భూ స్వాధీన పద్ధతి

17. భారతదేశపు భూ స్వాధీనం, పునరావాసం మరియు పున:పరిష్కార చట్టం, ౨౦౧౩ (ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩) , ప్రపంచంలోని అత్యంత పురోగమన భూ స్వాధీన చట్టాలలో ఒకటిగా గుర్తించబడింది. భూస్వాధీనం ద్వారా బాధితులైన వారికి ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, అధిక పరిహారం మరియు మెరుగైన పున:పరిష్కారం మరియు పునరావాస ప్రయోజనాలను అందించడానికి ప్రత్యామ్నాయ రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాలను సూత్రీకరించడానికి ఇది రాష్ట్రప్రభుత్వాలకు వీలుకల్పిస్తుంది. భూస్వాధీన బాధితులు వారి పరిహారాన్ని ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ నుండి లేదా రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాల నుండి పొందగల ఎంపిక ఉంటుంది. ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ నుండి లేదా రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాల నుండి పరిహారం.

18. భారత ప్రభుత్వ అభ్యర్థనమేరకు, మరిఉ ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క బాహ్య అంశంమేరకు, బ్యాంక్ వారు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ ను సమీక్షించారు మరియు అది అసంకల్పిత పున:పరిష్కారం కొరకు తన విధానంలో చాలావరకు స్థిరంగా ఉందని తెలుసుకున్నారు. ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ మరియు బ్యాంకు విధానం మధ్య ఖాళీని ఇలా గుర్తించారు: (౧) తరుగుదల సొమ్ముతో నిర్మాణాల వేల్యుయేషన్; (౨) బాధిత భూముల పై ఆధారపడిన బాధిత ప్రజల కొన్ని విభాగాల యొక్క అర్హత కొరకు కట్-ఆఫ్ తేదీ ఆవశ్యకతలు; మరియు (3) ప్రజా భూములను ఉపయోగిస్తూ బాధితులైన వారికి సహాయం (ఉదాహరణకు, గూడంచెదిరినవారు). ముసాయిదా ఆర్‌పిఎఫ్ ఈ ఖాళీలను పరిష్కరిస్తుంది. ఉదాహరణకు, ముసాయిదా ఆర్‌పిఎఫ్ అనేది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు ఉపయోగించాలనుకున్న భూముల యొక్క యజమానులకు ప్రత్యేక సహాయకం ద్వారా సాపేక్ష మొత్తాలను చెల్లించు ఒక వ్యవస్థను అందిస్తుంది.

19. మాస్టర్ ప్లాన్ ప్రకారంగా అమరావతి నగరాన్ని అభివృద్ధిపరచుటకు, ఎపి ప్రభుత్వానికి ౨౧౭ చ.కిమీ భూమిని సేకరించి, స్వాధీనపరచుకోవాల్సి ఉంది. భూస్వాధీనం యొక్క ఉపశాంతి మరియు పరిహారం కొరకు భూ యజమానులు వీటిమధ్య ఎంపిక చేసుకోవచ్చు: (i) ఎల్‌పిఎస్ లో పాల్గొనడం; (ii) సంప్రదింపుల పరిష్కారాలు: లేదా (iii) ప్రఖ్యాత డొమైన్ ద్వారా భూ స్వాధీనం.

(i) భూ సేకరణ, ఒక సృజనాత్మక పథకం, ఇందులో భూయజమానులు తమ భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి, బదులుగా నగర, సర్వీస్డ్ ప్లాట్ ను (తిరిగి ఇవ్వదగిన ప్లాట్) పొందగలరు, ఇది వారి భూమికంటే ఎంతో ఎక్కువ విలువ కలిగి ఉంటుంది, దీనితోపాటుగా జీవనభృతి మద్దతు చర్యలు, అంటే ఆన్యుటీ, నైపుణ్య అప్ గ్రేడింగ్ మరియు స్వయం ఉపాధి వ్యాపారాలకు మద్దతు లభిస్తాయి;

(ii) సంప్రదింపు పరిష్కారాలు, ఇందులో ప్రభుత్వం మరియు భూయజమానులు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩[3] తో పోల్చదగిన ఒక పరిహార ప్యాకేజిని అంగీకరిస్తారు, 3ఇవి గ్రామ పరిధిలోని భూములు మరియు ఆస్తులుగా ఉంటాయి; మరియు, ఈ మొదటి రెండు పద్ధతులలో ఏదీ సఫలం కాకపోతే,

(iii) ప్రఖ్యాత డొమైన్, ఇందులో స్వాధీన భూముల కొరకు పరిహారం (పునస్థాన విలువ మరియు జీవనభృతి మద్దతు)లు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద అందించబడతాయి.

20. ప్ర్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకెళ్లాలని బ్యాంక్ నిర్ణయిస్తే, ప్రస్తుతం బ్యాంక్ పెట్టుబడుల కొరకు గుర్తించబడిన ఎంపికల వలన ౨౪ గ్రామాలలోని సుమారు ౩౦౦౦ భూయజమానులు ప్రభావితులవుతారు. మొత్తంమీద, ఈ గ్రామాలలో ౨౨ గ్రామాలనుండి ౩౦౦౦౦ కంటే ఎక్కువమంది భూ యజమానులు ఎల్‌పిఎస్ లో

చేరడానికి ఎంచుకున్నారు. సుమారు ౪౦౦౦ భూయజమానులు, చాలవరకు ఈ ౨౪ గ్రామాలలోని రెండింటిలో నివసించువారు, అలా చేయడాన్ని ఎంచుకోలేదు.

21. ***అమరావతి నగరం కొరకు ఎల్‌పిఎస్.*** భూ సేకరణ ఎపి ప్రభుత్వం ద్వారా ఒక సృజనాత్మక వినియోగం కొరకు, ముందస్తు పద్ధతిలో నగరీకరణ మూలకంగా ఎదురయ్యే కొన్ని ప్రతికూల బాహ్యకారకాలను పరిష్కరించుటకు ఏర్పాటు చేయబడింది. జనాభా పెరుగుదల, మరియు నిర్దిష్టంగా, నగర ప్రాంతాలలో భూమి విలువ త్వరితంగా పెరగడం, వలన పట్టణ పేదలను మినహాయించాల్సి వచ్చింది. నగరాలలో తగిన భూమి లేకపోవడంవలన పట్టణ పేదలు తరచుగా తమ గృహాలను నగర శివారలలో, మార్జినల్ ప్రాంతాలలో (ప్రమాదమున్న ప్రాంతాలతోసహా) వెతుక్కుంటారు. నగరీకరణ వలన సంభావ్య నగర ప్రాంతాల అభివృధికి సంబంధించిన అవకాశాలు వస్తాయి మరియు పౌరులందరికీ లాభాలు కలిగి, తక్కువ ఆదాయ సమాజాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రజలు కేవలం పరిహారం పొందడమే కాకుండా వారి భూమి యొక్క పెరిగిన విలువకు ప్రత్యక్ష లబ్ధిదారులుగా కావడానికి, నగర చిత్రణలోవారి జోక్యం ఉండడానికి తగినట్లుగా ఎల్‌పిఎస్ రూపొందించబడింది. బాక్సు ౧ను చూడండి

22. ఎపి ప్రభుత్వం, అమరావతి లో భూ విలువను పెంచి, భూ యజమానులకు నేరుగా మరియు తక్షణమే ముఖ్యపట్టణ అభివృద్ధిని వేగంగా జరిపి తత్ఫలితంగ భూమి విలువను పెంచుతోంది. అంతే కాక, పథకంలో అత్యంత సృజనాత్మక భాగమేమిటంటే, ఎల్‌పిఎస్ క్రింద భూములను ఇచ్చు భూ యజమానులు, అక్కడే నివసించడం ద్వారా నగరం యొక్క భవిష్య అభివృద్ధిలో వాటాదారులవుతారు. తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కేటాయింపు ద్వారా, గ్రామీణ భూ యజమానులు, కొత్త నగరంలో భూమికి యజమానులుగా మారి, వారి ప్లాట్ల విలువ నిరంతరంగా పెరిగే లబ్ధిని పొందుతారు. తిరిగి ఇవ్వదగిన ఒప్లాట్లు, ఆన్యుటీల సమగ్రపరచబడిన అంచనా విలువ,[4] మరియు ఇతర సామాజిక అభివృద్ధి లాభాలు ఎల్‌పిఎస్ క్రింద అందుకోబడతాయి, ఇవి పథకం క్రింద ఇవ్వబదిన వ్యవసాయ భూముల విలువను దాటి ఉంటాయి.

23. ఎల్‌పిఎస్ లోని భాగస్వామ్యం అనేది భూ యజమానులు ఎంచుకోగల భూ స్వాధీనం కొరకు గల మూడు ఎంపికలలో ఒకటి. ఈరోజుకు, కొత్త ముఖ్యపట్టణానికి అవసరమైన సుమారుగా ౮౬ శాతం ప్రైవేట్ భూమి, భూసేకరణ ద్వారా పొందబడింది. ఎల్‌పిఎస్ లో చేరిన భూ యజమానులందరూ వారి లిఖిత పూర్వక సమ్మతిని మరియు భూసేకరణలో పాల్గొనడానికి సంతకం చేసిన ఒప్పందాలను ఇచ్చారని ఎపిసిఆర్‌డిఎ ద్వారా యాజమాన్యానికి సూచించబడింది. ఎల్‌పిఎస్ లో పాల్గొనకూడదని ఎంచుకున్న భూ యజమానులు ఒక పరిష్కారం కొరకు సంప్రదించవచ్చు లేదా ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ నియమాలను పాటించవచ్చు.

24. ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో ఎపి ప్రభుత్వంతో బ్యాంక్ జోక్యానికి ముందుగా ఎపిసిఆర్‌డిఎ ద్వారా ఎల్‌పిఎస్ రూపొందించబడింది.[5] ౫ బ్యాంక్ ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో భాగం వహిస్తోంది కాబట్టి అది ఎల్‌పిఎస్ పై ఆర్‌పిఎఫ్ ముసాయిదా ద్వారా మరింత శ్రద్ధ చూపుతోంది, ఇది బ్యాంక్ విధాన ఆవశ్యకతలు మరియు ఎల్‌పిఎస్ మధ్య గల లోపాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి చర్యలను తీసుకుంది. పెట్టుబడులను గుర్తించిన వెంటనే, సైట్-నిర్దిష్ట ఆర్‌ఎపిల ద్వారా ఈ చర్యలు అమలు పరచబడతాయి. బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ నుండి ముసాయిదా ఆర్‌పిఎఫ్ ను అందుకుని, వ్యాఖ్యలను అందించారు. బ్యాంక్ వారి వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలకు కూడా ఆర్‌పిఎఫ్ తుదిరూపు ఇస్తుంది.

25. వారి భూములను ఇవ్వడానికి బదులుగా భూ యజమానులు ఎల్‌పిఎస్ లో పాల్గొని ఈ క్రింది లాభాలను పొందవచ్చు: (i) అమరావతి పరిధిలోపల పట్టణ భూముల వాపసు ఇవ్వగల ప్లాట్లు; చుట్టుకొలత; (ii) ఆన్యుటీ చెల్లింపులు పది సంవత్సరాల పాటు;[6] ౬ మరియు (iii) ఇతర ప్రయోజనాలు వ్యవసాయ ఋణాల మాఫీ, నైపుణ్య శిక్షణ, మరియు వ్యాపారాల కోసం వడ్డీరహిత ఋణాలు. ఈ పరిహార రూపాలు, క్రింద వివరంగా తెలుపబడ్డాయి, ఇవి అసంకల్పిత పున:పరిష్కారంపై బ్యాంక్ విధాన లక్ష్యంతో స్థిరంగా ఉన్నాయి మరియు ప్రాజెక్ట్ లాభాలను పంచుకోవడానికి పాలనీయ అభివృద్ధి కార్యక్రమాల లాగా బలవంతంగా మరియు పున:పరిష్కారాన్ని అమలు పరచ్ఛానికి వీలుకల్పిస్తాయి:

---

[3] పిఎడి ప్రకారంగా, "చర్చల సెటిల్మెంట్ ప్రక్రియ క్రింద, ఎపిసిఆర్ డిఎ మరియు భూమి యజమానులు, ఒక ప్యాకేజి గురించి సంప్రదింపులు జరుపుతారు, ఇందులో అమరావతి నగర నివాసిత ప్రాంతంలపల భూమికి భూమిగా, లేదా ఆస్తులకు పరిహారం, నిర్మాణానికి ఆర్థికసహాయం మరియు మార్పిడి సహాయం, అనే అంశాల గురించి ఇరంపక్షాల మధ్య ఒక సహేతుక సాంప్రదాయక ఒప్పందం అనేది ఉంటుంది,

[4] చెల్లింపులు భూసేకరణకు ఇవ్వబడ్న భూమి లో దామాషా పద్ధతిలో ఉంటాయి మరియు వ్యక్తికి వ్యక్తి మారుతాయి. ఎల్ పిఎస్ క్రింద సేకరించబడిన భూములు ఉన్న బాధిత వ్యవసాయ కూలీలు కౌలుదారులు ౧౦ సంవత్సరాల పాటు నెలసరి ఫించనులు అందుకుంటారు, నైపుణ్య శిక్షణ పొందుతారు మరియు ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధిని పొందుతారు.

[5] ఎల్ పిఎస్ డిజైన్ అమరావతి నగర ప్రాంతంలోని భూ యజమానుల సంప్రదింపుల పై ఆధారపడి రూపొందించబడింది. సంప్రదింపుల అవగాహనపూర్వక నిర్ణయాలు (i) తిరిగి ఇవ్వదగిన భూమి ప్లాట్ల ప్రాంతం మరియు వైశాల్యం; (ii) ఆన్యుటీ చెల్లింపులు; మరియు (iii) సామాజిక అభివృద్ధి లాభాల కోసం ప్రాప్యతా వ్యవస్థలపై ఉంటాయి.

[6] తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కేటాయింపు తేదితో సంబంధం లేకుండా పది సంవత్సరాలపాటుగా ఆన్యుటీ చెల్లింపులు లబ్యమవుతాయి మరియు వార్షికంగా చెల్లించబడతాయి. ఇప్పటివరకు రైతులు రెండు చెల్లింపులను అందుకున్నారు మరియు మూడవ చెల్లింపు పురోగతిలో ఉంది.

- తిరిగి ఇవ్వదగిన నగర ప్లాట్లు భూయజమానులు ఎల్‌పిఎస్ క్రింద తమ వ్యవసాయ భూములను ఇచ్చిన గ్రామంలోనే లేదా చుట్టుపక్కల గల భూములు కేటాయించబడతాయి. భూ యజమానులు తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల రకాన్ని ఎంచుకోవచ్చు, వారికి ఎంచుకోవడానికి నివాస మరియు వాణిజ్య ప్లాట్లకు విస్తృత మెను ఉంది. ౭ తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల ఎంపిక మరియు కేటాయింపు ప్రక్రియ, ఈరోజుకు ఈ బహుళ దశలలోఉంది: (i) ఎపిసిఆర్‌డిఎ ద్వారా సిద్ధం చేయబడిన తిరిగి ఇవ్వదగు ప్లాట్ల ప్రాంతం చూపు ముసాయిదా ఎల్‌పిఎస్ లేఅవుట్స్/చిత్రపటాలు, ఎల్‌పిఎస్ యొక్క భాగస్వాములందరితో పంచుకోబడినవి. ప్లాట్ కేటాయింపు విధాన బ్రోచర్ తెలుగులో సిద్ధం చేయబడింది మరియు తరచుగా అడుగు ప్రశ్నలు మరియు జవాబుల విభాగంలో చేర్చబడింది; (ii) ముసాయిదా లేఅవుట్స్ ఎపిసిఆర్‌డిఎ వెబ్‌సైట్ లో అప్లోడ్ చేయబడ్డాయి మరియు జిల్లా గెజెట్ లో నోటిఫై చేయబడ్డాయి; ముసాయిదా లేఅవుట్స్ మార్పుల కొరకు తమ ఆక్షేపణలను ఫైల్ చేయుటకు ప్రజలకు ౩౦ రోజుల సమయం ఉంటుంది; (iii) ప్రతిపాదిత లేఅవుట్స్ పై సంప్రదింపులు ప్రతి గ్రామంలోను నిర్వహించబడ్డాయి; (iv) తుది లేఅవుట్స్ లో సలహాలను ఎపిసిఆర్‌డిఎ ద్వారా వీలయినంత వరకు అమలు పరచబడ్డాయి; (v) ఎపిసిఆర్‌డిఎ ద్వారా అదనపు సంప్రదింపులు జరపబడ్డాయి; (vi) తుది ఎల్‌పిఎస్ లేఅవుట్స్ సిద్ధం చేయబడి, ప్రతి గ్రామంలో నోటిఫై చేయబడి, గ్రామ పంచాయతి కార్యాలయంలో ప్రదర్శించబది, ఎపిసిఆర్‌డిఎ వెబ్‌సైట్ లో అప్లోడ్ చేయబడి, జిల్లా గెజెట్ లో నోటిఫై చేయబడ్డాయి; మరియు (vii) ఎల్‌పిఎస్ భూ యజమానులకు ప్రొవిజనల్ సర్టిఫికేట్స్ లు వారికి తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కొరకు, ఒక బహిరంగ, డిజిటల్ యాదృచ్ఛికృత కేటాయింపు వ్యవస్థ ద్వారా (భూయజమానులందరి మరియు ఇతర పక్షాల సమక్షంలో, ప్రజా ప్రతినిధులు, ఎలెక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలతో సహా, అందరి సమక్షంలో నిర్వహించబడ్డాయి) కేటాయించబడ్డాయి. ప్రొవిజినల్ సర్టిఫికేట్స్, లబ్ధిదారులైన భూ యజమానుల పేరుపై రిజిస్టర్ చేయబడిన తరువాత భూ సేకరణ ప్రక్రియ పూర్తవుతుంది. వాపసు ఇవ్వదగిన ప్లాట్ల కొరకు ప్రొవిజనల్ సర్టిఫికేట్ల జారీ (౨౪ గ్రామాలనుండి ౨౨గ్రామాలలో పూర్తి చేయబడింది), అనేది ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, ఎందుకంటే, భూయజమానులు వారి వాపసు ఇవ్వదగిన ప్లాట్ల వాస్తవ ప్రదేశాన్ని తెలుసుకోగలరు మరియు వాటికి మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యవేక్షించగలరు. ఎల్ పిఎస్ లో పాల్గొంటున్న భూయజమానులు, ఈ ప్రక్రియలో ఏ దశలోనైనా పేరాగ్రాఫ్ ౧౬ లో వివరించబడిన ఇబ్బందుల పరిష్కార వ్యవస్థకు అదనంగా, భారతీయ న్యాయవ్యవస్థకు సంపూర్ణ సమాచారం పొందుతారు. ఈరోజువరకు, ఎల్ పిఎస్ లో పాల్గొంటున్న భూ యజమానుల నుండి ప్రొవిజినల్ సర్టిఫికేట్స్ యొక్క చట్ట బద్ధత లేదా తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి బ్యాంక్ కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. స్థానిక రైతులతో సంప్రదింపులు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధత సమయంలో కొనసాగుతాయి, మరియు బ్యాంక్ బృందం

౭ భూయజమానులు వారి వాపసు ఇవ్వదగిన ప్లాట్లను అనేక ప్రత్యామ్నాయాల నుండి ఎంచుకోవచ్చు. నిర్దిష్టంగా, ఈ ప్రత్యామ్నాయాలు చేర్చబడినవి: (i) సింగిల్ ప్లాట్లు; (ii) చిన్న
ప్రాంతాల అనేక ప్లాట్లు, మొత్తం చేరి, భూయజమానులు ఇతరులతో నివాసిత మరియు వాణిజ్య ప్రాంతాలలో,తమ ప్లాట్లను కలపవచ్చు (ఉదాహరణకు కుటుంబ సభ్యులు).

స్థానిక వాటాదారుల నుండి అదనపు అభిప్రాయాలను ముందస్తు చర్యగా కోరాలి. ఎపిసిఅర్ డిఎ వారు తిరిగి ఇవ్వబడు భూమి కేటాయింపును దాదాపుగా పూర్తి చేసారు: ఇప్పటి ధరకు సుమారు ౫౮౦౦౦ తిరిగి ఇవ్వదగిన ప్లాట్లను, ౨౪ గ్రామాలలోని ౨౨ జిల్లాలలో గల ౨౩౦౦౦ కంటే ఎక్కువ ఎల్‌పిఎస్ భూ యజమానులకు కేటాయించబడ్డాయి, వారు వారి ప్రొవిజినల్ సర్టిఫికేట్లను అందుకున్నారు. ఎపిసిఆర్‌డిఎ వారు వాపసు ఇవ్వబడిన ప్లాట్లను రిజిస్టర్ ప్రక్రియను మార్చి ౨౦౧౭లో ప్రారంభించారు.

- *ఆన్యుటీ చెల్లింపులు* అనేవి ఎల్‌పిఎస్ కు తమ భూమిని ఇచ్చిన భూ యజమానులకు గల పరిహార ప్యాకేజిలో రెండవ అంశం , ఇది ఎపిసిఆర్‌డిఎ నుండి అందనుంది.. ఆన్యుటీ చెల్లింపులు పది సంవత్సరాల వరకు కొనసాగుతాయి, మరియు ఎల్‌పిఎస్ కు భూమిని దామాషా పద్ధతిలో కేటాయిస్తారు. ఎల్‌పిఎస్ క్రింద సేకరించిన భూమిలో పనిచేయు మరియు ఎల్‌పిఎస్ ద్వారా వారి జీవనభృతిపై ప్రభావం పడిన, భూమిలేని వ్యవసాయ వేతన కూలీలుకు కూడా పరిహారం ఇవ్వబడుతుంది. ఎల్‌పిఎస్ డిజైన్ ప్రకారం భూమిలేని కూలీలకు ౧౦ సంవత్సరాల పాటు నెలసరి ఫించనులు అందుతాయి. పాల్గొనే రైతులకు వారి ఎల్‌పిఎస్ ప్రయోజనాల ప్యాకేజి ప్రకారంగా మే ౨౦౧౫ లో ఆన్యుటీ చెల్లింపులు అందుతున్నాయి. నెలసరి ఫించనులు డిసెంబర్ ౮, ౨౦౧౪ నుండి ముఖ్యపట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు మరియు కౌలు రైతులకు మే ౨౦౧౫ నుండి పంపిణీ చేయబడింది.

- *ఎపిసిఆర్‌డిఎ* వారు ఎల్‌పిఎస్ లో పాల్గొనేవారికి విస్తరిస్తున్న ఇతర ప్రయోజనాలలో వ్యవసాయ ఋణాల మాఫీ, ఉపాధి ఎల్‌పిఎస్ లో పాల్గొనువారు ఈ ప్రయోజనాలను అందుకోవడం ప్రారంభించారు: (౧) జూలై ౨౦౧౬ లో ఏర్పాటు చేయబడిన ఒక నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు ఇప్పటి వరకు ౫౦౦ మందికి శిక్షణ ఇవ్వబడింది; (౨) ౯ ఉద్యోగోత్సవాల ద్వారా ౧,౦౦౦ కంటే ఎక్కువ మందికి ఉపాధి సహాయం కల్పించబడింది; (౩) ౧౯౦౦౦ కంటే ఎక్కువమందికి ఋణమాఫీ కల్పించబడింది; (౪) ౧౬౦౦౦ కంటే ఎక్కువ జాబ్ కార్డ్స్ జారీ చేయబడ్డాయి; (౫) ఇప్పటివరకు ౫౬౦౦౦ కు పైగా వ్యక్తులకు-ఉపాధి రోజులు కల్పించబడ్డాయి; మరియు (౬) విద్య మరియు ఆరోగ్య పథకాలు ప్రారంభించబడ్డాయి.

III. యాజమాన్య ప్రతిస్పందన

26. ***అమరావతి నగర అభివృద్ధి కొరకు పొందిన భూమి కొరకు పరిహారానికి సంబంధించిన అభ్యర్థనదారుల ఆందోళనలను యాజమాన్యం అర్థం చేసుకుంది. అభ్యర్థనదారుల నుండి చేయబడిన ఆపాదనలను యాజమాన్యం జాగ్రత్తగా సమీక్షించింది మరియు ప్రతిపాదిత పాజెక్ట్, బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లుగా ఏదైనా బ్యాంక్ సహకారం ఉండునట్లుగా నిర్ధారించుకుంటుంది.*** యాజమాన్యం, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి ఋణగ్రహీతతో ఒక కార్యాచరణ ప్రణాళికపై ఒప్పందం చేసుకుంది.

27. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు ఆర్థిక సహాయం అందించు విషయంలో యాజమాన్యం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.*** ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత యొక్క తొలిదశలోనే ఉందని మరియు అందుచట బ్యాంక్ విధానాల మరియు ప్రక్రియల యొక్క గణనీయమైన అనువర్తనం ఇంకా జరగలేదని యాజమాన్యం గమనించింది. ఇప్పటివరకు జరిగిన సిద్ధతా పనులు, బ్యాంక్ వారి కార్యనిర్వహణా విధానాలు మరియు ప్రక్రియల ఆవశ్యకతలను అందుకున్నాయని కూడా యాజమాన్యం నిర్వహిస్తుంది.

---

[౮] వాపసు ఇవ్వబడిన ప్లాట్లు, సంబంధిత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్టర్ చేయబడ్డాయి.

28. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య అపాయాలు మరియు ప్రభావాల తగిన విశ్లేషణ తరువాత మరియు బ్యాంక్ యొక్క సంతృప్తి మేరకు వాటిని పరిష్కరించడానికి తగిన ఉపశాంతి ప్రమాణాలనుమాత్రమే ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకు వెళ్ళాలనేది యాజమాన్యం నిర్ణయిస్తుంది.*** నిర్ణయ సమావేశానికి ముందుగా, యాజమాన్యం, తగినవిధంగా సంప్రదించబడిన సురక్షణా పత్రాలను పూర్తి చేయుటకు మరియు ఎల్‌పిఎస్, సంప్రదింపుల సెటిల్మెంట్ మరియు ఉద్భవన డొమైన్ తో సహా ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద భూమి స్వాధీనంచేసుకోబడు ప్రక్రియ యొక్క విశ్లేషణ తరువాత కట్టుబడి ఉంటుంది; మరియు సంభావ్య పర్యావరణ మరియు సామాజిక అపాయాలు మరియు ప్రభావాలు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఇవి ఎలా పరిష్కరించబడతాయి అనేదానిపై అంచనా వేస్తుంది. ఇంకా నిర్ణయ సమావేశం ముందు, యాజమాన్యం, కొనసాగుతున్న సంప్రదింపు కొరకు ఒక ప్రణాళిక పూర్తి చేయడానికి మరియు ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి ఇబ్బందులను పరిష్కరించు వ్యవస్థను ఏర్పరచడానికి, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు దాని సురక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహంతో పనిచేస్తుంది.

29. ***యాజమాన్యం, బలవంతం గురించిన అభ్యర్థనదారుల క్లెయిమ్ ను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది మరియు అది ఎలాంటి బలవంతాన్ని కూడా మాఫీ చేయదని నొక్కివక్కాణిస్తుంది.*** యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలుచేయు ఏజెన్సీ మరియు సంఘాలతో పనిచేసి, స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను నిర్ధారించుకుంటుంది. ప్రణాళీకరించబడిన చర్యలపై మరిన్ని వివరాలకు క్రింది ౩౭-౩౫ పేరాగ్రాఫులు చూడండి.

30. ***గణనీయమైన నగర అభివృద్ధి సవాళ్ళను భారతదేశం ఎదుర్కొంటూంది కాబట్టి, నగర ప్రాంతాలలో పెరుగుతున్న జనాభాకోసం భూమి లభ్యత లేకపోవడం వలన, దేశంల బ్యాంక్ నియామకంలో ఒక నూతనపరికల్పన భూ వినియోగ విధానం ఉపయోగించడంలో ప్రతిపాదిత ప్రాజెక్ట్ అనేదు ముఖ్యమైన అడుగు కావచ్చు.*** భారతదేశంలో, నేపాల్ మరియు ప్రపంచంలోని ఎన్నో చోట్ల (ఉదా., ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, కొరియా, యునైటెడ్ స్టేట్స్) లో విజయవంతంగా ఉపయోగించబడింది.

బాక్సు 1. భూమి పూలింగ్*

నగరాలు పెరిగి, నగరీకరణ జరుగుతున్నప్పుడు, ప్రణాళికాబద్ధమైన పట్టణ అభివృద్ధికి భూమిని సమీకరించడం అనేది స్థానిక అధికారులకు ఒక సవాలుగా ఉంటుంది, వీరికి అవసరమైన మౌలిక సదుపాయాలను మరియు ప్రాథమిక సేవలను అందించటానికి మరియు అన్ని పట్టణ ప్రాంతాల నివాస యోగ్యతకు హామీ ఇవ్వడానికి పర్యావరణ, సామాజిక మరియు ఆర్థికపరంగా నిలకడగా ఉండే మార్గం అవసరమవుతుంది. పట్టణ ప్రాంతాల విస్తరణతో భూమి విలువ పెరుగుతుంది, అందువలన హాని పొందగల జనాభా స్థానభ్రంశాన్ని పరిమితం చేయడంలో సవాళ్లు ఉంటాయని మరియు పట్టణ అభివృద్ధి కలుపుకొని వెళ్ళడానికి భరోసా మరింత క్లిష్టంగా మారుతుందని అంతర్జాతీయ అనుభవం చూపుతుంది. ఈ సవాళ్ళకు ప్రతిస్పందనగా, పునర్నిర్మాణాన్ని తగ్గించడానికి మరియు భూమి కొనుగోలు చేసిన వారి ప్రయోజనాలను పెంచుకోవడానికి ఒక వినూత్న పద్ధతిలో ల్యాండ్ పూలింగ్ (ఎల్‌పి) ఉపయోగించబడింది.

దేశ అవసరాలకు అవసరమైన విస్తారమైన మౌలిక సదుపాయాల కోసం భూమిని స్వాధీనం చేసుకోవడానికి నిబంధనలను రూపొందిస్తున్న భారత విధాన నిర్ణేతలు గతంలో భూమి స్వాధీనం వలన ఏర్పడిన అంతరాయం మరియు స్థానభ్రంశాన్ని తప్పించటానికి చాలా కష్టపడ్డారు. ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, ప్రపంచవ్యాప్తంగా పట్టణ ప్రణాళికా మరియు ప్రభుత్వాల్లో ఎల్ పి ని అమలు చేయడానికి ఒక నూతన ఆసక్తి ఏర్పడింది.

నిర్వచనం. ఎల్‌పి (లేదా భూమి పునః సర్దుబాటు) అనేది ఒక భూ నిర్వహణ వ్యవస్థ, దీనిలో వ్యక్తిగత భూభాగాలను ఒక పెద్ద స్థలానికి ఏకీకృతం చేయటం, దానికి మౌలిక సదుపాయాలని అందించడం మరియు భూమి వినియోగం మరియు అభివృద్ధిని ప్రణాళిక చేయడం వంటివి ఉంటాయి. పునర్నిర్మించిన, తయారు చేయబడిన భూమి యొక్క ఒక భాగం అసలు యజమానులకు తిరిగి ఇవ్వబడుతుంది. భూస్వామికి తిరిగి ఇవ్వబడిన తిరిగి సర్దుబాటు చేసిన ప్లాట్లు చిన్నవిగా మరియు వేరొక పరిమాణం మరియు ఆకృతిలో ఉన్నప్పటికీ, ఆ ప్లాట్ల యొక్క మొత్తం విలువ ఆరంభంలో కంటే ఎక్కువగా ఉంటుందని భావించవచ్చు, దీని వలన కలిగే అంశాలు: (i) సేవలకు ప్రాప్యత; (ii) భూ వినియోగానికి (ఉదాహరణకు గ్రామీణ నుండి పట్టణాలకు) పునః అర్హత (iii) ప్రాంతం అభివృద్ధికి సామీప్యం.
ప్రయోజనాలు. భూమిని స్వాధీనం చేసుకోకుండా, భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం కల్పిస్తుంది కాబట్టి ల్యాండ్ పూలింగ్ మెరుగైన అవకాశంగా భావిస్తారు, భూస్వాములు వారి భూమి మీద హక్కుని కలిగి ఉంటారు కాబట్టి ఇది భూస్వాములు మరియు ప్రాజెక్టు అమలుదారుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది రుణ గ్రహీతలకు కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్నది ఎందుకంటే ప్రభుత్వాలు నేరుగా హక్కుల మార్గాన్ని కొనుగోలు చేయవు లేదా పునరావాసం పొందిన నివాసితులకు భర్తీ చేయడం లేవు. భూమి

అధిక భూ విలువల నుండి మరియు భూమిని నివాసిత/వాణిజ్య వినియగానికి రిజోనింగ్ చేడం నుండి మౌలిక స్దుపాయాలు మరియు ప్రజా సేవల కొరకు ఆర్థికసహాయం చేయడానికి ఈ భూ సేకరణ వీలుకల్పిస్తుంది. తగినవిధంగా ఉపయోగించినచోట, ఎల్ పి అంటే నగర విస్తారతను నిర్వహించడం మరియు నగర ప్రాంతాలపై తాత్కాలిక వ్యాప్తిని తగ్గించడం. విలక్షణంగా, ఎల్ పి ద్వారా ఇలా పొందబడిన భూమికి, ఇదివరకటి వ్యక్తిగత భూ పార్సల్ కంటే, అధిక సాంద్రత మరియు మెరుగైన సేవ (సరియైన పరిమాణ రహదారులు, మెరుగైన అనుసంధానం, సౌకర్యాలు మరియు ప్రధాన సేవలతో) లు ఉంటాయి.

విశ్వస్తర అనుభవం. ఎల్‌పి వినియోగం అనేది భూ సేకరణకొరకు ఒక పద్ధతిగా ఉంది మరియు ఇది విస్తృతంగా సఫలం అయ్యింది, ప్రపంచవ్యాప్తంగా కూడా జపాన్ మరియు దక్షిణ కొరియా మరియు భారతదేశంలో కూడా సఫలం అయింది. ఆసియాలో ఇటీవల అమలుపరచిన విజయవంత ఎల్‌పి పథకాల ఉదాహరణలో ఇవి ఉన్నాయి:

- *గుజరాత్, భారత్. గుజరాత్* ,తన పట్టణ ప్లానింగ్ పథకాన్ని, భూ స్కేకరణ సాధనంగా దాదాపు ఒక శతాబ్దంగా, ప్రభావవంతంగా ఉపయోగించుకుంది. అలాంటి మొట్టమొదటి పథకం ౧౯౨౦ లో అమలుపరచబడింది మరియు ౨౬౦ హెక్టార్లుగా ఉంది. ౨౦౧౨ కెల్లా, పట్టణ ప్రణాళిక పథకాలు, నగర ప్రాంతాలలో ౧,౨౦౦ హెక్టార్లకు పెరిగాయి.
- *ఖాట్మండు లోయ, నేపాల్.*** రాష్ట్ర స్వంత భూమి యొక్క అతిపెద్ద స్టాక్ లేకపోవడాన్ని పరిష్కరించడానికి, దేశంలో ౧౯౮౮ నుండి ఎల్ పి ప్రాజెక్టులు అమలుపరచబడుతున్నాయి, ఇవి కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ ఏజెన్సీల ద్వారా మరియు అనేక మునిసిపాలిటీల ద్వారా చేయబడుచున్నాయి. దాదాపుగా ౬,౦౦౦ గృహ ప్లాట్స్ ను ౨౩౬ హెక్టార్ల నుండి, ౧౦,౦౦౦ భూ యజమానులనుండి తీసుకోబడ్డాయి. భూ యజమానులు, దాదాపుగా ౮౨ హెక్టార్ల భూమిని, రహదారుల కొరకు, బహిరంగ ప్రదేశం కొరకు మరియు రిజర్వ్ ప్లాట్స్ కొరకు సేకరించి, భూ విలువలలో దాదాపుగా ౩౦౦ నుండి ౬౦౦ శాతం పెరుగుదల లాభాన్ని అందించారు.
- *సియోల్, కొరియా.* సియోల్ నగర ప్రభుత్వం ౧౯౫౦ మరియు ౧౯౮౦ ప్రాంతాల మధ్య నగర భూమి యొక్క సుమారు ౧౧,౫౦౦ హెక్టార్లను సేకరించింది, ఇది మొత్తం ౪౧ అతిపెద్ద భూ సేకరణ మరియు పున:సవరింపు ప్రాజెక్ట్స్ ద్వారా సేకరించింది.
- *జపాన్.* ౨౦౦౬ చివరికెల్లా, సుమారుగా ౩౯౫,౦౦౦ హెక్టార్ల భూమితో సుమారు ౧౧,౮౦౦ ప్రాజెక్ట్స్ ఈ పద్ధతి ద్వారా నిర్వహించబడ్డాయి, ఇవి నగర ప్రణాళిక చట్టం, ౧౯౧౯ మరియు భూమి పున:సవరింపు చట్టం, ౧౯౫౪ నియమాలక్రింద ఈ పద్ధతిలో నిర్వహించబడ్డాయి. ఇది జపాన్ యొక్క నగరీకరణ భూ ప్రాంతం యొక్క సుమారు 33 శాతంగా ఉంది.

**బ్యాంక్ వారి కొత్త పర్యావరణ మరియు సామాజిక ఫ్రేం వర్క్ (ఇఎస్ఎఫ్) అనేది భూ సేకరణ మరియు అలాంటి పథకాలను, పర్యావరణ మరియు సామాజిక ప్రమాణం, ఇఎస్ ఎస్ ౫ యొక్క పేరాగ్రాఫ్ ౩.౨ లో స్పష్టంగా తల పెట్టింది. భూ స్వాధీనం మరియు పున:పరిష్కారం: "నిర్వాసితానికి ప్రత్యామ్నాయంగా, ఋణగ్రహీత, భూమి యొక్క పాక్షిక నష్టం సంభవించడం వలన మరియు ఇది అభివృద్ధి చెందిన తరువాత భవిష్యత్తులో మెరుగైన సౌకర్యాల మూలకంగా భూమి విలువ పెరగడం వంటి అంశాలను ఎంచుకోవడం ద్వారా అభివృద్ధి ఏర్పాట్లు గురించి సంప్రదింపులు జరుపుకోవచ్చు. పాల్గొనాలని అనుకోని ఎవరైనా వ్యక్తి, పూర్తి నష్టపరిహారం మరియు ఈ ఇఎస్ఎస్ లో అవసరమైన విధంగా ఇతర సహాయానికి బదులుగా ఎంపిక చేసుకోవడానికి అనుమతించబడతారు. ప్రస్తుత బ్యాంక్ సంరక్షణలు, అలాంటి భాషను స్పష్టంగా వివరించకపోయినా, ఇది అన్ని రకాల ప్రాజెక్టులకు సర్వసాధారణమ – ఉదాహరణకు, వ్యవసాయ విభాగంలో – ఆవశ్యక నష్టపరిహారాన్ని చిన్నదిగా, కానీ అధిక విలువకలిగినదిగా, గల భూమి యొక్క సర్వీస్డ్ ప్లాట్లుగా ఒక ఎంపిక గల అంశాలతో అందించబడునట్లుగా రూపొందించబడుతుంది, ఇది ఒపి ౪.౧౨ యొక్క ప్రమాణాల ప్రకారంగా ఉంటుంది, మరియు ప్రాజెక్ట్ ప్రయోజనాలలో బాధిత పక్షం మరింత ప్రత్యక్షంగా పాలుపంచుకునేలా చేస్తుంది.*

**నివాసితులందరికొరకు నగర భూమికి మెరుగైన ప్రాప్యత: వాగ్దానాన్ని పూర్తిచేయడం.

31. అభ్యర్థనదారుల క్లెయిములు, యాజమాన్యం ద్వారా వివరమైన ప్రతిస్పందనలతో సహా. అనుబంధం ౧ లో అందించబడ్డాయి. నిర్దిష్ట సమస్యలు ఈక్రింద చర్చించబడ్డాయి.

బలవంతం

32. ***కొన్ని బలవంతపు ఆపాదనలలో ప్రత్యేకంగా పేర్లున్న భూ యజమానులను యాజమాన్యం కలిసింది, వీరికి బ్యాంక్ వారు ఎలాంటి బలవంతం చేయడంకానీ లేదా అలాంటివి జరగబోవని హామీ ఇచ్చారు.*** ఈ చర్చ తరువాత, ఎల్‌పిఎస్ భూ యజమానుల సంస్థలనుండి ఎల్‌పిఎస్ కు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు వారి మద్ధతు వ్యక్తకరిస్తూ తెలిపిన లేఖలను బ్యాంక్ అందుకుంది (అనుబంధం ౨ ను చూడండి). బలవంతపు ఆపాదానలు ఆగస్టు ౨౧, ౨౦౧౬ న సుప్రీం కోర్టు ద్వారా కొట్టివేయబడ్డాయని యాజమాన్యం గమనించింది (సుప్రీం కోర్టు నిర్ణయం యొక్క నకలు కొరకు అనుబంధం 3 చూడండి).

33. ***అమరావతి నగరంలో మరిన్ని అవకాశాల కొరకు ప్రాంతంలోని గ్రామాలను చాలా సార్లు సందర్శించి, బాధిత ప్రజలను సంప్రదించి, బలవంతపు ఆపాదనల గురించిన మరింత సమాచారం సేకరించింది.***

బలవంతపు ఆపాదనలపై మరింత సమాచారం సేకరించబడాలి. ఈ సమస్య సంబంధంగా అదనపు సమాచారం అందుకోవడానికి స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులను చేయడానికి ఒక స్వంతంత్ర పక్షాన్ని నియమించు ప్రకియలో యాజమాన్యం ఉంది.

34. ***యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలు చేయు ఏజెన్సీతో మరియు సంఘాలతో కలిసి పనిచేసి, ఒక స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను చేపడుతుంది.*** యాజమాన్యం వారు ప్రభుత్వ అధికారులన్ను సంప్రదించి తన ఆందోళనలను తెలిపింది. యాజమాన్యం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో తమ చర్చలను కొనసాగించి, వాటాదారుల నియామకం బలవంతరహితంగా ఉండడానికి ముందస్తు చర్యలను తీసుకునే అంశం, ఒక ప్రాజెక్ట్ కొరరకు బ్యాంక్ మద్ధతు కొరకు ఒక ముందస్తు ఆవశ్యకతగా ఉంటుందని మరియు యాజమాన్యం, వాటాదారుల భాగస్వామ్యం ప్రాజెక్ట్ డిజైన్ లో తీసుకోవాలని నొక్కివక్కణిస్తోంది.

35. *ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు బ్యాంక్ బృందం, ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేసి, ఈ వాటాదారుల నియామకానికి వీలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవడానికి, ఒక పౌర సలహా కమిటీ తో సహా, మరియు సిద్ధత మరియు అమలు చేయు సమయంలో ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ఎం తో సహా, ప్రాజెక్ట్ బాధిత ప్రజల ఆందోళనలను పరిష్కరిస్తుంది.* బ్యాంక్ వారు, సంఘాల ద్వారా విశ్వసించబడిన స్థానిక సంస్థలతో లేదా స్వతంత్ర తృతీయపక్షంతో కూడా కలిసి పనిచేసి వాటాదారుల అభిప్రాయాలను సేకరించి, ఏదైనా బలవంతాన్ని గుర్తిస్తుంది.

భూ సేకరణ

36. ***మాస్టర్ ప్లాన్ ప్రకారంగా అమరావతి నగరాన్ని అభివృద్ధిపరచుటకు, ఎపి ప్రభుత్వానికి ౨౧౭ చ.కిమీ భూమిని సేకరించి, స్వాధీనపరచుకోవాల్సి ఉంది. బాధిత భూయజమానులు వీటిలో ఎంచుకోవచ్చు: (i) ఎల్‌పిఎస్ లో పాల్గొనడం; (ii) సంప్రదింపుల సెటిల్మెంట్లు: లేదా (iii) ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ ద్వారా నియంత్రించబడిన ప్రఖ్యాత డొమైన్ నుండి భూమి స్వాధీనం.*** పైన చెప్పినవిధంగా, ఎల్‌పిఎస్ అనేది వారి నగరీకరణ భూమి యొక్క పెరిగిన విలువకు ప్రత్యక్ష్య లబ్ధిదారులు కావాలని నిర్ధారించుకొనుటకు రూపొందించబడింది. అందుకు, యాజమాన్యం వారు ఎల్‌పిఎస్ న్ను నగరీకరణ నుండి విలక్షణంగా రాగల ప్రతికూల బాహ్యాంశాలలో కొన్నింటిని ముందస్తు పద్ధతిలో పరిష్కరించగల ఒక సృజనాత్మక, పాలనీయ, సామాజిక పథకంగా గుర్తిస్తారు.

37. **ఎల్‌పిఎస్ లో చేరిన భూయజమానులందరూ, భూసేకరణలో పాల్గొనడానికి తమన సమ్మతిని మరియు సంతకం చేసిన ఒప్పందాలను అందించారు.** [౯] ఈ సమయంలో, భూమి కేటాయింపు దాదాపుగా పూర్తయింది మరియు ఎల్‌పిఎస్ భాగస్వాములు ఎల్‌పిఎస్ లో గల ఇతర ప్రయోజనాలు అందుకోవడం ప్రారంభించారు.

38. ***యాజమాన్యం వారికి ఆ ప్రాంతంలో కొంతమంది వాటాదారులలో అమరావతి నగరం కొరకు భూ సేకరణ సమస్య వివాదాస్పదమని తెలుసు.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు ఎల్‌పిఎస్ కొరకు కొంతమంది భూ యజమానులు పునరావృతంగా మద్దతును వ్యక్తకరిస్తూండగా, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలుపరచడం ముందుకు తీసుకెళ్ళడానికి బ్యాంక్ ను అభ్యర్థించారు (అనుబంధం ౨) , ఇతర వాటాదారులు, అంటే అభ్యర్థనదారుల వంటివారు, అమరావతి నగర అభివృద్ధిని మాధ్యమంలో మరియు ఇతర బహిరంగ వేదికలో వ్యతిరేకించారు.

---

[౯] ఈ సమ్మతి, ఎల్‌పిఎస్ ప్రక్రియ జరుగుచున్నప్పుడు కనీసం ఆరు వేరువేరు సందర్భాలలో ఒక్కొక్క భూ యజమాని ద్వారా ధృవీకరించబడింది. ౧ భూ యజమానుల నుండి సమ్మతి ఈ సమయంలో అవసరమవుతుంది: (౧)ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి సమ్మతినివ్వడం; (౨) అభివృద్ధి ఒప్పందంలో సంతకం చేయడం; (౩) అభివద్ధి ఒప్పందం యొక్క రిజిస్ట్రేషన్; (౪) వాపసు ఇవ్వబడిన ప్లాట్ కేటాయింపు సర్టిఫికేట్; (౫) అమలు చేయు ఏజెన్సీ పేరుపై భూ రిజిస్ట్రేషన్; మరియు (౬) తిరిగి ఇవ్వబడు ప్లాటు రైతు పేరుపై రిజిస్ట్రేషన్.

39. ***యాజమాన్యం వారికి ఇల్లా తెల్లుపబడింది,భూ యజమానులు వారి పరిహార ఎంపికలపై అవగాహనపూర్వక నిర్ణయం తీసుకోవడానికి వీలుగా, ఒక విస్తృత సమాచార మరియు సంప్రదింపుల ప్రచారం ఎపిసిఆర్డిఎ ద్వారా నిర్వహించబడింది.*** దీనివలన 30,000 కంటే ఎక్కువ మంది భూ యజమానులు ఎల్పిఎస్ లో చేరారు, మరియు దాదాపుగా ౪,౦౦౦ భూ యజమానులు చేరకూడదనుకున్నారు.

40. ***బ్యాంక్ వారి శ్రద్ధ లో భాగంగా, మూడు భూ స్వాధీనాల బ్యాంక్ విధాన అనుసరణ యొక్క విశ్లేషణ జరపబడుతుంది మరియు ఎపిసిఆర్డిఎ ఒక ముసాయిదా ఆర్పిఎఫ్ ను సిద్ధం చేస్తుంది.*** ఈ ముసాయిదా ఆర్పిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ పభుత్వ భూసేకర్షణ పద్ధతి మరియు బ్యాంక్ విధాన ఆవశ్యకతల మధ్య గల లోపాలను గుర్తిస్తుంది మరియు ఈ లోపాలను పరిష్కరించడానికి చర్యలను ప్రతిపాదిస్తుంది , దీనితో బ్యాంక్ వారు ముందుకెళ్ళాలా లేదా అని నిర్ణయించుకుంటారు. ముసాయిదా ఆర్పిఎఫ్ పై బ్యాంక్ వారు ఎపిసిఆర్డిఎ కు వ్యాఖలను పొందుపరచారు.

41. ***ఎపిసిఆర్డిఎ, అమలుపరచు సమయంలో పరిష్కరించబడాల్సిన ఏవైనా లోపాలను గుర్తించడానికి ఎల్పిఎస్ యొక్క తృతీయ పక్ష అంచనాను నిర్దేశించింది.*** ఈ అధ్యయనం, ఎల్పిఎస్ అమలుత సంబంధంలని సంప్రదింపుదారుల ద్వారా చేయబడింది. అంచనా యొక్క ముసాయిద్దాను యాజమాన్యం అందుకుంది మరియు ఎపిసిఆర్డిఎ క్కు వ్యాఖ్యలను సమర్పించింది. అంచనాలో ౧౨౫ యాదృచ్ఛికృత ఎంపిక చేయబడిన గృహాలలో ఒక గృహసంబంధిత సర్వే నిర్వహించబడింది, ఇది మార్జినల్ మరియు పెద్ద రైతుల మరియు బహుళ పంటల భూ యజమానుల వంటి విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది; మరియు వివిధ రకాల వాటాదారులతో సమూహ చర్చలపై దృష్టిసారిస్తుంది. ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలు పరచబడు ప్రాంతంలోని పది గ్రామాలలోని వాటాదారుల్లు కూడా ఉన్నారు. ఈ ముసాయిదా నివేదికలో కీలక అన్వేషణలు ఇలా ఉన్నాయి: (౧) ఎల్పిఎస్ కోసం విస్తృత్త సంప్రదింపులు నిర్వహించబడ్డాయి మరియు ఇబ్బందుల పరిష్కార వ్యవస్థలు వాటి స్థానంలో ఉన్నాయి; (౨) ఎల్పిఎస్ అనేది ఐచ్ఛికం మరియు భూయజమానులకు తిరిగి ఇవ్వబడే భూముల వాస్తవ భూములకంటే ఎక్కువ విల్లువైనవని మరియు వారు కోల్పోయిన ఆస్తులకు తగినంతగా పరిహారం ఇవ్వబడిందని నమ్మి ఇందులో చేరడానికి వారు సమ్మతించారు; (3) ఎల్పిఎస్ భూ యజమానులు సమ్మతించిన ప్రయోజనాలను అందుకుంటున్నారు (ఆన్యుటీలు, వాపసు ఇవ్వబడు ప్లాట్లు, సామాజిక అభివృద్ధి పథకాలకు ప్రాప్యత మొదలగునవి); (౪) విస్తృత సంప్రదింపుల తరువాత ఎల్పిఎస్ భూ యజమానులకు వాపసు ఇవ్వబడు ప్లాట్ల యొక్క పారదర్శక కేటాయింపు, ఈ ప్రక్రియలో విశ్వాసాన్ని పెంపొందించింది. (౫) ఈ వివిధ రకాల ఏజెన్సీలలో సమర్థవంతమైన సహకార వ్యవస్థలు గమనించబడ్డాయి; (౬) వ్యవసాయ కూలీలపై ప్రతికూల ప్రభావాలు, ప్రత్యేకంగా జీవనభృతి ప్రభావాలకు సంబంధించినవి, మరింత సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది; మరియు (౭) ఎల్పిఎస్ లబ్దిదారులను వివిధరకాల పౌర పనుల్లు, ప్రత్యేకంగా తిరిగి ఇవ్వబడు ప్లాట్లకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పనులలో భాగస్వామ్యం చేయడానికి కొన్ని అవకాశాలున్నాయి. నివేదిక పూర్తి అయిన తరువాత, తుది ఆర్పిఎఫ్ మరియు ఆఫ్-సైటు నిర్దిష్ట ఆర్ఎపిల లో భాగంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన నివేదికలో లేవనెత్తబడిన సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయు చర్యలను గుర్తించడానికి, యాజమాన్యం, ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేస్తుంది.

42. ***భూ స్వాధీనం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా చేయబడిందా లేదా అనేది, బ్యాంక్ విధాన ఆవశ్యకతలకు కట్టుబడి ఉందా అని మరియు ఈ అనుసరణలో ఏవైనా లోపాలను ఎలా ఉపశమింపజేస్తారని, ప్రాజెక్ట్ అప్రైజల్ వద్ద యాజమాన్యం ద్వారా తుది నిర్ణయం తీసుకోబడుతుంది.*** ఒకవేళ యాజమాన్యం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు భూ స్వాధీనపద్ధతులను, ఆర్పిఎఫ్ మరియు సైట్ నిర్దిష్ట ఆర్ఎపిలలో గుర్తించబడిన ఉపశాంతి చర్యలతో సహా, భూ స్వాధీన బాధిత భూ యజమానులు మరియు వ్యవసాయ కూలీలు, బ్యాంక్ విధానం ప్రకారం పరిహారం చెల్లించబడునట్లుగా విశ్వసిస్తే యాజమాన్యం కేవలం ప్రస్తుత ప్రతిపాదన రూపంలోనే ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళుతుంది.

ఆర్‌పిఎఫ్ పున:పరిష్కార విధాన ఫ్రేం వర్క్

43. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా తయారీదశలోనే ఉంది. అలా, ఈ తొలిదశలో, "ఒక ఆర్‌పిఎఫ్ అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్ , బ్యాంక్ వారు పురోగమించడానికి తగినట్లుగా చేయబడిన బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లు నిర్ధారించుకోవడానికి తగిన ప్రమాణాలను సరియైన స్థానంలో కల్పించడాన్ని గుర్తించుటకు, సరియైన పద్ధతిగా ఉంటుంది."౩౬యాజమాన్యం వారు ఇలా చెప్పారు, బ్యాంక్ వారి వ్యాఖ్యలను మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలను తెలుపూ ఆర్‌పిఎఫ్ ఫైనలైజ్ చేయబడాలి.*** సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిలు, ౧౦ నిర్దిష్ట రహదారుల కోసం సిద్ధం చేయబడుచున్నాయి, ఇవి మొత్తం ప్రతిపాదిత పెట్టుబడులల ౩౦ శాతం వరకు ఉంటాయి. అదనపు సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిలు మరియు ఇతర తగిన సంరక్షణా పత్రీకరణలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పురోగమిస్తూండగా తయారు చేయబడతాయి.

44. ***పున:పరిష్కారానికి సంబంధించి బ్యాంక్ వారి శ్రద్ధను పైని పేరాగ్రాఫ్లు ౧౨-౧౪ లో వివరించబడ్డాయి. బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ నుండి ముసాయిదా ఆర్‌పిఎఫ్ ను అందుకుని, వ్యాఖ్యలను అందించారు. బ్యాంక్ వారి వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలకు కూడా ఆర్‌పిఎఫ్ తుదిరూపు ఇస్తుంది.*** బ్యాంక్ నుండి క్లియరెన్స్ వచ్చిన తరువాత, ముసాయిదా ఆర్‌పిఎఫ్ తిరిగి వెల్లడించబడతుంది మరియు బ్యాంక్ విధానాన్ని అనుసరించడంపై తిరిగి సంప్రదిస్తుంది. క్రింద వివరించినట్లుగా , అదనపు సంప్రదింపులు ౨౦౧౭ చివరలో జరుగుతాయని ఊహించడమైనది. సంప్రదింపులు, బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లుగా యాజమాన్యం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తారు.

సంప్రదింపులు.

ప్రాజెక్ట్ సంబంధిత సంప్రదింపులు ఇప్పటివరకు నిర్వహించబడ్డాయి

45. ***ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ తో సహా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ భద్రతా పత్రాలపై, సంప్రదింపులను విస్తరించడానికి యాజమాన్యం కట్టుబడి ఉంది.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అన్ని భద్రతా పత్రాలు ఇంకా తయారు చేయబడుచున్నవి. ఇప్పటివరకు, జరిగిన సంప్రదింపులు ఈ క్రిందివాటిని కలిగి ఉన్నాయి.

(a) ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ పై ఒక ప్రజా వర్క్‌షాప్ జనవరి ౧౮, ౨౦౧౭ న జరిగింది, దీనికి ౧౫౦ మంది ప్రజలు హాజరయ్యారు ౧౦బాధిత గ్రామాల నుండి, భూయజమానులతో సహా, భూమిలేనివారు, రైతు సంఘాల ప్రతినిధులు,మరియు మీడియా హాజరయ్యారు. వర్క్‌షాప్ లో, పత్రాల సారాంశాన్ని స్థానిక భాషల పంపిణీ చేసారు. అదనంగా, సుమారుగా ౫౦ మంది ప్రభుత్వ అధికారులు మరియు బ్యాంక్ నుండి సిబ్బంది మరియు ఎఐఐబి వారు సంప్రదింపులకు హాజరయ్యారు. భద్రత కోసం పోలీసు వారు కూడా వర్క్‌షాప్ జరుగుచున్న సమయంలో ఉన్నారు. ఈ వర్క్‌షాప్, ఒక స్వేచ్ఛగా, నిజాయతీ పద్ధతిలో, అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు, పోలీసు వారి జోక్యం లేకుండా జరిగిందని బ్యాంక్ సిబ్బంది భావించారు.

(b) బ్యాంక్ బృందం ద్వారా నాలుగు గ్రామాలలో అదనపు సంప్రదింపులు ఫిబ్రవరి ౨౦౧౭ లో జరిగాయి, సుమారు ౮౦ మంది హాజరయ్యారు.

(c) ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో భాగంగా, ౧౦ రహదారుల కొరకు ఆర్‌ఎపి సిద్ధతలో భాగంగా, ఆర్థిక సహాయం అందించవచ్చు, ఇంకా ఫోకస్ గ్రూపు సమావేశాలు, ఎల్‌పిఎస్ లో పాల్గొంటున్న చిన్న మరియు మార్జినల్-స్థాయి భూయజమానులతో, వ్యవసాయ కూలీలతో, దుర్బల సమూహాలతో, నిర్వాసితులైన ప్రజలతో మరియు ఇతర వాటాదారులతో జరగబోతున్నాయి. అదనంగా,

---

౧౦ అమరావతి నగర ప్రాంతంలోని మొత్తం భూమిలో సుమారుగా ౫-౧౦ శాంతం మాత్రమే ప్రాజెక్ట్ కోసం కావాలని అంచనావేయబడిందని గమనించాలి. తదనుగుణంగా, మొత్తమ్ ప్రాజెక్ట్ బాధిత వ్యక్తుల సంఖ్య కూడా అభ్యర్థనలో సూచించిన మొత్తం జనాభాలో ఒక చిన్న భాగంగా అమాత్రమే ఉంటుందని కూడా అంచనావేయబడింది (౧౨౭,౫౦౫). ప్రస్తుతం గుర్తించబడిన బ్యాంక్ పెట్టుబడులలో సుమారుగా ౪౦౦ కుంటుంబాలు నిర్వాసితులవుతారని అంచనావేయబడింది.

గృహసంబంధిత సామాజిక-ఆర్థిక సర్వేలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా దెబ్బతిన్న కుటుంబాలలో, భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీలతో సహా, చేయబడతాయి. ఈ సమావేశాల ఫలితం సైటు నిర్దేశిత ఆర్ ఎ పిలలో చేర్చబడుతుంది.

46. ***జనవరి ౧౯, ౨౦౧౭ వర్క్‌షాప్.*** వర్క్‌షాప్ కు ఆహ్వానం అనేది స్థానిక వార్తాపత్రికలలో ఆంగ్లము మరియు తెలుగులో ప్రచురించబడింది. భూ స్వంత దారులు వర్క్‌షాప్ లో పాల్గొన్నారు మరియు ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ అంశాలపై వ్యాఖ్యానించారు. పాల్గొన్నవారందరూ తమ అభిప్రాయాలను చెప్పడం మరియు ఫీడ్ బ్యాక్ ను అందించడం స్వాగతించబడింది. లిఖితపూర్వక అభిప్రాయ సమర్పణలు, వర్క్‌షాప్ కు రెండు వారాల ముందు నుండి మరియు వర్క్‌షాప్ ముగిసిన రెండు వారాల వరకు ఆమోదించబడ్డాయి. వర్క్‌షాప్ మినిట్స్ ను ముసాయిదా ఆర్‌పిఎఫ్ లో చేర్చబడ్డాయి. వర్క్‌షాప్ గురించి స్థానిక మీడియాలో బాగా కవర్ చేయబడింది. సంప్రదింపుల యొక్క మరింత మీడియా కవరేజ్ కొరకు అనుబంధం ౪ను చూడండి.

47. ***వాటాదారుల నుండి అందుకోబడిన అభిప్రాయాల్ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ లలో ప్రతిబింబించబడింది.*** వర్క్‌షాప్ లో పాల్గొన్నవారి ద్వారా లేవనెత్తబడిన కీలక సమస్యలు చేర్చబడ్డాయి: (౧) మార్కెట్ విలువవద్ద ఆస్తుల వేల్యుయేషన్; (౨) భౌతిక నిర్వాసితను మరింత తగ్గించుట; (3) భౌతిక పున:పరిష్కారంకొరకు సంప్రదింపుల సెటిల్మెంట్ క్రింద మెరుగైన హక్కులు; (౪) దుర్బల జనాభా అయిన భూమిలేనివారు, షెడ్యూల్ కులాలు, మొదలగు వారి పట్ల శ్రద్ధ; (౫) ఫించనులు సమయానికి చెల్లించుట మరియు వార్షిక ఫించనులో సంభావ్య పెరుగుదల; (౬) కాంట్రాక్టర్ల క్రింద స్థానిక ఉపాధిని నిర్ధారించుకోవడం; (౭) నిర్మాణ పనుల వలన ప్రభావాల సరియైన నిర్వహణ మరియు పనిప్రదేశంలో భద్రత; మరియు (౮) వెలుపల కూలీలకు సంబంధించిన సమస్యలపై శ్రద్ధవహించండం. అభివృద్ధి పనుల కొరకు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో గ్రామస్థులను భాగస్వామ్యం చేయు ఆవశ్యకత, గ్రామ మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి శ్రద్ధ మరియు సమాచారం పంచుకునే ప్రక్రియను శక్తివంతం చేయడం కూడా లేవనెత్తబడింది. వర్క్‌షాప్ లో భాగంగా అందుకోబడిన కొన్ని లిఖితపూర్వక సలహాలలో ఇవి ఉన్నాయి: నిర్మాణ వేదిక ప్రభావాల కొరకు నియంత్రణా పద్ధతులు, కలుషితమవుతున్న జలాశయాలను నివారించడం, వరదల ఉపశాంతి పనులకు రైతుల సంప్రదింపులు, ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧3 యొక్క ప్రొవిజన్స్, ఎల్‌పిఎస్ క్రింద అమలుపరచబడిన ఒప్పందాల చట్టపరమైన వేలిడీ, గ్రామ ప్రాంతాలలో శ్మశానాల నివారణ అనేవి కొన్ని.

48. ***ఫిబ్రవరి ౨౦౧౭ లో నాలుగు గ్రామాలలో సంప్రదింపులు.*** ఈ సమావేశాల సమయంలో అందుకున్న కొన్ని సలహాలు మరియు ఆందోళనలు ఇలా చేర్చబడ్డాయి: (౧)మౌలిక సదుపాయ అంశాల కొరకు గ్రామాలలో అవసరమైన భూమి డీమార్కేషన్ స్పష్టతకు ఆవశ్యకత; (౨) రిజిస్టర్ కాని గృహాల యొక్క భూమి వర్గీకరణకు సంబంధించిన సమస్యలు; (3) ప్రత్నామ్నాయ గృహాల పునర్నిర్మాణం కొరకు తగిన సమయ ఆవశ్యకత; (౪) భౌతిక నిర్వాసితాన్ని తగ్గించుటకు బహిరంగ భూముల పట్ల అనుసంధానం మార్చుట; (౫) కొన్ని ఉమ్మడి ధర్మాలకు మరియు ప్రభుత్వ భూములలో నివాసమున్నవారికి మరియు పాక్షికంగా ప్రభావిత గహాలకు గల ప్రభావాలు; (౬) అద్దెకున్నవారికి లేదా కౌలుకున్న వారికి ప్రభావాలు; (౭) సంప్రదింపుల సెటల్మెంట్ క్రింద ఆస్తుల వ్యాల్యుయేషన్ తో సహా మెరుగైన హక్కులు; (౮) చదువుకున్న యువత ఉపాధి; (౯) వ్యవసాయ కూలీలపై ప్రభావాలు; మరియు (౧౦) ఫించను మొత్తాలు అందుకొనడంలో ఆలస్యం. ఈ సమావేశాలలో భాగంగా, ఎల్‌పిఎస్ లో చేరని భూ స్వంతదారులతో సంప్రదింపులు కూడా జరపబడ్డాయి. కొంతమంది భూ యజమానులు, ఎల్‌పిఎస్ లో చేరకపోవడానికి గల కారణాలను, వారి తడి, బహుళ పంటల భూములు (జరీబు) లకు పొడి నేలలకంటే చాలా ఎక్కువ దిగుబడి ఉంటుందని మరియు తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, తమ వాస్తవ భూమికి సమాన విలువను కలిగి లేవనే దృష్టికోణాన్ని కలిగి ఉన్నారు.

భవిష్య ప్రాజెక్ట్ సంబంధిత సంప్రదింపులు

49. *ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై సంప్రదింపులు మరియు సమాచారం యొక్క మరింత విస్తృత కార్యక్రమం ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని, దీని ఫలితంగా ప్రాజెక్ట్ డిజైన్ లో సవరింపులు చేయాల్సి ఉంటుందని సమ్మతించింది.* బ్యాంక్ బృందం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంబంధంగా విస్తరించబడిన ఒక సంప్రదింపు ప్రణాళికను సాధారణంగానూ, ప్రాజెక్ట్ సంరక్షణా పత్రాలను ప్రత్యేకంగానూ నిర్వహించడానికి ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేస్తుంది సంప్రదింపుల నుండి అభిప్రాయాలు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తుది డిజైన్ లో చేరబడతాయి.

50. *ఆర్ఏపిలపై సంప్రదింపులు ప్రస్తుతం గ్రామాలలో కొనసాగుతున్నాయి, అవి రహదారుల ద్వారా ప్రభావితమయ్యాయి, వీటికి ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుంది.* అదనంగా, గృహసంబంధిత సామాజిక-ఆర్థిక సర్వేలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా దెబ్బతిన్న కుటుంబాలలో, భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీలతో సహా, చేయబడతాయి.

అమరావతి అభివృద్ధి పై ప్రభుత్వం ద్వారా నిర్వహించబడిన సంప్రదింపులు

51. అమరావతి నగర అభివృద్ధి యొక్క అనేక అంశాలపై సంపూర్ణంగా విస్తృతంగా సంప్రదించిందని మరియు అలాగే కొనసాగిస్తుందని ఎపిసిఆర్డిఎ ద్వారా యాజమాన్యాన్ని సలహా ఇవ్వబడింది. ఈ సంప్రదింపులు, బ్యాంక్ విధానం ద్వారా అవసరమైన సంప్రదింపులనుండి వేరుచేయబడతాయి మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన బ్యాంక్ వారి శ్రద్ధలో భాగంగా ఉండవు. ఎపిసిఆర్డిఎ వారు విస్తృతమైన సమాచార ప్రసారం నిర్వహించారు మరియు విస్తృత ముఖ్యపట్టణ అభివృద్ధి ప్రాజెక్ట్ పై సంప్రదించు చర్యలను నిర్వహించారు, ఇందులో వ్యూహాత్మక దృష్టికోణం, మాస్టర్ ప్లాన్, ఎల్‌పిఎస్ మొదలైనవి ఉన్నాయి. తిరిగి ఇవ్వబడు ప్లాటు లేఅవుట్ల మరియు తిరిగి ఇవ్వబడు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ వంటి సమస్యలపై క్రమంతప్పకుండా నిర్వహించబడ్డాయి. ఎపిసిఆర్డిఎ ద్వారా ఇప్పటివరకు చేయబడిన సంప్రదింపులలో ఇవి ఉన్నాయి:

(a) *సామాజిక ప్రభావ అంచనా పై ఎల్ ఎల్ ఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, సంప్రదింపులు*, ఎల్ఎల్ఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, ముఖ్యపట్టణ అభివృద్ధి కొరకు భూ సేకరణ ప్రక్రియలో భాగంగా, జిల్లా కార్యనిర్వాహక విభాగం గ్రామ నిర్దిష్ట ఎస్ఐఏలు పై ప్రతి బాధిత గ్రామంలో సంప్రదింపులను నిర్వహిస్తోంది మరియు ప్రజల గోడును వింటోంది. సంప్రదింపులు స్వతంత్ర సంప్రదింపుదారుల ద్వారా నిర్వహించబడతాయి మరియు ఇవి కొన్ని మిగిలిన గ్రామాలలో కొనసాగుతున్నాయి. ఈ సంప్రదింపుల మినిట్స్ ఇక్కడ వెల్లడించబడ్డాయిఎపిసిఆర్డిఎ .వెబ్ సైట్

(b) మాస్టర్ ప్లాన్ పై సంప్రదింపులు. ఎపిసిఆర్డిఎ, ముసాయిదా మాస్టర్ ప్లాన్ పై బ్యాంక్ నియామకం ముందు బహుళ రౌండ్ల సంప్రదింపులు నిర్వహించింది. జనవరి ౨౦౧౬ లో ౨౪ గ్రామాలన్నింటిలోనూ ౧౦౦ కంటే ఎక్కువ సంప్రదింపులు వ్యాపించాయి మరియు ౪౦౦౦ కంటే ఎక్కువ వ్యక్తిగత సంప్రదింపులు అందుకోబడ్డాయి. వాటాదారుల వ్యాఖ్యలు, ప్లాట్ సైజులకు, కేటాయించబడిన భూములకు, గ్రామాల సరిహద్దులకు, ఆస్తి వేల్యుయేషన్ ప్రక్రియకు, బహుళ గ్రామాలలోని ఏకైక యజమానులు స్వంతంగా కలిగిన భూములకు సంబంధించిన సమస్యలు (జరీబు), ఎఫ్ఎస్ఐ మరియు సెట్-బ్యాక్ నియంత్రణలు, గ్రామాల చిత్రపటాలు, గ్రామీణ ప్రాంతాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధాన మార్పులు, మరింత దుర్బలురకు ప్రయోజనాలు, ఎల్‌పిఎస్ లేఅవుట్స్ డిజైన్, జోనింగ్ నియంత్రణలు, విద్యా మరియు ఆరోగ్య ప్రయోజనాలు మొదలైనవాటికి సూచించబడింది. ఎపిసిఆర్డిఎ నుండి సభ్యులున్న ఒక సాంకేతిక కమిటీ మరియు ఎపి ప్రభుత్వం యొక్క టౌన్ మరియు దేశ ప్లానింగ్ విభాగం, సంప్రదింపుల ఫలితాన్ని సమీక్షించుటకు మరియు వ్యక్తిగత సమర్పణలు మరియు సిఫారసులు చేయడానికి ఏర్పాటు చేయబడింది.

గ్రామాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధానంలో సవరింపులకు సంబంధించిన కీలక సిఫారసులు, గ్రామ సరిహద్దుల వికేంద్రీకరణ, భూమి వినియోగం మరియు జోనింగ్ నియమాలు, తిరిగి ఇవ్వదగిన ప్లాటు సైజుల సూత్రీకరణ మరియు లే అవుట్స్ లో వాటి స్థానం, మరియు జరీబు భూ యజమానులకు ప్లాట్ల కేటాయింపు.

(c) ఇబ్బందుల పరిష్కార క్రమవారీ సమావేశాలు. ఎపిసిఆర్‌డిఎ వారు ఎల్‌పిఎస్ మరియు అమరావతి నగర అభివృద్ధి అంశాల భూయజమానుల ఆందోళనలను పరిష్కరించడానికి వారంవారం ఇబ్బందుల పరిష్కార సమావేశాలు నిర్వహిస్తారు.

పర్యావరణ సమస్యలు

52. ***ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ .*** బ్యాంక్ వారి శ్రద్ధలో భాగంగా, యాజమాన్యం ఒక ఇఎస్ ఎం ఎఫ్ ను అభివృద్ధి చేయలాని ఎపిసిఆర్‌డిఎ కు సూచించింది, ఇది (౧) అమరావతి నగరం మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అభివృద్ధికి సంబంధించిన పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ కొరకు విధాన, చట్టపరమైన మరియు; నియంత్రణా ఫ్రేంవర్క్ ను అంచనా వేయుట (౨) అమరావతి నగర అభివృద్ధి కొరకు పర్యావాణ మరియు సామాజిక ప్రాధాన్యతల విశ్లేషణ మరియు అంచనా నిర్వహించుట, (౩) పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ కొరకు సంస్థాగత ఫ్రేంవర్క్ మరియు సామర్థ్యాన్ని అంచనావేయుటకు , మరియు (౪) ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఉప ప్రాజెక్ట్స్ సంబంధిత అనుకూల మరియు ప్రతి కూల పర్యావరణ మరియు సామాజిక అపాయాలుమరియు ప్రభావాలను అంచనావేయుటకు. బ్యాంక్ ప్రస్తుతం ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ ను సమీక్షిస్తంది మరియు ఈ పత్రం తుదిరూపు దాల్చే ముందుగానే ఎపిసిఆర్‌డిఎ కు వ్యాఖ్యలను సమర్పిస్తుంది. అభ్యర్థనల్లో లేవనెత్తబడిన ఆందోళనలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించినంత వరకు, తుది పత్రాలలో పరిష్కరించబడునట్లుగా యాజమాన్యం నిర్ధారించుకుంటుంది.

53. ***ప్రత్యామ్నాయాల అంచనా***. అమరావతి నగరం యొక్క ప్రాంత ఎంపిక అనేది ఒక సార్వత్రిక నిర్ణయం మరియు ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో బ్యాంక్ ను నియమించడానికి ముందుగానే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా తీసుకోబడింది. ప్రాజెక్ట్ యొక్క ప్రతిపాదిత పరిధి అమరావత నగరంలని కొన్ని జోక్యాలకు పరిమితమైంది; అవి, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ యొక్క ప్రత్యామ్నాయల అంచనాలలో, అమరావతి నగరం యొక్క ప్రదేశం కొరకు సంభావ్య ప్రత్యామ్నాయాల విశ్లేషణ ఉండదు, కానీ ప్రతిపాదిత ప్రాజక్ట్ క్రింద ఆర్థికసహాయం అందించగల నిర్దిష్ట జోక్యాల ప్రత్యామ్నాయాలకు పరిమితం చేయబడింది.

54. ***ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ అనేది, ఇతర సమస్యలలో పాటుగా, వరదలు, జలాశయాల మరియు అటవీ ప్రాంత వినియోగానికి సంబంధించిన సంభావ్య ప్రాజెక్ట్ ప్రభావాలను పరిగణిస్తుంది మరియు ఏవైనా ప్రతికూల ప్రభావాలను ఉపశమింపజేయడానికి గల ప్రమాణాలను గుర్తిస్తుంది.*** కొండవీటి వాగుకు సంబంధించిన వరదల ఉపశాంతి ప్రణాళికలు మరియు డిజైన్లు ప్రస్తుతం వివరంగా అధ్యయనం చేయబడుచున్నాయి.

55. ***కొండవీటి వాగు నదిపై పర్యావరణ ప్రభావాలు.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో ఒక ఉప-అంశం ఉంటుంది, ఇది కొండవీటి వాగు నది పరీవాహకప్రాంతం మరియు పరిసర తడినేలల ప్రాంతాలతో పాటుగా వరదల సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ సమయంలో, ఈ అంశానికి ఎలాంటి నిర్దిష్టమైన సంభావ్య పెట్టుబడులు గుర్తించబడలేదు. అలాంటి పెట్టుబడులకు సంబంధించిన సంభావ్య పర్యావరణ ప్రభావాలు, అంటే అభ్యర్థనదారుల ద్వారా సూచించబడినటువంటివి, ఈ నిర్దిష్ట ఉప-అంశం కొరకు ఒక సైటు-నిర్దిష్ట ఇఐఎ ల వివరంగా అంచనవేయబడతాయి. బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేసి, కొండవీటి వాగు నది మరియు పరిసర తడినేలల ప్రాంతాలతో సహా అంచనా పరిధి తగినంతగా ఉందని నిర్ధారించుకుంటారు.

ఆహార సురక్షత

56. ***ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ పై సంప్రదింపుల సందర్భంగా, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా అతి పెద్ద పరిమాణంల మార్చడం వలన కలిగే ఆహార సంరక్షణ గురించిన ఆందోళనలు లేవనెత్తారు. ఈ సమస్య ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో విశ్లేషించబడింది.*** అమరావతి నగర ప్రాంతంలోని పంటలు ప్రధానంగా ప్రజలు రోజువారి వినియోగం కొరకు వినియోగించేవి కావని ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ నిర్ణయించింది. వ్యవసాయ భూమిని నగర అనుకూల భూమిగా మార్చడం అనేది జరుగుతుంది కాబట్టి ఇది రాష్ట్రంలోని ఆహార ఉత్పాదనపై ప్రభావం చూపదు.

57. ***మొత్తం మీద, సాగు క్రింద ఉన్న అమరావతి నగర ప్రాంతం, రాష్ట్రంలోని వ్యవసాయ భూమి మొత్తం ప్రాంతంలో ౦.౦౨౬ శాతం ఉంది మరియు రాష్ట్రంలని వరిపంట వేయు భూమిలో ౦.౦౬౬ శాతంగా ఉంది. ఇంకా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో అమరావతి నగర ప్రాంతంలోని మొత్తం భూమిలో సుమార్గుగా ౫-౧౦ శాంతం మాత్రమే కావాలని అంచనావేయబడింది.*** ఎపి ప్రభుత్వం వారు రాష్ట్రంలో మరెక్కడైనా మరిన్ని వ్యవసాయ భూములను సాగు చేయడాన్ని ప్రోత్సహించడానికి ప్రణాళిక చేసిందని, రాష్ట్ర నివాసితుల కొరకు కొత్త ఆహార వనరులను నేరుగా తెరచి ఉందని యాజమాన్యానికి తెలిపింది. అమరావతి నగర అభివృద్ధి కొరకు భూ సేకరణ ప్రక్రియలో ఆహార సంరక్షణ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ చర్యలలో ఇది ఒక భాగం.

58. ***సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీల నుండి యాజమాన్యం ఇలా అర్థం చేసుకుంది, తోటపంటలలో ఈ రాష్ట్రం అధిక ఉత్పత్తి చేస్తుందని మరియు రైతులకు ప్రోత్సాహం అందించడం ద్వారా తోటపంటల క్రింద మరింత భూములను సాగు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుందని యాజమాన్యం అర్థం చేసుకుంది.*** నీటి యొక్క నమ్మదగిన వనరులను అందించడం ద్వారా వ్యవసాయాన్ని స్థిరీకరించుటకు నదుల అనుసంధానం వంటి దశలను కూడా రాష్ట్రంతీసుకుంటుంది, మరియు ఇవి ఆహార పంటలతో సహా, పంటల ఉత్పాదనలో గణనీయమైన మెరుగుదలకు దారితీస్తాయి.

59. *అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించినంతవరకు, తుది ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో పరిష్కరించబడతాయని యాజమాన్యం నిర్ధారించుకుంటుంది.*

ప్రతిపాదిత చర్యలు

60. ***యాజమాన్యం దృష్టి ఇప్పటికి ఎలా ఉందంటే, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధత అనేది బ్యాంక్ విధాన ఆవశ్యకతలను అనుసరిస్తుందని ఉంది.*** అయినా, యాజమాన్యం, ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనను, అభ్యర్థనదారుల అభిప్రాయాలు మరియు ఆందోళలనను సమీక్షించడానికి మరియు పరిగణించడానికి ఒక అవకాశంగా పరిగణిస్తుంది.

61. ***యాజమాన్యం, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి ఋణగ్రహీతతో ఒక కార్యాచరణ ప్రణాళికపై ఒప్పందం చేసుకుంది,*** క్రింది పేరాగ్రాఫులు ౬౨-౬౬ ల వివరించబడిన చర్యలు ఈ ఉద్దేశంకొరకు ప్రాజెక్ట్ సిద్ధత సమయంలో నిర్వహించబడతాయి.

62. ***బలవంతం మరియు అమలుపరచడంలోని ఇతర సమస్యలను పరిష్కరించడానికి సమాజ నియామకం మరియు పర్యవేక్షణ .*** భూ స్వాధీనం మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై దాని సంభావ్య ప్రభావాల యొక్క సంక్లిష్ట స్వభావంతో, బ్యాంక్ వారు ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేసి, ఒక పౌర సలహా కమిటీని ఏర్పరుస్తారు, ఇందులో సంఘంలోని గుర్తించదగిన సభ్యులు మరియు బాహ్య నిపుణులు ఉంటారు, వీరు ఎపిసిఆర్డిఎ కు ఒక సలహా ప్యానల్ గా పనిచేసి, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అమలుపరచడాన్ని తెలుపుతారు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య ప్రతికూల ప్రభావాల ఉపశాంతిని తెలుపుతారు. ఇంకా, యాజమాన్యం ఇలా చేస్తుంది:

- క్రియాశీలక మరియు బలవంత రహితంగా బహిరంగ వాటాదారుల నియామకం, అనేది ప్రాజెక్ట్ కోసం, బ్యాంక్ సహకారాన్ని ఒక ముందస్తు ఆవశ్యకత అని ప్రభుత్వానికి తెలపండి మరియు యాజమాన్యం, ప్రాజెక్ట్ డిజైన్ ల వాటాదారుల ఇన్పుట్ ను తీసుకోవాలని ఆశిస్తుంది;
- స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులు చేయడానికి ఒక స్వతంత్ర స్థానిక పక్షాన్ని నియమించి, ఏదైనా సంభావ్య బలవంతంపై అదనపు సమాచారాన్నిపొందండి;
- బాధిత గ్రామాలకు తరచుగా వెళ్ళడానికి ఒక స్వతంత్ర స్థానిక నిపుణులను నిమయించి, ప్రాజెక్ట్ బాధిత ప్రజల ఆందోళనలను పర్యవేక్షించి, వీటిని బ్యాంక్ వారి దృష్టికి మరియు ఎపిసిఆర్డిఎ దృష్టికి తీసుకెళ్ళండి;
- సిద్ధత మరియు పర్యవేక్షణ లక్ష్యాల తరచుదనాన్ని పెంచండి, అప్పుడు బ్యాంక్ వారు వాటాదారుల్లను క్రియాశీలకంగా కలిసి, సాధారణ మరియు సంభావ్య బలవంతంపు ఘటనలలోని అమలుపరచుట సమస్యలపై బ్యాంక్ సిబ్బంది సంభాషించడానికి వారికి ఎక్కువ అవకాశాలను అందించుటకు వీలవుతుంది;
- ఒక దృఢమైన ప్రాజెక్ట్-స్థాయి ఇబ్బందుల పరిష్కార వ్యవస్థను ఏర్పరచడానికి ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేయండి, దీనితో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సిద్ధత మరియు అమలుపరచుట సమయంల వాటాదారుల ఇన్పుట్ మరియు ఫిర్యాదులను సేకరించడానికి వీలవుతుంది.

63. ***ప్రాజెక్ట్ సిద్ధత.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క శక్తివంతమైన, ధృఢమైన సిద్ధతను తుదివరకు నిర్ణయం తీసుకునే సమయంలో, ఈ క్రింది పత్రాలలో వాటిపై వాటాదారుని సంప్రదింపులతో పాటుగా కొనసాగించడానికి యాజమాన్యం కట్టుబడి ఉంది.

- ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద భూ స్వాధీన ప్రక్రియ విశ్లేషణతో పాటుగా ఆర్పిఎఫ్, ఎల్పిఎస్ తో సహా, సెటిల్మెంట్ మరియు ప్రాముఖ్య డొమైన్ సంప్రదింపులు జరిపి, అపాయాలు మరియు ప్రభావాల సంబంధిత అంచనా మరియు ఇవన్నీ ఎలా నిర్వహించబడాలి అనే అంశంపై జరిపింది.
- ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ , ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద అమరావతి నగరంలోపల ప్రతిపాదిత పెట్టుబడుల అంచనాతో సహా, సంబంధిత పర్యావరణ మరియు సామాజిక అపాయాలు మరియు ప్రభావాలు మరియు ఇవన్నీ ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఎలా పరిష్కరించబడతాయి అనే అంశం;
- కొనసాగుతున్న సంప్రదింపుల కొరకు ఒక ప్రణాళిక మరియు ఇబ్బందుల పరిష్కారం/పౌర నియామకం, స్పష్టమైన అభిప్రాయ వ్యవస్థలతో పాటుగా, ప్రాజెక్ట్ లో భాగంగా అమలుపరచబడాలి (ఫలితాల ఫ్రేంవర్క్ ల్ సూచికలతో సహా);
- ప్రాజెక్ట్ మరియు సంరక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహము.

64. ***విధాన అనుసరణ.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్ విధానాన్ని అనుసరించునట్లుగా నిర్ధారించుకొనుటకు, యాజమాన్యం ఇలా చేస్తుంది:

- బ్యాంక్ విధానం మరియు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ మధ్య ఏవైనా లోపాలను పరిష్కరించడానికి ఎపిసిఆర్డిఎ తో మరియు తగినవిధంగా, తుది ఆర్పిఎఫ్ లో, ఎల్పిఎస్ తో, కలిసి పనిచేయాలి.
- ఎపిసిఆర్డిఎ తో, ఎల్పిఎస్ యొక్క తుది తృతీయపక్ష అంచనా నివేదిక పై మరియు బ్యాంక్ కుగల అదనపు వ్యాఖ్యలపై కూడా ఒక అంగీకారానికి రావడం,

అమలుపరచబడుతుందిమరియు భద్రత మరియు ఇతర ప్రాజెక్ట్ పత్రాలలో తగినవిధంగా చేర్చబడుతుంది;

- ప్రాజెక్ట్ భాధిత భూయజమానుల మరియు భూమిలేని వేతన కూలీల కొరకు జీవనభృత్తి సహకారం జోడించడానికి, దుర్బల సమూహాల నైపుణ్య అప్ గ్రేడింగ్ తో సహా, ఎపిసిఆర్‌డిఎ తో ఒప్పందం చేసుకోవడం.

- ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేసి, తుది ఎస్ఇఎస్ఎం-ఇఎస్ఎంఎఫ్ లోని నిర్దిష్ట వాటాదారుల ఆందోళనలను పరిష్కరిస్తుంది, ఇందులో అభ్యర్ధనదారులు లేవనెత్తిన ఆందోళనలు కూడా తగినవిధంగా ఉంటాయి.

65. *సంప్రదిపులు మరియు సమాచారం.* ప్రతిపాదిత ప్రాజెక్ట్, ఒక పెంపొందించబడిన సంప్రదింపు మరియు వాటాదారుల భాగస్వామిక పద్ధతి నుండి ప్రయోజనం పొందుతుంది. అందుచేత, యాజమాన్యం ఇలా చేస్తుంది.

- ప్రాజెక్ట్ సంరక్షణ పత్రాలపై సంప్రదింపులను విస్తరించడానికి, ఎందుకంటే అవి తుదిరూపు దాల్చబడుచున్నవి కాబట్టి, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ , ఆర్‌పిఎఫ్, సైట్-నిర్దిష్ట ఆర్‌ఎపిలు, సైట్-నిర్దిష్ట ఇఐఎలు మరియు సైట్-నిర్దిష్ట ఇఎస్ ఎంపిలతో సహా విస్తరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో పాటుగా పనిచేయాలి. ఇందులో వివిధరకాలుగా బాధితులైన ప్రజల విభాగాలతో ఫోకస్ గ్రూపు సంప్రదింపులు, అంటే చిన్న మరియు మార్జినల్ స్కేల్ రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు మరియు స్థానభ్రష్ట జనాభా వంటివారు ఉంటారు. ఇందులో, పూర్తి చేయబడిన సురక్షణా పత్రాలను పరిచయం చేయడానికి మరియు చర్చించడానికి ఒక వాటాదారుల వర్క్‌షాప్ కూడా ఉంటుంది, ఇంకా వాటాదారుల ఆందోళనలను వారెలా పరిష్కరిస్తారో మరియు కీలక సంరక్షణా సమస్యలు ఎలా నిర్వహించబడతాయో (ఉదాహరణకు, నష్టపరిహారం మరియు సామాజిక అభివృద్ధి మరియు నైపుణ్యం పెంపొందించుకొను పథకాలు) అనే అంశాలు కూడా ఉంటాయి.

- అభ్యర్ధనదారుల ద్వారా మరియు ఇతర వాటాదారుల ద్వారా భూ స్వాధీనం మరియు ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ యొక్క తుది ముసాయిదాలలోని సంభావ్య పర్యావరణ ప్రభావాలకు సంబంధించి, లేవనెత్తబడిన ఆందోళనలను, తగినవిధంగా పరిష్కరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో పనిచేయాలి;

- సంప్రదింపులు స్వేచ్ఛగా, నిజాయతీగా మరియు అర్ధవంతంగా కొనసాగునట్లు నిర్ధారించుకోవడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయడం.

66. *ఇబ్బందుల పరిష్కారం.* శక్తివంతమైన ఇబ్బందుల ఉపశాంతి వ్యవస్థలు ప్రాజెక్ట్ స్థాయిలవద్ద ఉండాలని, ఇవి ప్రాజెక్ట్ ద్వారా బాధితులైన ప్రజల ఆందోళనలను వినాలని మరియు తగినవిధంగా పరిష్కరించబడాలని యాజమాన్యం గుర్తిస్తోంది. యాజమాన్యం ఇలా చేస్తుంది:

- ప్రాజక్ట్ స్థాయి జిఆర్ఎం ను ఏర్పరచడానికి ఎపిసిఆర్‌డిఎ తో పనిచేయాలి, ఇందులో ప్రాజెక్ట్ కు సంబంధం లేని సభ్యులు ప్రాజెక్ట్ బాధిత ప్రజల ద్వారా పరిగణించబడిన ఫిర్యాదులను పరిష్కరిస్తారు, ఈ సమస్యలు ఇప్పటికే ఉన్న ఇబ్బంది పరిష్కార వ్యవస్థ ద్వారా పరిష్కరించబడకుండా ఉండాలి.

- ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు వినియోగించాల్సిన్న భూమి ప్లాట్ల యజమానులతో పర్యావరణ మరియు సామాజిక అపాయ నిర్వహణ లో పరిష్కారాలు మరియు మెరుగుదలలు అన్వేషించడానికి, బ్యాంక్ సురక్షణ విధానాలకు లోబడి చేయడానికి మాట్లాడాలి.

I. ముగింపు

67. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు ఆర్థిక సహాయం అందించాలా లేదా అని యాజమాన్యం ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత యొక్క తొలిదశలనే ఉందని మరియు అందుచేత బ్యాంక్ విధానాలు మరియు ప్రక్రియల యొక్క గణనీయమైన అప్లికేషన్ ఇంకా చేయబడలేదని యాజమాన్యం గమనించింది. యాజమాన్యం వారు, ఇప్పటివరకు చేయబడిన సిద్ధతా పని కూడా బ్యాంక్ వారి కార్యనిర్వాహక విధానాలు మరియు ప్రక్రియలను పాటించిందని నిర్వహించారు.

68. ***ముందుకు వెళుతూ, యాజమాన్యం వారు ఎపిసిఆర్‌డిఎ తో పనిచేస్తూ, ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు దాని అంశాలు కూడా వర్తించగల బ్యాంక్ విధానాలక్కు కట్టుబడి ఉండడాన్ని కొనసాగించాయి.*** పర్యావరణ మరియు సామాజిక అపాయ నిర్వహణలో పరిష్కారాలు మరియు మెరుగుదలలను అన్వేషించడానికి అభ్యర్థనదారులతో కలిసి పనిచేయడానికి బ్యాంక్ సిద్ధంగా ఉంది, ఇది బ్యాంక్ వారి భద్రతా విధానాలకు లోబడి ఉంటుంది. యాజమాన్యంవారు ఋణగ్రహీత తో ఒక కార్యాచరణ ప్రణాళికను అభివృద్ధి చేసారు, ఇది అభ్యర్థనదారు ఆందోళనలకు ప్రతిస్పందించడానికి చేసారు, ఇందులో పెంపొందించబడిన సంప్రదింపులు మరియు ఇబ్బంది పరిష్కార నిర్వహణ, పెంపొందించబడిన శ్రద్ధ మరియు ఇతర ఉపశాంతి చర్యలు ఉంటాయి.

69. ***యాజమాన్యం వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకెళ్ళాలా లేదా అని నిర్ణయిస్తారు ఇది కేవలం సంభ్యావ్య ప్రాజెక్ట్ అపాయాలు మరియు ప్రభావాల పరిగణనలోనికి తీసుకున్న తరువాత మరియు వాటిని పరిష్కరించడానికి తగిన ఉపశాంతి చర్యలు తీసుకున్న తరువాత మాత్రమే మరియు బ్యాంక్ వారి సంతృప్తి మేరకు వాటిని అభివృద్ధి పరచి, సంప్రదించిన తరువాత మాత్రమే తీసుకోబడతాయి.***

అనుబంధం ౧
క్లెయిమ్స్ మరియు ప్రతిస్పందనలు

సం.	క్లెయిమ్	---
	భూ సేకరణ పథకం భూసేకరణ పథకం నిబంధనల్లు ౧జనవరి ౨౦౧౫ నుండి అమలులోనికి వచ్చాయి మరియు ఈ పథకం ఎపిసిఆర్‌డిఎ ద్వారా నిర్వహించబడుతోంది. ప్రభుత్వంఈ పథకాన్ని స్వచ్ఛందం అని వర్గీకరించినా కూడా, చాలామంది భూ యజమానులు బెదిరించబడ్డారు మరియు వారి భూమిని బలవంతంగా సేకరించడానికి ఆర్థికంగా బెదిరించబడ్డారు. ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి తక్కువ సమయం ఇవ్వడం వంటి ఎత్తులు చేసారు, ఇవి తరువాత,పొడిగించబడ్డాయి; భూ స్వాధీన చట్టం ౨౦౧౩ నిబంధనల క్రింద భూమి పొందడానికి బెదిరింపులు, భూయజమాని భూమి యొక్క మార్కెట్ విలువకంటే చాలా తక్కువ పరిహారం ఇవ్వడం; మరియు ఎల్‌పిఎస్ ను మే ౧, ౨౦౧౫ కు ముందు సంతకంచేసిన రైతులకు మాత్రమే పది సంవత్సరాల ఆన్యుటీ (పేరాగ్రాఫ్ ౮ లో వివరించబడింది) ఇస్తామని బెదిరించడం ఉన్నాయి. ఎల్‌పిఎస్ వ్యక్తిరేకించిన భూయజమాన రైతులను వేధించార్లు మరియు బెదిరించారు. డిసెంబర్ ౨౦౧౪ లో, భూసేకరణను వ్యతిర్లేకించిన చాలామంది గల ఆరు గ్రామాలలో అరటితోటల్లు కాల్చ్చేయబడ్డాయి. అప్పటి నుండి, ఎల్‌పిఎస్ లో పాల్గొనడ్డానికి తిరస్కరించిన భూ యజమానుల పొలాలలో, అగ్నిప్రమాదాలు మరియు పంటల నాశనం యొక్క అదనపు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఈ సంఘటనలలో చాలావరకు అనుబంధం ౬ లో వివరించబడ్డాయి, ఇవి ఎకనమిక్ మరియు పొలిటకల్ వీక్లీ, వాల్యూమ్ ఎల్ నం ౧౭ లో ౨౩ ఏప్రిల్ ౨౦౧౬న, "మేకింగ్ ఆఫ్ అమరావతి – ఎ ల్యాండ్ స్కేప్ ఆఫ్ స్పెక్యులేషన్ మరియు ఇంటిమిడేషన్" అనే శీర్షితో ప్రచురించబడింది. ఇంకా, అమరావతి ప్రాంతంలో భూసేకరణ ప్రారంభమైనప్పటి నుండి భారీ పోలీసు ఉన్నారు, మరియు పోలీసు వారు నివాసితులను విచారణ చేసారు, బాధించారు, వేధించారు, హింసించారు మరియు బెదిరించారు. ౩౦౦౦ కంటే ఎక్కువ భూయజమాన రైతుల్లు విచారించబడ్డారు మరియు ఎల్‌పిఎస్ కోసం సంతకం చేయడానికి బాధించబడ్డారు. భూ యజమానులు తమ భూమిని ఇవ్వకపోతే వారిపై పోలీసు కేసులు ఫైల్ చేయబడతాయని పోలీసులు బెదిరించారు. ఆరు పోలీసు బెటాలియన్స్ పిలిపించబడ్డాయి. వారు గ్రామం నుండి గ్రామానికి ఎకె ౪౭ మరియు మిషిన్ గన్స్ తో వెళ్ళారు. మరిన్ని వివరాల కొరకు అనుబంధం ౬ లోని ఉల్లేఖనాలను చూడండి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు ఎపిసిఆర్‌డిఎ, ఎల్‌పిఎస్ క్రింద పాల్గొనడానికి తిరస్కరించిన భూ యజమానులైన రైతుల ద్వారా ఫైల్ చేయబడిన ఆక్షేపణలకు ప్రతిస్పందించడంలో విఫలమైనాయి. ఎల్‌పిఎస్ పై ఆక్షేపణలను సంక్షిప్తీకరించటకు అనుబంధం ౭ ను చూడండి. కొన్ని ఉపాంత సమూహాలపై ఎల్‌పిఎస్ యొక్క ప్రభావం గురించి ఆందోళనలు లేవనెత్తబడ్డాయి, వీటిలో షెడ్యూల్డ్ కులాలు, దళితులు, వ్యవసాయ	**అభ్యర్థనదారుల బలవంతాన్ని యాజమాన్యం చాలా తీవ్రంగా పరిగణిస్తుంది మరియు ఎలాంటి బలవంతపు రూపాన్ని మాఫీ చేయదని నొక్కి వక్కాణిస్తోంది.** కొన్ని బలవంతపు ఆపాదనలలో ప్రత్యేకంగా పేర్కున్న భూ యజమానులను యాజమాన్యం కలిసింది, వీరికి బ్యాంక్ వారు ఎలాంటి బలవంతం చేయడంకానీ లేదా అలాంటివి జరగబోవని హామీ ఇచ్చారు. ఈ చర్చ తరువాత, ఎల్‌పిఎస్ భూ యజమానుల సంస్థలనుండి ఎల్‌పిఎస్ కు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు వారి మద్దతు వ్యక్తీకరిస్తూ తెలిపిన లేఖలను బ్యాంక్ అందుకుంది (అనుబంధం ౨ ను చూడండి). బలవంతపు ఆపాదనలు ఆగస్టు ౨౧, ౨౦౧౬ న సుప్రీం కోర్టు ద్వారా కొట్టివేయబడ్డాయని యాజమాన్యం గమనించింది (సుప్రీం కోర్టు నిర్ణయం యొక్క నకలు కొరకు అనుబంధం ౩ చూడండి). అమరావతి నగరంలో మరిన్ని అవకాశాల కొరకు ప్రాంతంలోని గ్రామాలను చాలా సార్లు సందర్శించి, బాధిత ప్రజలను సంప్రదించి, బలవంతపు ఆపాదనల గురించిన మరింత సమాచారం సేకరించింది. ఈ సమస్య సంబంధంగా అదనపు సమాచారం అందుకోవడానికి స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులను చేయడాన్కి ఒక స్వంతంత్ర పక్షాన్ని నియమించు ప్రకియలో యాజమాన్యం ఉంది. యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలు చేయు ఏజెన్సీతో మరియు సంఘాలతో కలిసి పనిచేసి, ఒక స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను చేపడుతుంది. యాజమాన్యం వారు ప్రభుత్వ అధికారులను సంప్రదించి తన ఆందోళనలను తెలిపింది. యాజమాన్యం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో తమ చర్చలను కొనసాగించి, వాటాదారుల నియామకం బలవంతరహితంగా ఉండడానికి ముందస్తు చర్యలను తీసుకునే అంశం, ఒక ప్రాజెక్ట్ కొరకు బ్యాంక్ మద్దతు కొరకు ఒక ముందస్తు ఆవశ్యకతగా ఉంటుందని మరియు యాజమాన్యం, వాటాదారుల భాగస్వామ్యం ప్రాజెక్ట్ డిజైన్ లో తీసుకోవాలని నొక్కివక్కాణిస్తోంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు బ్యాంక్ బృందం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేసి, ఈ వాటాదారుల నియామకానికి వీలు కల్పించడానికి తగిన్న చర్యలు తీసుకోవడానికి, ఒక పౌర సలహా కమిటీ తో సహా, మరియు సిద్ధత మరియు అమలు చేయు సమయంలో ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ ఎం తో సహా, ప్రాజెక్ట్ బాధిత ప్రజల ఆందోళనలను పరిష్కరిస్తుంది. బ్యాంక్ వారు, సంఘాల ద్వారా విశ్వసించబడిన స్థానిక సంస్థలతో లేదా స్వతంత్ర తృతీయపక్షంతో కూడా కలిసి పనిచేసి వాటాదారుల అభిప్రాయాలను సేకరించి, ఏదైనా బలవంతాన్ని గుర్తిస్తుంది. **ఎల్‌పిఎస్ లోని భాగస్వామ్యం అనేది భూ యజమానులు ఎంచుకోగల భూ స్వాధీనం కొరకు గల మూడు ఎంపికలలో ఒకటి.** భూమి స్వాధీనం చేసుకున్న భూయజమానులకు ఈ ఎంపిక ఉంటుంది: (౧) ఎల్‌పిఎస్ లో పాల్గొనడం; లేదా (౨) ఎల్‌పిఎస్ లో పాల్గొనడాన్ని తిరస్కరించడం మరియు వ్యక్తిగత సెటిల్మెంట్స్

	కూలీలు మరియు భూమిలేని కుటుంబాలు ఉన్నాయి. మరిన్ని వివరాలక అనుబంధం ౧౦ ను చూడండి. చాలామంది భూ యజమానులైన రైతులు ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి సమ్మతి ఇవ్వలేదు మరియు వీరిలో కొంత మంది యజమానులు రైతులు, అభ్యర్థనదారుడు #3తో పాటుగా, ఇప్పుడు వారి భూమి, భూ స్వాధీన చట్టం క్రింద స్వాధీన పరచుకోబడుతుందని తెలుపబడ్డారు. ఈ భూ యజమానులైన రైతులు హై కోర్టుల్లో బహుళ కేసులను ఫైల్ చేసారు. ప్రిల్ ౨౦౧౭లో, హైకోర్టు అభ్యర్థనదార్లు #3 యొక్క గ్రామంల భూ స్వాధీనంపై స్టే విధించింది, మరియు హైకోర్టు ఎల్ ఎ చట్టం క్రింద భూమి స్వాధీనం చేసుకోబడలేదనని భూమిని మార్క్ చేయుటకు తన ప్రయత్నాలను మానుకోమని అధికారులకు నిర్దేశించింది. కొనసాగుతున్న కేసులపై మరిన్ని వివరాల కొరకు అనుబంధం ౨ ను చూడండి.	సంప్రదించడం; లేదా సంప్రదింపులు విఫలమైతే, (3) వీటిని అనుసరించడం ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧3 ద్వారా నిర్దేశించబడిన భూ స్వాధీనం కొరకు ప్రక్రియలు. యాజమాన్యం వారికి ఇలా తెలుపబడింది,భూ యజమానులు వారి పరిహార ఎంపికల పై అవగాహనపూర్వక నిర్ణయం తీసుకోవడానికి వీలుగా, ఒక విస్తృత సమాచార మరియు సంప్రదింపుల ప్రచారం ఎపిసిఆర్‌డిఎ ద్వారా నిర్వహించబడింది. దీనివలన 30,౦౦౦కంటే ఎక్కువ మంది భూ యజమానులు ఎల్‌పిఎస్ లో చేరారు, మరియు దాదాపుగా ౪,౦౦౦ భూ యజమానులు చేరకూడదనుకున్నారు. ఎల్‌పిఎస్ యొక్క ఇచ్చిక స్వభావాన్ని ఇది ధృవీకరిస్తుంది. భూ సేకరణ మరియు ప్లాట్ కేటాయింపుల ప్రక్రియ, ఇతరముల తో పాటుగా, ఎపిసిఆర్‌డిఎ వెబ్ సైట్ లో వెల్లడించబడుతుంది(https:/crda.ap.gov.in). **మాస్టర్ ప్లాన్ పై సంప్రదింపులు**. ఎపిసిఆర్‌డిఎ, ముసాయిదా మాస్టర్ ప్లాన్ పై బ్యాంక్ నియామకం ముందు బహుళ రౌండ్ల సంప్రదింపులు నిర్వహించింది. జనవరి ౨౦౧౬ ల ౨౪ గ్రామాలన్నింటిలోన ౧౦౦ సంప్రదింపులకు పైగా వ్యాపించాయి. ౪,౦౦౦ కంటే ఎక్కువ వ్యక్తిగత సంప్రదింపుల వ్యాఖ్యలు అందుకోబడతాయి. ఈ సంప్రదింపులు ఎపిసిఆర్‌డిఎ ద్వారా తన వెబ్ సైట్ లో ప్రచురించబడతాయి. వాటాదారుల వ్యాఖ్యలు, ప్లాట్ సైజులకు, కేటాయించబడిన భూములకు, గ్రామాల సరిహద్దులకు, ఆస్తి వేల్యుయేషన్ ప్రక్రియకు, బహుళ గ్రామాలలోని ఏకైక యజమానులు స్వంతంగా కలిగిన భూములకు సంబంధించిన సమస్యలు (జరీబు), ఎఫ్ ఎస్ ఐ మరియు సెట్-బ్యాక్ నియంత్రణలు, గ్రామాల చిత్రపటాలు, గ్రామీణ ప్రాంతాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధాన మార్పులు, మరింత దుర్బలురకు ప్రయోజనాలు, ఎల్‌పిఎస్ లేఅవుట్స్ డిజైన్, జోనింగ్ నియంత్రణలు, విద్యా మరియు ఆరోగ్య ప్రయోజనాలు మొదలైనవాటికి సూచించబడింది. ఎపిసిఆర్‌డిఎ నుండి సభ్యులున్న ఒక సాంకేతిక కమిటీ మరియు ఎపి ప్రభుత్వం యొక్క టౌన్ మరియు దేశ ప్లానింగ్ విభాగం, సంప్రదింపుల ఫలితాన్ని సమీక్షించుటకు మరియు వ్యక్తిగత సమర్పణలు మరియు సిఫారసులు చేయడానికి ఏర్పాటు చేయబడింది. గ్రామాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధానంలో సవరింపులకు సంబంధించిన కీలక సిఫారసులు, గ్రామ సరిహద్దుల వికేంద్రీకరణ, భూమి వినియోగం మరియు జోనింగ్ నియమాలు, తిరిగి ఇవ్వద్దగిన ప్లాటు సైజుల సూత్రీకరణ మరియు లే అవుట్స్ లో వాటి స్థానం, మరియు జరీబు భూ యజమానులకు ప్లాట్ల కేటాయింపు. **ఎల్‌పిఎస్ యొక్క వికల్ప స్వభావం**. పాల్గొనే భూ యజమానులు పైన తెలిపిన విధంగా అనేక సంప్రదింపుల తరువాత అవగాహనపూర్వక సమ్మతి ప్రక్రియ తరువాత ఎల్‌పిఎస్ లో చేరారు. ఎల్‌పిఎస్ ప్రక్రియ సమయంలో కనీసం ఆరు సందర్భాలలో ఒక్కొక్క భూ యజమాని ద్వారా ధృవీకరించబడిన సమ్మతి.[౧] యాజమాన్యం వారికి ఎపిసిఆర్‌డిఎ వారు, ఇలా సూచించారు, ఎల్‌పిఎస్ లో చేరిన భూ యజమానులు వారి లిఖిత పూర్వక సమ్మతి ఇచ్చారు మరియు భూ సేకరణలో పాల్గొనడం కొరకు అమలు చేయగల ఒప్పందాలలో సంతకం చేసారు

౧ భూ యజమానుల నుండి సమ్మతి ఈ సమయంలో అవసరమవుతుంది: (౧)ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి సమ్మతినివ్వడం; (౨) అభివృద్ధి ఒప్పందంలో సంతకం చేయడం; (3) అభివద్ధి ఒప్పందం యొక్క రిజిస్ట్రేషన్; (౪) వాపసు ఇవ్వబడిన ప్లాట్ కేటాయింపు సర్టిఫికేట్; (౫) అమలు చేయు ఏజెన్సీ పేరుపై భూ రిజిస్ట్రేషన్; మరియు (౬) తిరిగి ఇవ్వబడు ప్లాటు రైతు పేరుపై రిజిస్ట్రేషన్.

సం.	క్లెయిమ్	---
		అలాంటి ఒప్పందాల ప్రొవిజన్స్ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కోర్టులను గౌరవించలేదు. **ఎల్‌పిఎస్ లో పాల్గనడం.** ఎల్‌పిఎస్ ను ఎపిసిఆర్‌డిఎ చట్టం ౨౦౧౪ యొక్క ఆమోదం తరువాత ఆవిష్కరించబడింది, ఇందులో తన మంజూరు చేయబడిన భూ నిర్వహణ విధానాలలో ఒకటైన భూ సేకరణ చేర్చబడింది. ఈరోజుకు, అమరావతి నగర అభివృద్ధి కొరకు అవసరమైన సుమారుగా ౮౬ శాతం భూమి, భూసేకరణ పద్ధతిలో సేకరించబడింది. ఎపి ప్రభుత్వం ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ యొక్క ప్రొవిజన్స్ ప్రకారం ప్రస్తుతం మిగిలిన భూమి కొరకు భూ స్వాధీన ప్రక్రియలు ప్రారంభించింది, ఎల్‌పిఎస్ లో చేరడానికి ఆసక్తిగా ఉన్న భూ యజమానులు, ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద పరిహారం అందించే లోగా ఎప్పుడైనా చేరవచ్చు. **ఎల్‌పిఎస్ క్రింద పరిహారం.** ఎల్‌పిఎస్ క్రింద పరిహార ప్యాకేజీల కీలక అంశాలలో ఇవి ఉంటాయి: (౧) *నగర భూమి యొక్క తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు* అమరావతి నగర పరిధిలోపల గలవి; (౨) *ఆన్యుటీ చెల్లింపులు* భూ యజమానుల కొరకు, ఎపి ప్రభుత్వం వీటిని మే ౨౦౧౫ నుండి జారీచేస్తుందని చెప్పింది, మరియు ఇవి ౧౦ సంవత్సరాల కాలం వరకు కొనసాగుతాయి; భూమిలేని వ్యవసాయ వేతనకూలీల జీవన భృతి ఎల్‌పిఎస్ ద్వారా ప్రభావితమైనది *వీరికి నెలసరి ఫించను* పది సంవత్సరాల వరకు అందుతుంది; మరియు; (౩) *ఇతర ప్రయోజనాలలో*, వ్యవసాయ ఋణాల మాఫీ, స్వయం ఉపాధి కొరకు వడ్డీరహిత ఋణాలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కొరకు ప్రాప్యత, మరియు ఉపాధి హామీ పథకంక్రింద ఉపాధికి ప్రాప్యత, ఉచిత విద్య మరియు వైద్య సదుపాయాల్లకు ప్రాప్యత ఉంటాయి. ఎల్‌పిఎస్ లో చేరిన భూ యజమానులకు పరిహార ప్యాకేజీలకు స్వతంత్ర ప్యాప్యత ఉంటుంది. **ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద పరిహారం.** ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ అనేక ప్రొవిజన్స్ మూలకంగా ఇదివరకటి నిబంధనల పై భూ వేల్యుయేషన్ ను మెరుగుపరిచింది. (౧) రెండు భూముల విలువలలో ఎక్కువ విలువను పరిగణించడానికి అనుమతిస్తూ అంటే ఆస్తుల రిజిస్ట్రేషన్స్ కొరకు ఉపయోగించబడు ప్రభుత్వ మార్గనిర్దేశకాలలోని భూమి ధరల కొరకు సూచిత రేటు, లేదా గత మూడు సంవత్సరాల కాలంలో గల విలువ ద్వారా రిజిస్టర్ చేయబడిన విక్రయ లావాదేవీల యొక్క టాప్ ౫౦ శాతం; (౨)ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణప్రాంతాలలో తుది పరిహారం ఇలా లెక్కించబడిన విలువకు ౨.౫ రెట్లుగా ఉంటుంది,౨(౧) పైన; మరియు (౩) జీవనభృతి ప్రభావాల నష్టాన్ని ఉపశమించుటకు పరిహారాన్ని అందించుటకు నిర్మాణాల కొరకు నష్టపరిహారంతో పాటుగా ఒక ఆన్యుటీ లేదా ఏకమొత్తం ఏర్పరచబడింది. **బలవంతం గురించిన ఆపాదనలు.** పైన చూడండి. **ఇబ్బందులు.** ఎపిసిఆర్‌డిఎ వారు భూయజమానుల ఆందోళనలను పరిష్కరించడానికి వారంవారం ఇబ్బందుల పరిష్కార సమావేశాలు నిర్వహిస్తారు. ఎల్‌పిఎస్ కు సంబంధించిన ప్రతిస్పందన మరియు అమరావతి నగర అభివృద్ధి యొక్క ఇతర అంశాలు. ఇంకా, జిలా కార్యనిర్వాహక విభాగం వారు గ్రామ నిర్దిష్ట ఎస్ఐఎల్ లపై సంప్రదింపులను మరియు వినడాలను, ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద భూ స్వాధీన ప్రక్రియలో ఒక భాగంగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి ౨౦౧౬ లో నాలుగు గ్రామాలల నిర్వహించబడిన

		సంప్రదింపులలో భాగంగా, బ్యాంక్ బృందం, ఎల్‌పిఎస్ లో చేరని భూ యజమానులతో సమావేశం నిర్వహించింది. కొంతమంది భూ యజమానులు, ఎల్‌పిఎస్ లో చేరకపోవడానికి గల కారణాలను, వారి తడి, బహుళ పంటల భూములు (జరీబు) లకు పొడి నేలలకంటే చాలా ఎక్కువ దిగుబడి ఉంటుందని మరియు తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, తమ వాస్తవ భూమికి సమాన విలువను కలిగి లేవనే దృష్టికోణాన్ని కలిగి ఉన్నారు. ఈ భూయజమానులు, ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద ఈ క్రింది ప్రొవిజన్స్ ను ఎంచుకోవచ్చు. **దుర్బల జనాభాలపై ఎల్‌పిఎస్ యొక్క ప్రభావం.** మహిళా నాయకత్వ గృహాలు, దివ్యాంగులు, షెడ్యూల్డ్ కులం/షెడ్యూల్డ్ తెగలు, వ్యవసాయ కూలీలు మొదలగు మార్జినలైజ్డ్ సమూహాల కొరకు, అదనపు తోడ్పాటు చర్యలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో భాగంగా రూపొందించబడతాయి; ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద వారి భూములను ఉపయోగించుకున్న వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించబడుతుంది. ఎల్‌పిఎస్ క్రింద గల ప్రామాణిక లాభాలన్నీ కూడా, వారికి అందుబాటులో ఉంటాయి, వారు చిన్న భూ యజమానులైనా (అంటే ఇవ్వదగిన ప్లాట్లు, ఆన్యుటీలు మొదలైనవి) లేదా భూమిలేని కూలీలైనా (నైపుణ్య శిక్షణ, ఆన్యుటీలు మొదలైనవి) అందుబాటులో ఉంటాయి. **ఈ ఆపాదనల వలన భూ స్వాధీన ప్రక్రియకు, కోర్టు స్టే ఆర్డర్ ఇవ్వవచ్చు.** ఎల్‌ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, భూ యజమానులకు స్థానిక న్యాయవవస్థ మరియు వివిధ భూ పార్సల్స్ కు సంబంధించిన కోర్టు కేసులు మరియు స్వాధీన ప్రక్రియ జరుగుచున్నప్పుడు న్యాయ ప్రక్రియ యొక్క వివిధ దశలవద్ద సంపూర్ణంగా తెలపబడి ఉంటుంది.[3] యాజమాన్యం వారికి ఏ కోర్టు కేసులలోనూ స్థానం లేదు.

[౨] ఎల్‌ఎఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩, ౧౦౦ శాతం పరిహారంతో ౧ నుండి ౨ రెట్ల మధ్యలో గ్రామీణ ప్రాంతాల కొరకు నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించడానికి వీలుకల్పిస్తుంది. ఎపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు ౧.౨౫ రెట్లగా మరియు నష్టపరిహారానికి ౧౦౦ శాతం పరిహారాన్ని జోడిస్తుంది మరియు ఇది మార్కెట్ విలువకు ౨.౫ రెట్లుగా ఉంటుంది.

సం.	క్లెయిమ్	---
2	రాజధాని నగర ప్రాంతంలోని ౯౦ శాతం భూ యజమానులైన రైతులు ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి వారి ఉద్దేశాన్ని తెలపడానికి చట్టపరమైన పత్రాలలో సంతకం చేసారు. అయినా, కేవలం పది మంది భూయజమానులు, మాత్రమే రాష్ట్రానికి వారి భూమి హక్కులను (హక్కు ఒప్పందాలు) బదిలీ చేయడానికి కావలసిన చట్టపరమైన దశలు పూర్తి చేసారు. ఇతర భూయజమానులు ఆ దశలనుఇంకా పూర్తి చేయలేదు మరియు అలా చేయాలని అనుకోలేదు ఎందుకంటే వారి అభివృద్ధి పరచబడిన ప్లాట్ల యొక్క ప్రాంతం గురించి చట్టపరమైన హామీలు లేకపోవడం మరియు ఒక్కొక్క "అభివృద్ధి చెందబడిన" ప్లాటుల మౌలిక సదుపాయాలు లేకపోవడం. ఇంకా, చాలామంది భూ యజమానులైన రైతులు, రిజిస్ట్రేషన్ పత్రాలలో అభివృద్ధి చెందిన ప్లాట్ల కొరకు ఎలాంటి మార్కెట్ విలువ నిర్దేశించబడలేదని ఆందోళనగా ఉన్నారు. రిజిస్ట్రేషన్ విలువ లేని భూ రిజిస్ట్రేషన్ పత్రం యొక్క నమూనా నకలు కొరకు, అనుబంధం ౨౨ ను చూడండి, ఇది హక్కు బదిలీ కొరకు భారతీయ స్టాంప్స్ చట్టం ౧౮౯౯ ప్రకారం చట్టవ్యతిరేకమైనది.	**వాస్తవ భూముల అభివద్ధి నుండి మరియు దానిని నగర భూమిగా మార్చుట నుండి భూయజమానులు, ఎల్‌పిఎస్ భాగస్వామ్యులకు అందించు అదనపు లాభాలతో సహా లబ్ధి పొందుతారు.** **ఎల్‌పిఎస్ ప్రక్రియలు మరియు ప్రస్తుత స్థితి.** రిజిస్ట్రేషన్ మూడు దశలలో నిర్వహించబడింది: మొదటిది, భూ యజమానుల ద్వారా సమర్పించబడిన భూ హక్కులు ఎపిసిఆర్‌డిఎ పేరుపై రిజిస్టర్ చేయబడ్డాయి; రెండవది, తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కొరకు ఒక్కొక్క భూ యజమానికి ఒక ప్రొవిజినల్ సర్టిఫికేట్ జారీ చేయబడింది; మరియు మూడవది, తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, భూయజమానుల పేర్లపై రిజిస్టర్ చేయబడ్డాయి. ఎపిసిఆర్‌డిఎ వారు తిరిగి ఇవ్వబడు భూమి కేటాయింపును దాదాపుగా పూర్తి చేసారు: ఇప్పటి వరకు సుమారు ౬౮౦౦౦ తిరిగి ఇవ్వదగ్గిన ప్లాట్లను, ౨౪ గ్రామాలలోని ౨౨ జిల్లాలలో గల ౨3000 కంటే ఎక్కువ ఎల్‌పిఎస్ భూ యజమానులకు కేటాయించబడ్డాయి, వారు వారి ప్రొవిజినల్ సర్టిఫికేట్లను అందుకున్నారు. తదుపరి దశలో, ఎల్‌పిఎస్ వాపసు ఇవ్వబడిన భూముల యజమానులు వారి ప్లాట్లను రిజిస్టర్ చేసుకొనుట ఎపిసిఆర్‌డిఎ వారు వాపసు ఇవ్వబడ్డిన ప్లాట్లను రిజిస్టర్ ప్రక్రియను మార్చి ౨౦౧౮లో ప్రారంభించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. **వాపసు ఇవ్వదగిన ప్లాట్ల ప్రాంతంపై మరియు మౌలిక సదుపాయాలపై హామీ ఇస్తుంది.** వాపసు ఇవ్వదగిన ప్లాట్ల కొరకు ప్రొవిజనల్ సర్టిఫికేట్ల జారీ (౨౪ గ్రామాలనుండి ౨౨గ్రామాలలో పూర్తి చేయబడింది), అనేది ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, ఎందుకంటే, భూయజమానులు వారి వాపసు ఇవ్వదగిన ప్లాట్ల వాస్తవ ప్రదేశాన్ని తెలుసుకోగలరు మరియు వాటికి మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యవేక్షించగలరు. **రిజిస్ట్రేషన్ పత్రాల అంశాలు.** రిజిస్ట్రేషన్ పత్రంలో భూమి విలువల సూచించబడలేదు ఎందుకంటే ఎలాంటి విక్రయ లావాదేవీలు లేవు కాబట్టి.

3 జరీబు భూములు గణనీయంగా ఉన్న రెండు గ్రామాలలో ఒకటైన పెనుమాకలో, భూస్వాధీనాన్ని ఆక్షేపిస్తూ ప్రజలు కోర్టులో ఒక కేసును వేసారని యాజమాన్యానికి తెలుసు.

సం.	క్లెయిమ్	---
3	పాల్గొనేవారికి, ఎల్‌పిఎస్ వాగ్దానం చేసిన అదనపు లాభాలలో చాలావరకు, అంటే, ఉపాధి శిక్షణ మరియు వేతన ఉపాధి వంటివి ఇంకా అమలుపరచబడలేదు. ఇంకా, ఎల్‌పిఎస్ ౫శాతం సేకరించబడిన భూమిని కేటాయించాలని వాగ్దానం చేసినప్పటికినీ, కేవలం ౧,౬౮౦.౯ ఎకరాలు మాత్రమే, “బలహీన వర్గాల గృహాల” కొరకు, ముసాయిదా వివరణ మాస్టర్ ప్లాన్ లో కేటాయించబడింది (అంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి).	**ఎల్‌పిఎస్ భాగస్వాముల కొరకు అదనపు లాభాలు అమలుపరచబడుతున్నాయి.** ఎపిసిఆర్‌డిఎ ప్రకారం, పాల్గొనే భూ యజమానులు, అభివృద్ధి ఒప్పందాలను సంతకం చేసి, నమోదు చేసుకున్నవారు, ఆన్యుటీ చెల్లపులను, వారి ఎల్‌పిఎస్ లాభాల ప్యాకేజిలో భాగంగా మే ౨౦౧౫ నుండి అందుకుంటున్నారు.[4] అదనంగా, బాధిత వ్యవసాయ వేతన కూలీలు మరియు కౌలుదారులు కూడా అప్పటినుండి నెలసరి ఫించనులను అందుకుంటున్నారు. ఒక నైపుణ్య అభివృద్ధి సంస్థ జూలై ౨౦౧౬ లో ఏర్పాటు చేయబడింది మరియు ఇప్పటివరకు ౫౦౦ మందికి శిక్షణ ఇచ్చింది; ౯ ఉద్యోగ మేళాల ద్వారా ౧,౦౦౦ కంటే ఎక్కువమందికి ఉపాధి కొరకు సహాయం అందింది; ౧౯౦౦౦ కంటే ఎక్కువమందికి ఋణ మాఫీ లభించింది; ఇప్పటి వరకు, ౧౬౦౦౦ కంటే ఎక్కువ జాబ్ కార్డ్స్ జారీచేయబడ్డాయి; మరియు విద్యా, ఆరోగ్య పథకాలు ప్రారంభించబడ్డాయి. **భరించగల గృహాలు**. అమరావతి మాస్టర్ ప్లాన్ సిద్ధంచేయడంలో యాజమాన్యం పాల్గొనలేదు: మాస్టర్ ప్లాన్ ల భాగంగా భరించగల గృహాల ఏర్పాటు అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా క్రియాశీలకంగా తోడ్పడం లేదు. అయినా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అంశం 3, ప్రాధాన్యతా నగర విధానాల నిర్వహణ మరియు అమలుపరచడం కొరకు, భరించగల గృహంతో పాటుగా, నగర ఏజెన్సీలకు సాంకేతిక సహాయాన్ని అందిస్తాయి. అందుచేత, ఇది అవసరాలను పరిష్కరిస్తుంది కాబట్టి బ్యాంక్ వారికి నగరానికి తోడ్పడానికి ఒక అవకాశం ఉంది.

---

౪ ఎల్‌పిఎస్ లో చేరిన వారికి గల లాభాలలో ఇవి ఉంటాయి: (౧) వాపసు ఇవ్వదగిన ప్లాట్; (౨) ఋణమాఫీ: ఏకకాలిక వ్యవసాయ ఋణ మాఫీ ౧,౫౦,౦౦౦ వరకు; (3) స్వయం ఉపాధి కోసం ఋణాలు: వడ్డీరహిత ఋణాలు అన్ని పేదకుటుంబాలకు ౨౫,౦౦,౦౦౦ వరకు లభిస్తాయి (వార్షిక ఆదాయం గ్రామీణ మరియు నగర ప్రాంతాలలో వరుసగా రూ ౬౫౦౦౦ మరియు ౭౫౦౦ కంటే తక్కువ) ఇవి స్వయం-ఉపాధి సంస్థలను ఏర్పాటు చేయుటకోసం; (౪) విద్య మరియు ఆరోగ్యం: ౮ డిసెంబర్, ౨౦౧౪ వరకు ముఖ్యపట్టణ ప్రాంతంలో నివసించే వారందరికీ ఉచిత విద్య మరియు ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయి; (౫) ౬౫ మరియు అంతకంటే ఎక్కువ వయస్సున్న ముసలివారి సంరక్షణ కొరకు వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయబడతాయి; (౬) రాయితీ ఇవ్వబడిన క్యాంటీన్లు: ఆహారాన్ని రాయితీ ధరలలో అందించడానికి; (౭) వేతన ఉపాధి: ఎల్‌పిఎస్ క్రింద భూయజమానులను తీసుకురావడానికి గల సంభావ్యతల్లను సామాజిక అభివృద్ధి ఏజెన్సీ అన్వేషిస్తోంది, ఇది సంవత్సరానికి ౧౦౦ పనిరోజులుగా కాకుండా, సంవత్సరంలోని 3౬౫ రోజులు కూడా ఎంజిఎన్ ఆర్ ఇజిఎ క్రింద, ఒక్కొక్క కుటుంబానికి ఉంటాయి; మరియు (౮) మునుపటి భూ యజమానుల నైపుణ్యాలను పెంపొందించడానికి స్టైపెండ్ తో కూడిన శిక్షణను అందించడానికి నైపుణ్య అభివృద్ధి సంస్థల ఏర్పాటు.

భారతదేశం

సం.	క్లెయిమ్	---
		మాస్టర్ ప్లాన్ ప్రకారంగా గృహాల కొరకు, ప్రత్యేకంగా కట్టుకోదగిన గృహాలకొరకు, భూమి కేటాయించడానికి.
4	[...] పిఐడి/ఐఎస్ డిఎస్ ఇలా చెబుతోంది ఓపి/బిపి ౪.౧౨ అనేది ఎ ఎస్ సిసిడిపి కొరకు వినియోగించు భూములకంతా వర్తిస్తుంది, ఇందుల భూ సేకరణ పథకంక్రింద ఇదివరకే పొందిన భూమికూడా ఉంటుంది. ఎందుకంటే ఎల్‌పిఎస్ అనేది "గణనీయంగా పూర్తి చేయబడింది," ఎల్‌పిఎస్ పథకం యొక్క స్వతంత్ర అమలుపరచు అంచనాఅనేది ఇప్పటివరకు తన అమలు పరచు ఫలితాలను అంచనావేయడానికో మరియు ఎల్‌పిఎస్ లో పాల్గొన్నవారి ప్రతిస్పందనలను వినడానికి మరియు ఉప ప్రాజెక్టుల కొరకు వర్తించబడునట్లుగా మిగిలిన అమలుపరచు అవధి సమయంల తన అమలుపరచు ప్రక్రియను బలోపేతం చేసుకోవడానికి తగిన శ్రద్ధ వహిస్తుం.	**ఎల్‌పిఎస్ యొక్క ఒక స్వతంత్ర తృతీయపక్ష అంచనా ముసాయిదా చేయబడింది మరియు ప్రస్తుతం యాజమాన్యం ద్వారా సమీక్ష చేయ్యబడుచూ ఉంది. ప్రాజక్ట్ డిజైన్ మరియు పత్రికరణ ల తగిన అన్వేషనలను సమగ్రపరచడంపై యాజమాన్యం వారు ఎపిసిఆర్‌డిఎ తో తగ్గినవిధంగా పనిచేస్తారు.** **ఎల్‌పిఎస్ యొక్క తృతీయ-పక్ష అంచనా.** ఎపిసిఆర్‌డిఎ, అమలుపరచు సమయంలో పరిష్కరించబడాల్సిన ఏవైనా లోపాలను గుర్తించడానికి ఎల్‌పిఎస్ యొక్క తృతీయ పక్ష అంచనాను నిర్దేశించింది. యాజమాన్యం ఒక ముసాయిదా అంచనాను అందుకుంది మరియు ఎపిసిఆర్‌డిఎ కు తన వ్యాఖ్యలను అందిస్తుంది. అంచనాలో ౧౨౫ యాదృచ్ఛికృత ఎంపిక చేయబదిన గృహాలలో ఒక గృహసంబంధిత సర్వే నిర్వహించబడింది, ఇది మార్జినల్ మరియు పెద్ద రైతుల మరియు బహుళ పంటల భూ యజమానుల వంటి విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది; మరియు వివిధ రకాల వాటాదారులతో సమూహ చర్చలపై దృష్టిసారిస్తుంది. ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్టు అమలు పరచబడు ప్రాంతంలోని పది గ్రామాలలోని వాటాదారులు క్కూడా ఉన్నారు. ఈ ముసాయిదా నివేదికలో కీలక అన్వేషణలు ఇలా ఉన్నాయి: (౧) ఎల్‌పిఎస్ కోసం విస్తృత సంప్రదింపులు నిర్వహించబడ్డాయి మరియు ఇబ్బందుల పరిష్కార వ్యవస్థలు వాటి స్థానంలో ఉన్నాయి; (౨) ఎల్‌పిఎస్ అనేది ఐచ్ఛికం మరియు భూయజమానులకు తిరిగి ఇవ్వబడే భూముల వాస్తవ భూములకంటే ఎక్కువ విలువైనవని మరియు వారు కోల్పోయిన ఆస్తులకు తగినంతగా పరిహారం ఇవ్వబడిందని నమ్మి ఇందులో చేరడానికి వారు సమ్మతించారు; (3) ఎల్‌పిఎస్ భూ యజమానులు సమ్మతించిన ప్రయోజనాలను అందుకుంటున్నారు (ఆన్యుటీలు, వాపసు ఇవ్వబడు ప్లాట్లు, సామాజిక అభివృద్ధి పథకాలకు ప్రాప్యత మొదలగునవి); (౪) విస్తృత సంప్రదింపుల తరువాత ఎల్‌పిఎస్ భూ యజమానులకు వాపసు ఇవ్వబడు ప్లాట్ల యొక్క పారదర్శక కేటాయింపు, ఈ ప్రక్రియలో ప్రజలకు విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంపొందించింది. (౫) ఈ వివిధ రకాల ఏజెన్సీలలో సమర్థవంతమైన సహకార వ్యవస్థలు గమనించబడ్డాయి; (౬) వ్యవసాయ కూలీలపై ప్రతికూల ప్రభావాలు, ప్రత్యేకంగా జీవనభృతి ప్రభావాలకు సంబంధించినవి, మరింత సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది; మరియు (౭) ఎల్‌పిఎస్ లబ్దిదారులను వివిధరకాల పౌర పనులు, ప్రత్యేకంగా తిరిగి ఇవ్వబడు ప్లాట్లకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధిచిన పనులలో భాగస్వామ్యం చేయడానికి కొన్ని అవకాశాలున్నాయి. నివేదిక పూర్తి అయిన తరువాత, తుది ఆర్‌పిఎఫ్ మరియు ఆఫ్-సైటు నిర్దిష్ట ఆర్ ఎ పిల లో

		భాగంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన నివేదికలో లేవనెత్తబడిన సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయు చర్యలను గుర్తించడానికి, యాజమాన్యం, ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేస్తుంది.
5	సమాచారం మరియు సంప్రదింపులకు తగినంత ప్రాప్యత నిరంతరంగా లేకపోవుట వలన మరియు బెదిరింపులు మరియు వేధింపుల కారణంగా **మానసిక హాని** : భూసేకరణ ప్రక్రియల బలవంతం మరియు బెదిరింపు, సమాచారం మరియు సంప్రదింపుల్లకు తగినంత ప్రాప్యత లేకపోవడంతో సహా, అభ్యర్ధన దారులకు మానసిక ఒత్తిడి కలిగించాయి. ఇంకా బెదిరింపు వాతావరణం కూడా మానసిక ఒత్తిడికి కారణమయ్యాయి ప్రతిపాదిత ఎ ఎస్ సిసిడిపి కొరకు " వర్క్‌షాప్" సంపదింపులు, మరియు వ్యక్తులు ప్రపంచ బ్యాంకుకు నివేదించవలసిన సంఘటనల వలన, అభ్యర్ధనదారులు మరియు వారి కుటుంబ సభ్యుల వద్దకు ప్రపంచ బ్యాంకుకు వెళ్ళడం కూడా, అభ్యర్ధనదారులకు మానసిక ఒత్తిడిని కలిగించాయి. అభ్యర్ధనదారులు, ఈ హాని ఎ ఎస్ సిసిడిపి ప్రాజెక్ట్ క్రింద నిరంతరంగా కలుగుతుందని భయపడుతున్నారు.	**ఎపిసిఆర్డిఎ వారు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన ఎల్ పిఎస్ పై మరియు ముసాయిదా భద్రతా పత్రాలపై సంప్రదింపులను నిర్వహించారు. ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ తో సహా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ భద్రతా పత్రాలపై, సంప్రరదింపులను విస్తరించడానికి యాజమాన్యం కట్టుబడి ఉంది. ఎల్ పిఎస్ కు సంబంధించిన సమాచారం మరియు సంప్రదింపులకు ప్రాప్యత.** అమరావతి నగర అభివృద్ధి యొక్క అనేక అంశాలపై సంపూర్ణంగా విస్తృతంగా సంప్రదించిందని మరియు అలాగే కొనసాగిస్తుందని ఎపిసిఆర్డిఎ ద్వారా యాజమాన్యాన్ని సలహా ఇవ్వబడింది. ఎపిసిఆర్డిఎ వారం వారం ఇబ్బంది పరిష్కార సమావేశాలను కూడా నిర్వహిస్తుంది. మరిన్ని వివరాలకు అంశం ౧ని చూడండి. సంప్రదింపులు స్వేచ్ఛగా, నిజాయతీగా మరియ అర్థవంతంగా కొనసాగునట్లుగా యాజమాన్యం వారు ఎపిసిఆర్డిఎ తో పనిచేస్తారు. వారు శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ ఎం ఏర్పరచడానికి ఎపిసిఆర్డిఎ తో కూడా కలిసి పనిచేస్తారు. **ప్రతిపాదిత బ్యాంక్ ప్రాజెక్ట్ క్రింద సంప్రదింపులు.** బ్యాంక్ బృందం జనవరి ౧౯, ౨౦౧౮ న ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద సిద్ధం చేసిన ముసాయిదా ఎస్ ఇఎస్ ఎ – ఇఎస్ ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ పై ఒక ప్రజా వర్క్‌షాప్ ను నిర్వహించింది. సంప్రదింపు వర్క్‌షాప్ కు ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా ప్రభావితులైన గ్రామాల నుండి సుమారుగా ౧౫౦ మంది హాజరయ్యారు. పాల్గొన్నవారిలో భూ యజమానులు, భూమిలేనివారు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు మాధ్యమాల వారు మరియు ౫౦ ప్రభుత్వ అధికారులు మరియు బ్యాంక్ మరియు ఎఐఐబి నుండి సిబ్బంది ఉన్నారు. వర్క్‌షాప్ లో, పత్రాల సారాంశాన్ని స్థానిక భాషల పంపిణీ చేసారు. భూ స్వంత దారులు వర్క్‌షాప్ లో పాల్గొన్నారు మరియు ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ అంశాలపై వ్యాఖ్యానించారు. భద్రత కోసం పోలీసు వార్లు కూడా వర్క్‌షాప్ జరుగుచున్న సమయంలో ఉన్నారు. ఈ వర్క్‌షాప్, ఒక స్వేచ్ఛగా, నిజాయతీ పద్ధతిలో, అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు, పోలీసు వారి జోక్యం లేకుండా జరిగిందని బ్యాంక్ సిబ్బంది భావించారు. పాల్గొన్నవారంధరూ తమ అభిప్రాయాలను చెప్పడం మరియు ఫీడ్ బ్యాక్ ను అందించడం స్వాగతించబడింది. లిఖితపూర్వక అభిప్రాయ సమర్పణలు, వర్క్‌షాప్ కు రెండు వారాల ముందు నుండి మరియు వర్క్‌షాప్ ముగిసిన రెండు వారాల వరకు ఆమోదించబడ్డాయి. వర్క్‌షాప్ మినిట్స్ ను ముసాయిదా ఆర్‌పిఎఫ్ లో చేర్చబడ్డాయి. వర్క్‌షాప్ గురించి స్థానిక మీడియాలో బాగా కవర్ చేయబడింది. బ్యాంక్ వారి నుండి ఆమోదం తరువాత, ముసాయిదా ఎస్ఇఎస్ఎ – ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ లు తిరిగి వెల్లడించబడతాయి మరియు బ్యాంక్ విధానాన్ని

		అనుసరించి తిరిగి సంప్రదించబడతాయి. ఎస్ఇఎస్ఎ – ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ ప్రస్తుతం ఇంకా ముసాయిదా రూపాల్లోనే ఉన్నాయి మరియు సవరింపులకు లోబడి ఉంటాయి. యాజమాన్యం వారు తుది ఎస్ ఇఎస్ ఎ – ఇఎస్ ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ వెర్షన్స్ లో వాటాదారుల అభిప్రాయాన్ని చేర్చడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తారు. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద కమ్యూనికేషన్స్ మరియు సమాచార ఛానెల్స్.** ఎపిసిఆర్‌డిఎ లో ఒక బహుళస్థాయి ఇబ్బంది పరిష్కార వ్యవస్థ ఉంది, ఇది గ్రామ భూమి స్వాధీన అధికారం నుండి ప్రారంభించబడి, ప్రాజెక్ట్ కార్యనిర్వాహకుడైన జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా, రాష్ట్ర ఆర్ & ఆర్ కమీషనర్ వరకు ఉంటుంది. ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ ఎం ను ఏర్పరచడానికి, యాజమాన్యం వారు ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తారు, ఇందులో ప్రాజెక్ట్‌తో సంబంధం లేని సభ్యులు ఉంటారు,వీరు ప్రాజెక్ట్ బాధిత ప్రజలకు వారి సమస్యలు ఇప్పటికే ఉన్న ఇబ్బంది పరిష్కార వ్యవస్థద్వారా పరిష్కరించబడలేని ఫిర్యాదులను పరిగణిస్తారు.
6	**జీవన భృతి కోల్పోవడం.** ఎపిసిసిడిపి ఫలితంగా, అభ్యర్థించువారు వారి మిని ఎల్‌పిఎస్ క్రింద సేకరించాలి లేదా భూ స్వాధీన చట్టం క్రింద రాష్ట్రం ద్వారా వారి భూమి స్వాధీన పరచుకోబడుతుంది. అభ్యర్థించువారు ఈ రెండింటిలో ఏ ఎంపిక అయినా వారి జీవనభృతికి నష్టం వాటిల్లుతుందని భయపడుచున్నారు. అభ్యర్థనదారులు భూ సేకరణ పథకంలో చేరితే, ఎల్‌పిఎస్,. అభ్యర్థనదారుల జీవన భృతులను పునరుద్ధరించడానికి తగినన్ని లాభాలను అందించదు, వాగ్దానం చేయబడిన లాభాలకు తగిన చట్టపరమైన హామీలు ఇవ్వదు. ఎల్‌పిఎస్ భాగస్వాములకు తప్పనిసరిగా అభివృద్ధి చెందిన ప్లాట్లగా తిరిగి ఇవ్వాలసిన సేకరించబడిన భూమి తిరిగిఇవ్వాల్సిన సమయం, ఎల్‌పిఎస్ పత్రాలలో నిర్దిష్టంగా సూచించబడలేదు. ఇంకా, ప్రభుత్వంవారు అమరావతి ముఖ్య పట్టణ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ౩౫సంవత్సరాలు పడుతుందని, కానీ ప్రభుత్వం వారు ఎల్‌పిఎస్ భాగస్వాములకు, వ్యవసాయ కూలీలకు, భూమిలేని కుటుంబాలకు కేవలం పది సంవత్సరాల ఆన్యుటీ చెల్లిస్తుందని అంచనా వేసారు. అలా, ఆన్యుటీ ముగింపుకు మరియు భూమి వాస్తవంగా పాల్గొన్నవారికి తిరిగి బదిలీ చేయబడడానికి మధ్య ఖాళీ ఉండవచ్చు. ఇంకా, ఈ ఊహలన్నీకూడా ఆంధ్ర ప్రదేశ్ ను పాలిస్తున్న ప్రస్తుత పభుత్వం పై ఆధారపడి ఉన్నాయి. ౨౦౧౯ ఎన్నికలలో ప్రభుత్వంలో ఏదేని మార్పు సంభవిస్తే, ఈ లాభాలు కార్యరూపం దాల్చలేకపోవచ్చు ఎందుకంటే ఎల్‌పిఎస్ కు ఎలాంటి చట్టపరమైన అధికారం లేదు. రాష్ట్రం, అభ్యర్థనదార్ముల భూమిని , భూ స్వాధీనంలో నిజాయతీ నష్టపరిహారం మరియు పారదర్శకత, పునరావాసం మరియు పున:పరిష్కార చట్టం, ౨౦౧౩, #30, ౨౦౧౩ క్రింద పొంది ఉంటే, (ఎల్ ఎ చట్టం), అభ్యర్థనదారులు కూడా తమ జీవనభృతులకు తగినంత పరిహారం లేదా పోల్చదగిన రీప్లేస్మెంట్ భూమిని కొనుగోలు చేయుటకు తగినంత పరిహారం పొందలేరు. ఎల్ ఎ చట్టంక్రింద, రాష్ట్రం, భూమి యొక్క మార్కెట్ ధరపై ఆధారపడి భూయజమానులైన రైతులకు పరిహారం అందించు బాధ్యతను కలిగి ఉంది.	**వాస్తవ భూముల అభివృద్ధి నుండి మరియు దానిని నగర భూమిగా మార్చుట నుండి భూయజమానులు, ఎల్‌పిఎస్ భాగస్వాములకు అందించు అదనపు లాభాలతో సహా లబ్ధి పొందుతారు.** **జీవనభృతులు కోల్పోవడం.** ఎపి లోని భూ సేకరణ అనేది భూ యజమానులు స్వచ్ఛందంగా తమ భూములను అభివృద్ధి కొరకు అందజేయు విధంగా రూపొందించబడింది. ఇది నగరీకరణ ద్వారా భూమి విలువ పెరుగుట యొక్క లాభాలను లబ్ధిదారులకు అందించగల పద్ధతిలో ఉంది. ఇది జీవనభృతి కోల్పోవడం కొరకు పరిహారం కల్పించడం మరియు పాల్గొనేవారికి ప్రత్యక్ష ప్రయోజనాలను కల్పించడం కొరకు రూపొందించబడింది. ఎల్‌పిఎస్ లో చేరిన భూయజమానులందరూ, తిరిగి వారి వ్యవసాయ భూమి కొరకు పొందు లాభాలు ఇలా ఉన్నాయి: (౧) చిన్న *వాపసు ఇవ్వదగిన పట్టణ ప్రాంత ప్లాట్లు, అమరావతి నగర పరిధిలో ఉన్నవి:* వ్యవసాయ భూమికంటే పట్టణ ప్రాంత భూమికి విలువ చాలా ఎక్కువ; కాబట్టి, వారి గ్రామీణ ప్రాంతాల భూమిని, పట్టణ ప్రాంత భూమితో మార్చుకోవడం ద్వారా, భూయజమానులు నగరీకరణలని అతిపెద్ద ప్రయోజనాలలో ఒకదానితో లబ్ధి చెందుచున్నారు, ఇది నగర ప్రాంతాలలో పెరిగిన భూమి విలువగా ఉంది; (౨) *౧౦ సంవత్సరాల పాటు ఆన్యుటీ చెల్లింపు* – అమరావతి ముఖ్యపట్టణ అభివృద్ధి జరుగుచున్నప్పుడు భూమి విలువలు పెరిగినప్పుడు, భూమి కోల్పోయిన భూ యజమానులు తాము కోల్పోయిన ఆదాయం పరిహారం కొరకు అంచనావేయబడిన ఆన్యుటీలు అందుకుంటారు; మరియు (3) *ఇతర ప్రయోజనాలు,* ఇందులో వ్యవసాయ ఋణాలు, నైపుణ్య శిక్షణ, ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటుకు వడ్డీరహిత ఋణాలు మొదలైనవి ఎల్‌పిఎస్ కు తమ భూములు స్వాధీనం చేసిన భూ యజమానులకు ప్రత్యామ్నాయ ఉపాధులుగా వారి అవసరాలను తీర్చగలవు. ఎల్‌పిఎస్ క్రింద భూమిలేని వ్యవసాయ వేతన

<table>
<tr>
<td></td>
<td>అయినా, రిజి్ర్ట్రేషన్ కార్యాలలలోని మూల భూమి విలువలు గత ఐదు సంవత్సరాలుగా మార్చబడలేదు. ఫలితంగా, అభ్యర్థనదారుల భూమి రిజి్ర్ట్రేషన్ విలువ మరియు మూడు మండలాలలోని ౨౫ గ్రామాలలో భూమి మార్కెట్ విలువకంటే చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు, సిఆర్ డిఎ ఒక స్వాధీన నోటిఫికేషన్ ను ౨౨ జూలై ౨౦౧౬ న దినపత్రిక ప్రచురణ ద్వారా మరియు ౮ సెప్టెంబర్ ౨౦౧౬న నోటీసు ద్వారా జారీచేసిన తరువాత, అధికారులు ఒక ధరను ప్రకటించారు, ఇది ప్రస్తుత మార్కెట్ ధరలలో ౧౦శాతం గా ఉంది.</td>
<td>కూలీలకు కూడా ౧౦ సంవత్సరాల పాటు నెలసరి ఫించను అంధించబడుతుంది. వారికిగల ఇతర ప్రయోజనాలలో, వ్యవసాయ ఋణాల మాఫీ, స్వయం ఉపాధి కొరకు వడ్డీరహిత ఋణాలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కొరకు ప్రాప్యత, ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధి కి ప్రాప్యత, విద్య మరియు వైద్య సదుపాయాల ప్రాప్యత ఉంటాయి. ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ప్రత్యేక దృష్టి కలిగిన ప్రాంతంగా కూడా ఉంటుంది మరియు భూమిలేని వేతన కూలీలకు మరియు దుర్బల సమూహాలకు ఉపాధి శిక్షణ / నైపుణ్యాల అభివృద్ధి మొదలైన రూపాలలో అదనంగా సహకరించడానికి ఒక ప్రత్యేకమైన ఉప-అంశం రూపొందించబడింది.
ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧3 క్రింద నష్టపరిహారం. ఎల్పిఎస్ లో పాల్గొనని భూమి స్వంతదారులు, ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧3 క్రింద కవర్ చేయబడతారు, మరియు వారి భూములు ప్రఖ్యాత డొమైన్ ద్వారా స్వాధీనం చేసుకోబడుతాయి. కోల్పోయిన భూముల కొరకు నష్ట పరిహారం – పునరుత్థాన విలువ మరియు జీవనభృతి తోడ్పాటు (౨౦ సంవత్సరాల వరకు ఆన్యుటీ లేదా ఏకమొత్త చెల్లింపు) – ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧3 క్రింద అందించబడుతుంది.
ముసాయిదా ఆర్పిఎఫ్, భూసేకరణ, చర్చలద్వారా సెటిల్మెంట్స్ కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క భూ స్వాధీన పద్ధతి యొక్క నష్టపరిహారాన్ని విశ్లేషిస్తుంది, మరియు
బ్యాంక్ పాలసీత ప్రఖ్యాత డొమైన్, మరియు లోపాలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటుంది. పెట్టుబడులను గుర్తించిన వెంటనే, సైట్-నిర్దిష్ట ఆర్ఎపిల ద్వారా ఈ చర్యలు అమలు పరచబడతాయి.
ఎపిసిఆర్డిఎ ఒక విస్తృత సమాచారాన్ని మరియు సంప్రదింపు ప్రచారాన్ని నిర్వహించింది, ఇది భూ యజమానులకు వారి నష్టపరిహార ఎంపికపై అవగాహన పూర్వక నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పించింది. ఈ బహిరంగ ప్రక్రియలో, ఎల్పిఎస్ లో 30,౦౦౦ కు పైగా భూ యజమానులు చేరునట్లుగా మరియు ౪,౦౦౦ భూ యజమానులు చేరకూడదని నిర్ణయం చేసుకున్నారు.
ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧3 పరిహారం కొరకు ఫ్లోర్ గా పనిచేస్తుందిమరియు ఎల్పిఎస్ ఎంచుకోని ప్రజల కొరకు ఇది ఒక డీఫాల్ట్ ఎంపికగా ఉంది. అదనంగా, ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧3, భూముల కొరకు పరిహారం కొరకు మార్కెట్ లావాదేవాల టాప్ ౫౦ శాతంతో బెంచ్ మార్క్ చేయబడుటకు, మార్గదర్శక (ప్రభుత్వ సూచిత రేట్లు) విలువలకు వీలుకల్పించబడుతుంది, దీనితో ప్రస్తుత మార్కెట్ పరిస్థితికి అనుగుణంగా పరిహారం ఉంటుంది. అభ్యర్థనదారులకు, భారత న్యాయ వ్యవస్థకు ఆవలంబనం ఉంటుంది, పరిహారం తగినంతగాలేదని భావిస్తే, యాజమాన్య ప్రతిస్పందన యొక్క పేరాగ్రాఫ్ ౧౬ లో వివరించబడిన విధంగా ఇబ్బంది పరిష్కార వ్యవస్థలకు కూడా ఆవలంబనం ఉంటుంది.
భారత ప్రభుత్వ అభ్యర్థనపై, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క బాహ్య అంశంమేరకు, బ్యాంక్ వారు ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧3 ను సమీక్షించారు మరియు అది అసంకల్పిత పునఃపరిష్కారం కొరకు తన విధానంలో చాలావరకు స్థిరంగా ఉందని తెలుసుకున్నారు. ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧3 మరియు బ్యాంక్ విధానం మధ్య ఖాళీని ఇలా గుర్తించారు: (౧) తరుగుదల సొమ్ముతో నిర్మాణాల వేల్యుయేషన్;</td>
</tr>
</table>

		(౨) బాధిత భూముల పై ఆధారపడిన బాధిత ప్రజల కొన్ని విభాగాల యొక్క అర్హత కొరకు కట్-ఆఫ్ తేదీ ఆవశ్యకతలు; మరియు (3) ప్రజా భూములను ఉపయోగిస్తూ బాధితులైన వారికి సహాయం (ఉదాహరణకు, గూడుచెదిరినవారు). ముసాయిదా ఆర్‌పిఎఫ్ ఈ ఖాళీలను పరిష్కరిస్తుంది. ఉదాహరణకు, ముసాయిదా ఆర్‌పిఎఫ్ అనేది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు ఉపయోగించాలనుకున్న భూముల యొక్క యజమానులకు ప్రత్యేక సహాయకం ద్వారా సాపేక్ష మొత్తాలను చెల్లించు ఒక వ్యవస్థను అందిస్తుంది.
7	**ఆహార భద్రత**: అమరావతిలో బహుళపంటల వ్యవసాయ భూమి ఉంది, ఇది ౧౨౦ రకాల పంటలను పండిస్తుంది, మరియు అభ్యర్థనదారులు, ఈ ఎ ఎస్ సిసిడిపి అనేది ఈ ప్రాంతంలో ఆహార అసురక్షతను కల్పిస్తుందని ఆందోళన చెందుతున్నారు. అమరావతి ముఖ్య పట్టణ ప్రాజెక్ట్ ఫలితంగా ఆహార అభద్రతకు సంభావ్యతను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యపటణం కొరకు ప్రత్యామ్నాయాల అధ్యయనానికి గృహవ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత యూనియన్ ద్వారా నియమించబడిన ౨౦౧౪ నైపుణ్య కమిటీ నివేదికలో తెలుపబడింది, మరియు ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ వారు అమరావతిలోని భూమి యొక్క ప్రాథమిక వినియోగం బహుళ పంటల వ్యవసాయ భూమిగా గుర్తించలేదు. ఇంకా, ఆంధ్ర ప్రదేశ్, ఆహార భద్రత కొరకు హామీ లక్ష్యంగా గల జాతీయ చట్టాలను అనసరించలేదు.	**ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ పై సంప్రదింపుల సమయంలో, వాటాదారులు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా అతి పెద్ద పరిమాణంలో మారుస్తున్న ఫలితంగా ఏర్పడే ఆహార భద్రత గురించిన ఆందోళనలను లేవనెత్తారు. ఈ సమస్య ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో విశ్లేషించబడింది**. ఇది అమరావతి నగర ప్రాంతంలోని పంటలు, ప్రధానంగా వాణిజ్య పంటలని మరియు వీటిని ప్రజలు దినసరి వినియోగం కొరకు ఉపయోగించడం లేదని నిర్ణయించబడింది. వ్యవసాయ భూమిని నగర అనుకూల భూమిగా మార్చడం అనేది జరుగుతుంది కాబట్టి ఇది రాష్ట్రంలోని ఆహార ఉత్పాదనపై ప్రభావం చూపదు. మొత్తం మీద, సాగు క్రింద ఉన్న అమరావతి నగర ప్రాంతం, రాష్ట్రంలోని వ్యవసాయ భూమి మొత్తం ప్రాంతంలో ౦.౦౨౭ శాతం ఉంది మరియు రాష్ట్రంలని వరిపంట వేయు భూమిలో ౦.౦౭౭ శాతంగా ఉంది. ఇంకా, ప్రతిపాదిత ప్రాజక్ట్ కు, భారతదేశంలోని మొత్తం భూమిలో సుమారుగా ౫-౧౦ శాతం మాత్రమే కావలసి ఉంటుందని ఆశించబడింది. అమరావతి నగర ప్రాంతము. ఎపి ప్రభుత్వం వారు రాష్ట్రంలో మరెక్కడైనా మరిన్ని వ్యవసాయ భూములను సాగు చేయడాన్ని ప్రోత్సహించడానికి ప్రణాళిక చేసిందని, రాష్ట్ర నివాసితుల కొరకు కొత్త ఆహార వనరులను నేరుగా తెరచి ఉందని యాజమాన్యానికి తెలిపింది. అమరావతి నగర అభివృద్ధి కొరకు భూ సేకరణ ప్రక్రియలో ఆహార సంరక్షణ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ చర్యలలో ఇది ఒక భాగం. సంబంధిత ప్రభుత్వ ఏజెన్సీల నుండి యాజమాన్యం ఇలా అర్థం చేసుకుంది, తోటపంటలలో ఈ రాష్ట్రం అధిక ఉత్పత్తి చేస్తుందని మరియు రైతులకు ప్రోత్సాహం అందించడం ద్వారా తోటపంటల క్రింద మరింత భూములను సాగు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుందని యాజమాన్యం అర్థం చేసుకుంది. నమ్మదగిన నీటివనరులను

		అందించడం ద్వారా వ్యవసాయాన్ని స్థిరీకరించుటకు నదుల అనుసంధానం వంటి చర్యలను కూడా ప్రభుత్వం చేపట్టింది, ఇవి పంట ఉత్పత్తిని, ఆహార పంటలతో సహా, గణనీయంగా పెంచుతాయి. అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించినంతవరకు, తుది ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో పరిష్కరించబడతాయని, యాజమాన్యం నిర్ధారించుకుంది. ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద తెలుపబడిన పరిహారం, భూముల యొక్క వ్యవసాయ వినియోగాన్ని ప్రతిబింబిస్తుంది మరియు కోల్పోయిన అలాంటి వ్యవసాయ భూముల రీప్లేస్మెంట్ విలువకు అనుకూలంగా ఉంటుంది.
8	**పర్యావరణానికి హాని**: ఎ ఎస్ సిసిడిపి యొక్క అంశం ౨, కొండవీటి వాగు పై ప్రభావం చూపుతుంది మరియు నదీ తీరంలోని పొలాలు, తడి నేలలు. అయినా, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లు తడి నేలల సమస్యలను తగినంతగా పరిష్కరించలేవు మరియు ఎపిసిఆర్డిఎ లు, తడినేలల సంరక్షణ కొరకు రూపొందించిన జాతీయ చట్టాలకు కట్టుబడి లేవు. ౨౦౧౫లో, జాతీయ హరిత ట్రిబ్యునల్, పర్యావరణ సమస్యలు పరిష్కారం కాని కారణంగా, అమరావతి నిర్మాణం పై స్టే ఆర్డర్ కూడా జారీ చేసింది.	**ముసాయిదా ఎస్ ఇఎస్ ఎ-ఇఎస్ ఎం ఎఫ్ అనేది, ఇతర సమస్యలలో పాటుగా, వరదలు, జలాశయాల మరియు అటవీ ప్రాంత వినియోగానికి సంబంధించిన సంభావ్య ప్రాజెక్ట్ ప్రభావాలను పరిగణిస్తుంది మరియు ఏవైనా ప్రతికూల ప్రభావాలను ఉపశమింపజేయడానికి గల ప్రమాణాలను గుర్తిస్తుంది.** కొండవీటి వాగుకు సంబంధించిన వరదల ఉపశాంతి ప్రణాళికలు మరియు డిజైన్లు ప్రస్తుతం వివరంగా అధ్యయనం చేయబడుచున్నాయి. ప్రతిపాదిత ప్రాజెక్టులో, కొండవీటివాగు ప్రాంతంలోని మరియు పరిసర ప్రాంతాలలో వరదల సమస్యలను పరిష్కరించగల ఒక ఉప అంశం ఉంటుంది. ఈ అంశం, సిద్ధత యొక్క అతి పెద్ద దశలో ఉంది, ఇది ప్రస్తుతం ప్రణాళీకరించబడిన ప్రారంభ పెట్టుబడిలో ఒక భాగం కాదు మరియు కొండవీటి వాగుకు సంబంధించిన వరదల ఉపశాంతి ప్రణాళికలు మరియు డిజైన్లు ప్రస్తుతం వివరంగా అధ్యయనం చేయబడుచున్నాయి. అభ్యర్థనదారుల ద్వారా తెలుపబడిన పర్యావరణ ప్రభావాలవంటివి, సైటు నిర్దిష్ట ఇఐఎ లో వివరంగా అంచనావేయబడతాయి. బ్యాంక్ వారు ఈ నిర్దిష్ట ఇఐఎ యొక్క మొదటి ముసాయిదాను ఇటీవలే అందుకున్నారు మరియు ప్రస్తుతం నివేదికను సమీక్షిస్తున్నారు. కొండవీటి వాగు నది మరియు పరిసర తడి నేల ప్రాంతాలతో సహా, అంచనా పరిధి తగినంతగా ఉన్నట్లుగా, నిర్ధారించుకోవడానికి బ్యాంక్ వారు ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేస్తారు.
	ఓపి/బిపి ౪.౧౨:	
9	**ఒక పున:పరిష్కరణ ప్రణాళిక ఆవశ్యకత వైఫల్యం.** బ్యాంక్ యాజమాన్యం, ఎ ఎస్ సిసిడిపి కొరకు ఒక సంపూర్ణ పున:పరిష్కార ప్రణాలిక బదులుగా ఒక పున:పరిష్కార విధాన ఫ్రేం వర్క్ ను వినియోగించార. అయినా, బ్యాంక్ పత్రాలు, ఉప ప్రాజక్ట్స్ యొక్క అప్రభావం యొక్క జోన్ మరియు వాటి సైటింగ్ అలైన్మెంట్స్ నిర్ణయించబడవచ్చని సూచిస్తాయి. ఒక వివరమైన మాస్టర్ ప్లాన్	**ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధం చేయబడుతూ ఉంది; ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా పూర్తిగా నిర్వచించబడలేదు కాబట్టి, ఫ్రేం వర్క్ పద్ధతి, ప్లానింగ్ యొక్క తొలిదశను ప్రతిబింబిస్తుంది. సైటు నిర్దిష్ట ఆర్ఎపిలు, ౧౦ నిర్దిష్ట రహదారుల కోసం సిద్ధం**

	మరియు మౌలిక సదుపాయాల మాస్టర్ ప్లాన్, నగరం కొరకు అందుబాటులో ఉంటుంది మరియు బ్యాంక్ పత్రాల ప్రకారం, “[ఎ] ఈ అంశాలకు సంబంధించిన భౌతిక జక్యాలు, గుర్తించబడిన భూమి పార్సిల్స్ పై కల్పించబడి, అమరావతి నగరం యొక్క ౨౧౭ చ. కిమీ పరిధిలోపలే విస్తరించబడతాయి.” పిఐడి/ఐఎస్ డిఎస్ లు రహదారుల యొక్క నిర్దిష్ట సెట్స్ ను గుర్తిస్తుంది మరియు ఎ ఎస్ సిసిడిపి యొక్క అంశం ౧ కొరకు గల మౌలిక సదుపాయాలు మరియు అంశం ౨ కొండవీటి వాగు నీటి కాలువ కొరకు, ఒక మురుగుపారుదల వ్యవస్థ, మరియు ఒక ఘన వ్యర్థాల నిర్వహణా వ్యవస్థ కొరకు, వరదల ఉపశాంతికి సహకరిస్తుంది.	**చేయబడుచున్నాయి, ఇవి మొత్తం ప్రతిపాదిత పెట్టుబడులల ౩౦ శాతం వరకు ఉంటాయి.** **అదనపు సైటు నిర్దిష్ట ఆర్ఎపిలు మరియు ఇతర తగిన సంరక్షణా పత్రీకరణలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పురోగమిస్తూండగా తయారు చేయబడతాయి.** పెట్టుబడులు గుర్తించబడిన వెంటనే, ప్రాజెక్ట్ ద్వారా ఉపయోగించబడు భూమిప్లాట్ల కొరకు వినియోగించబడే పరిహార నియమాలు మరియు ప్రక్రియను గుర్తించడానికి ప్రాజెక్ట్ సిద్ధత ప్రారంభంలో ఆర్పిఎఫ్ అభివృద్ధి చేయబడింది. ప్రాజెక్ట్ ద్వారా సహకరించబడు మౌలిక సదుపాయాల కొరకు గల సంభావ్య ప్రాంతాలు, గుర్తించబడ్డాయి, సైటు నిర్దిష్ట ఇఎస్ఎంపిలు మరియు ఆర్ఎపిలు తయారుచేయబడుచున్నాయి మరియు ఈ సంవత్సరంలో అప్రైజల్ కు ముందు సంప్రదించబడతాయి మరియు తుదిరూపు దిద్దుకుంటాయి. సంప్రదింపుల సమయంలో అందుకోబడిన వాటాదారుల అభిప్రాయం తుది పత్రాలలో సమగ్రపరచబడతాయి. కోల్పోయిన భూముల కొరకు బ్యాంక్ విధానం ప్రకారం ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద అందించబడిన పరిహారాన్ని ఆర్పిఎఫ్ గమనిస్తుంది. ఎల్ఎఆర్ఆర్ చట్టంలోని లోపాలకు సంబంధించి, పైన గల అంశం ౬ ను చూడండి. బ్యాంక్ వారు ఎపిసిఆర్డిఎ నుండి ముసాయిదా ఆర్పిఎఫ్ ను అందుకుని, వ్యాఖ్యలను అందించారు. బ్యాంక్ వారి వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలకు కూడా ఆర్పిఎఫ్ తుదిరూపు ఇస్తుంది. బ్యాంక్ నుండి క్లియరెన్స్ వచ్చిన తరువాత, ముసాయిదా ఆర్పిఎఫ్ తిరిగి వెల్లడించబడుతుంది మరియు బ్యాంక్ విధానాన్ని అనుసరించడంపై తిరిగి సంప్రదిస్తుంది. ప్రాజెక్ట్-సహకార పత్రాలు, సైట్ నిర్దిష్ట ఆర్ఎపిలకు, సైటు నిర్దిష్ట ఇఐఎలకు మరియు సైటునిర్దిష్ట ఇఎస్ ఎంపిలకు కట్టుబడి ఉంటాయి మరియు పనిచేయగల మరియు పొందగల ఇబ్బందుల పరిష్కార వ్యవస్థలను కలిగి ఉంటాయి.
10	**సంప్రదింపులు**. డిసెంబర్ ౨౬, ౨౦౧౫ న, ప్రభుత్వం, ఆంగ్ల భాషల “అమరావతి ముఖ్య పట్టణ వివరమైన మాస్టర్ ప్లాన్ ముసాయిదా,” విడుదల చేసింది, ఇది ప్రజల వ్యాఖ్యల కొరకు ౩౦ రోజుల పాటు ఉంచబడింది. ఈ ముసాయిదా, స్థానిక భాష తెలుగులో విడుదల చేయబడలేదు. ముసాయిదా, ఆన్ లైన్ లో అందుబాటుల ఉంచబడింది మరియు ఇంకా కార్యాలయ పని వేళలలో అన్ని పని దినాలలో వీక్షించుటకు నాలుగు ప్రభుత్వ కార్యాలయాలలో కూడా అందుబాటులో ఉంచబడింది. ఆక్షేపణలు/సలహాలు,	ఎపిసిఆర్డిఎ, ముసాయిదా మాస్టర్ ప్లాన్ పై బ్యాంక్ నియామకం ముందు బహుళ రౌండ్ల సంప్రదింపులు నిర్వహించింది. మాస్టర్ ప్లాన్ యొక్క సారాంశము, స్థానిక భాష (తెలుగు)లో కూడా సర్క్యులేట్ చేయబడింది. మాస్టర్ ప్లాన్ లో సంప్రదింపులపై అంశం ౧౧ ని కూడా చూడండి.

	వ్రాతపూర్వకంగా కిక్మనర్ గారి కి పంపవచ్చు లేదా వెబ్ సైట్ పై అప్లోడ్ చేయవచ్చు.	
11	**అర్థవంతమైన సంప్రదింపును నిర్ధారించుకొనుటలో వైఫల్యం.** ఒక ఏకైక సంప్రదింపు “ వర్క్‌షాప్”, ముసాయిదా ఆర్‌పిఎఫ్ మరియు ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ రెండింటిపై , పోలీసు బలగాల సమక్షంలో వేధింపుతో, మరియు అస్పష్టం మరియు తక్కువ పదిహేను రోజుల సమయ ఫ్రేం తో పాటుగా, లిఖితపూర్వక వ్యాఖ్యల సమర్పణ కొరకు , ఓపి ౪.౧౨ క్రింద అర్థవంతమైన సంప్రదింపులను ఏర్పరచవు. అభ్యర్థనదారులు బ్యాంక్ యాజమాన్యం తో సంప్రదింపు ప్రక్రియ గురించి ఆందోళన లేవనెత్తారు, యాజమాన్యం ఇలా ప్రతిస్పందించింది, “స్వేచ్ఛాయుత, మరియు నిజాయితీ పద్ధతిలో నిర్వహించబడి, భూ సేకరణ పథకం యొక్క మద్దతుదారులైన కొంతమంది భూయజమానులైన రైతుల ఒకే విభాగం, భూసేకరణ సంబంధిత ప్రభావాలను చెబుతున్న ఒక వక్త ను అడ్డుకునేందుకు ప్రయత్నించడం తప్ప అంతా సజావుగా జరిగింది. కానీ పరిస్థితి త్వరితంగా ఉండినది నియంత్రణలోనికి తీసుకురాబడింది మరియు స్పీకర్ తన ప్రతిస్పందనను పూర్తి చేయడానికి అనుమతించబడతాడు.” మే ౧౦, ౨౦౧౭ వరకు, ఒక ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ లు ప్రపంచబ్యాంకు వెబ్ సైట్ ల్లో అందుబాటులో ఉంటాయి. రెండు పత్రాలలో, ప్రజా సంప్రదింపు వర్క్‌షాప్ కు పునరుద్ధరించబడిన అనుసరించు వారిగా” ఉన్నాయని చెబుతున్నాయి. ౧౮ జనవరి ౨౦౧౭న, ఎపిసిఆర్‌డిఎ వారు ఎ ఎస్ సిసిడిపి పై కేవలం “ప్రజా సంప్రదింపు వర్క్‌షాప్” మాత్రమే నిర్వహించారు, ఇందుల ౨౦౦- పేజీ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ౨౦౦- పేజీల ఆర్‌పిఎఫ్ రెండూ కవర్ చేయబడ్డాయి. కేవలం ౧౫౦ సంభావ్య ప్రభావిత ప్రజలు (అమరావతి ముఖ్య పట్టణం ద్వారా దెబ్బతిన్న అంచనావేయబడిన ౧౨౭,౫౦౫ జనుల నుండి) ఈ వర్క్‌షాప్ కు ౧౮ జనవరి ౨౦౧౭ న హాజరయ్యారు, అక్కడ కనీసం ౪౦ మంది పోలీసువారున్నారు, వీరు వాటాదారులను బెదిరిస్తున్నారు మరియు అభ్యర్థనదారుడు#౧ మరియు ఇతర భూ యజమాన రైతులు బలవంతంగా పంపబడ్డారు. ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ కూడా ప్రజా వ్యాఖ్యల కోసం సిఆర్ డిఎ వెబ్ సైట్ పై అందుబాటులో ఉంది, ఇది “సలహాలు మరియు ఆందోళనల” సమర్పణ కోసం “ఈ ప్రచురణ తేది నుండి” పదిహేను రోజుల సమయం వరకు ఉంటుంది. సిడిఆర్ ఎ కేవలం ఐదు సమర్పణలను అందుకుంది. అభ్యర్థనదారులు, సంప్రదించడానికి బదులుగా ప్రాప్యతాదారులు మరియు ప్రపంచబ్యాంక్ సిబ్బంది ద్వారా వేధించబడినట్లు భావించారు. ఉదాహరణకు, ఏప్రిల్ ౨౪, ౨౦౧౭న, అనేక వ్యక్తులు అభ్యర్థనదారుడు #౨ ఇంటికి వెళ్ళారు. ఈ వ్యక్తులు ఇలా చెప్పారు, వారు ప్రపంచబ్యాంక్ ప్రతినిధులు మరియు అభ్యర్థనదారుడు #౨ కుటుంబం ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి తిరస్కరించడానికి గల కారణాల గురించి అడిగారు.	**ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంరక్షణా పత్రాలన్ని కూడా ఇంకా సిద్ధం చేయబడుచున్నాయి. ఫ్రేం వర్క్ పత్రాలు మరియు తుదిరూపు దిద్దుకునే సమయంలో అదనపు సంప్రదింపులు నిర్వహించబడతాయి మరియు ప్రాజెక్ట్ నిర్దేష్ట ప్లాన్స్ సిద్ధం చేయబడతాయి.** **సంప్రదింపుల యొక్క మరింత విస్తృత కార్యక్రమం మరియు పతిపాదిత ప్రాజెక్ట్ పై సమాచారం నిర్వహించాల్సిన అవసరం ఉందని యాజమాన్యం అంగీకరించింది.** బ్యాంక్ బృందం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంబంధంగా విస్తరించబడిన ఒక సంప్రదింపు ప్రణాళికను సాధారణంగానూ, ప్రాజెక్ట్ సంరక్షణా పత్రాలను ప్రత్యేకంగానూ నిర్వహించడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తుంది ప్రత్యేకంగా. సంప్రదింపుల నుండి అభిప్రాయాలు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తుది డిజైన్ లో చేరబడతాయి. ఆర్‌ఎపిలపై సంప్రదింపులు గ్రామాలల కొనసాగుతున్నాయి, మరియు అవి ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా రహదారులకు ఆర్థిక సహాయం అందించబడుతుంది. అదనంగా, గృహసంబంధిత సామాజిక-ఆర్థిక సర్వేలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా దెబ్బతిన్న కుటుంబాలలో, భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీలతో సహా, చేయబడతాయి. ఫలితాలు ఆర్‌ఎపి లో చేర్చబడతాయి. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై మునుపటి సంప్రదింపులలో** ఇవి ఉంటాయి: • ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ పై ఒక ప్రజా వర్క్‌షాప్ అనేది జనవరి ౧౮, ౨౦౧౭ న జరిగింది, దీనికి ౧౫౦ మంది హాజరయ్యారు (అంశం ౫ ను కూడా చూడండి). • బ్యాంక్ బృందం ద్వారా నాలుగు గ్రామాలలో అదనపు సంప్రదింపులు ఫిబ్రవరి ౨౦౧౭ లో జరిగాయి, సుమారు ౮౦ మంది హాజరయ్యారు. **జనవరి ౧౮, ౨౦౧౭ వర్క్‌షాప్.** వర్క్‌షాప్ కు ఆహ్వానం అనేది స్థానిక వార్తాపత్రికలలో ఆంగ్లము మరియు తెలుగులో ప్రచురించబడింది. భూ స్వంత దారులు వర్క్‌షాప్ లో పాల్గొన్నారు మరియు ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ అంశాలపై వ్యాఖ్యానించారు. పాల్గొన్నవారందరూ తమ అభిప్రాయాలను చెప్పడం మరియు ఫీడ్ బ్యాక్ ను అందించడం స్వాగతించబడింది. వర్క్‌షాప్ గురించి స్థానిక మీడియాలో బాగా కవర్ చేయబడింది. వర్క్‌షాప్ లో పాల్గొన్నవారి ద్వారా లేవనెత్తబడిన కీలక సమస్యలు చేర్చబడ్డాయి: (౧) మార్కెట్ విలువవద్ద ఆస్తుల వేల్యుయేషన్; (౨) భౌతిక నిర్వాసితను మరింత తగ్గించుట; (3) భౌతిక పునఃపరిష్కారంకొరకు సంప్రదింపుల సెటిల్మెంట్ క్రింద మెరుగైన హక్కులు; (౪) దుర్బల జనాభా అయిన భూమిలేనివారు, షెడ్యూల్ కులాలు, మొదలగు వారి పట్ల శ్రద్ధ; (౫) ఫించనులు సమయానికి చెల్లించుట మరియు వార్షిక ఫించనులో సంభావ్య పెరుగుదల; (౬) కాంట్రాక్టర్ల క్రింద స్థానిక ఉపాధిని నిర్ధారించుకోవడం; (౭) నిర్మాణ పనుల వలన

		ప్రభావాల సరియైన నిర్వహణ మరియు పనిప్రదేశంలో భద్రత; మరియు (౮) వెలుపల కూలీలకు సంబంధించిన సమస్యల పై శ్రద్ధవహించడం. అభివృద్ధి పనుల కొరకు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో గ్రామస్థులను భాగస్వామ్యం చేయు ఆవశ్యకత, గ్రామ మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి శ్రద్ధ మరియు సమాచారం పంచుకునే ప్రక్రియను శక్తివంతం చేయడం కూడా లేవనెత్తబడింది. వర్క్‌షాప్ లో భాగంగా అందుకోబడిన కొన్ని లిఖితపూర్వక సలహాలలో ఇవి ఉన్నాయి: నిర్మాణ వేదిక ప్రభావాల కొరకు నియంత్రణా పద్ధతులు, కలుషితమవుతున్న జలాశయాలను నివారించడం, వరదల ఉపశాంతి పనులకు రైతుల సంప్రదింపులు, ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ యొక్క ప్రొవిజన్స్, ఎల్‌పిఎస్ క్రింద అమలుపరచబడిన ఒప్పందాల చట్టపరమైన వేలిడీ, గ్రామ ప్రాంతాలలో శ్మశానాల నివారణ అనేవి కొన్ని. ఈ సలహాలను ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ యొక్క తుది వర్షన్స్ లో చేర్చడానికి యాజమాన్యం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తుంది. **ఫిబ్రవరి ౨౦౧౭ లో నాలుగు గ్రామాలలో సంప్రదింపులు.** ఈ సమావేశాల సమయంలో అందుకున్న కొన్ని సలహాలు మరియు ఆందోళనలు ఇలా చేర్చబడ్డాయి: (౧)మౌలిక సదుపాయ అంశాల కొరకు గ్రామాలలో అవసరమైన భూమి డీమార్కేషన్ స్పష్టతకు ఆవశ్యకత; (౨) రిజిస్టర్ కాని గృహాల యొక్క భూమి వర్గీకరణకు సంబంధించిన సమస్యలు; (౩) ప్రత్యామ్నాయ గృహాల పునర్నిర్మాణం కొరకు తగిన సమయ ఆవశ్యకత; (౪) భౌతిక నిర్వాసితాన్ని తగ్గించుటకు బహిరంగ భూముల పట్ల అనుసంధానం మార్పుట; (౫) కొన్ని ఉమ్మడి ధర్మాలకు మరియు ప్రభుత్వ భూములలో నివాసమున్నవారికి మరియు పాక్షికంగా ప్రభావిత గహాలకు గల ప్రభావాలు; (౬) అద్దెకున్నవారికి లేదా కౌలుకున్న వారికి ప్రభావాలు; (౭) సంప్రదింపుల సెటల్మెంట్ క్రింద ఆస్తుల వ్యాల్యుయేషన్ తో సహా మెరుగైన హక్కులు; (౮) చదువుకున్న యువత ఉపాధి; (౯) వ్యవసాయ కూలీల పై ప్రభావాలు; మరియు (౧౦) ఫించను మొత్తాలు అందుకొనడంలో ఆలస్యం. ఈ సమావేశాలలో భాగంగా, ఎల్‌పిఎస్ లో చేరని భూ స్వంతదారులతో సంప్రదింపులు కూడా జరపబడ్డాయి. అంశం ౧ ని చూడండి.
12	**స్వతంత్ర అమలుపరచు అంచనా.** ఎల్‌పిఎస్ యొక్క స్వతంత్ర అమలుపరచు అంచనా అనేది ఇంకా పూర్తి కాలేదు మరియు స్వంతత్ర అంచనా గురించిన సమాచారం ఇంకా అమరావతి ప్రాంతంలో పంపిణీ చేయబడలేదు. అక్టోబర్ ౨౦౧౬లో, అభ్యర్థనదారు#౧, వద్దకు ఇద్దరు వ్యక్తులు వెళ్లాలు మరియు వారు ప్రపంచబ్యాంకు ద్వారా నియమించబడ్డారని చెప్పారు. అభ్యర్థనదారులు, ఢిల్లీలోని ప్రపంచబ్యాంక్ యాజమాన్యాన్ని సంప్రదించారు మరియు అప్పుడు ఆ అభ్యర్థనదారులకు, ఈ అంచనా అనేది జరుగుతోందని తెలిసింది. అభ్యర్థనదారులు కూడా, ఈ అంచనా స్వతంత్ర పద్ధతిలో నిర్వహించబడడం లేదని ఆందోళన చెందారు. ఎపిసిఆర్‌డిఎ అనేది ఎ ఎస్ సిసిడిపి అమలుపరచు ఏజెన్సీ మరియు భూ సేకరణ పథకాన్ని నిర్వహించుటకు బాధ్యతగల ఒక ఏజెన్సీగా ఉంది. రెండు అనుబంధాలను ఎంచుకోవడం మరియు నిర్వహించడంలో ఎపిసిఆర్‌డిఎ పాత్ర స్పష్టంగా లేదు. ఇంకా, స్వతంత్ర అంచనా ప్రక్రియ పరిధిలోనికి రాని	**ఎపిసిఆర్‌డిఎ, అమలుపరచు సమయంలో పరిష్కరించబడాల్సిన ఏవైనా లోపాలను గుర్తించడానికి ఎల్‌పిఎస్ యొక్క తృతీయ పక్ష అంచనాను నిర్దేశించింది. ఈ అధ్యయనం, ఎల్‌పిఎస్ అమలుతో సంబంధంలేని సంప్రదింపుదారుల ద్వారా చేయబడింది.** ఎల్‌పిఎస్ యొక్క తృతీయ పక్ష అంచనాను ఎపిసిఆర్‌డిఎ నిర్దేశించింది. భూమి నిర్వహణలో నిష్ణాతులైన సంస్థలు/ఏజెన్సీల షార్ట్ లిస్ట్ నుండి బిడ్స్ స్వాగతించడం ద్వారా ఎపిసిఆర్‌డిఎ ద్వారా సంప్రదింపుదారులు ఎంపిక చేయబడ్డారు. ఎంపిక చేయబడిన సంప్రదింపుదారులు, ఎల్‌పిఎస్ అమలుతో సంబంధంలేకుండా, అధ్యయనానికి ఒక స్వతంత్ర దృష్టికోణాన్ని తీసుకురావడానికి, చివరగా అధ్యయనాన్ని నిర్వహించారు.

	మరియు తృతీయ పక్ష అంచనాదారులను నియమించుకునే ఉద్దేశానికి ప్రతికూలంగా ఉన్నప్పుడు, ఎపిసిఆర్‌డిఎ వారు అంచనావేయు వారితో గ్రామాలకు వెళుతున్నారు.	యాజమాన్యం ఒక ముసాయిదా అంచనాను అందుకుంది మరియు ఎపిసిఆర్‌డిఎ కు తన వ్యాఖ్యలను అందిస్తుంది. నివేదిక పూర్తయిన తరువాత, యాజమాన్యం వారు ఎపిసిఆర్‌డిఎ తో పనిచేసి, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన నివేదికలో లేవనెత్తబడిన సమస్యలను పరిష్కరించడానికి గల చర్యలను గుర్తించి, అమలుపరుస్తుంది, ఇది తుది ఆర్‌పిఎఫ్ మరియు సైటు-నిర్దేశిట ఆర్‌ఎపిలలో భాగంగా ఉంటుంది.
13	**ప్రాజెక్ట్ సంబంధిత వితరణ యొక్క స్వభావం మరియు పరిమాణాన్ని ఖచ్చితంగా అంచనావేయడంలో వైఫల్యం మరియు ఓపి ౪.౧౨ ను పాటించు ఎల్‌పిఎస్ గుండా ముందు పొందిన భూమి వినియోగాన్ని తగినంతా నిర్ధారించుకోవడంలో వైఫల్యం.** పిఐడి/ఐఎస్‌డిఎస్ ఇలా చెబుతోంది, "భూ సేకరణ పథకం (ఎల్‌పిఎస్) గణనీయంగా పూర్తి చేయబడింది." అయినా, పేరాగ్రాఫ్ ౧౬ [అభ్యర్థన యొక్క] లో వివరించబడినట్లుగా, ఎల్‌పిఎస్ అనేది "గణనీయంగా పూర్తి కాలేదు." మరియు ప్రక్రియను పూర్తి చేయడానికి అవసరమైన చట్టపరమైన దశలు ఇంకా సంభవించలేదు. ఈ ఖచ్చితంగాలేని అంచనా, వలన తప్పుడు బ్యాంక్ నిర్ణయానికి దారితీసింది, ఇది ఇప్పటి వరకు తన అమలుపరచు ఫలితాలను అంచనావేయడానికి ఎల్‌పిఎస్ పథకం యొక్క స్వతంత్ర అమలుపరచు అంచనా" ను కలిగి ఉండు ఒక శ్రద్ధాపూర్వక పద్ధతిగా ఉంది. ఎల్‌పిఎస్ లో పాల్గొన్నవారి ప్రతిస్పందనలను వినడం మరియు ఉప-ప్రాజెక్ట్స్ కు వర్తించు విధంగా మిగిలిన అమలు పరచు అవధి సమయంలో తమ అమలు పరచు ప్రక్రియ ను బలోపేతంచేయడానికి కావలసిన చర్యలను గుర్తించడం. ఈ పద్ధతి, ఓపి ౪.౧౨ తో ఎల్‌పిఎస్ యొక్క అనుసరణను అంచనావేయడానికి సరిపోదు. ఇంకా, ఈ "స్వతంత్ర అమలుపరచు అంచనా" స్వతంత్రంగా నిర్వహించబడుడానికి బ్యాంక్ ఇంకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు,[5] అధిక రిస్క్ ఉన్న లేదా వివాదాస్పద ప్రాజక్టుల కొరకు ఓపి ౪.౧౨ క్రింద సూచించబడిన, ఎస్ సిసిడిపి కొరకు రీసెటిల్మెంట్ పై స్వతంత్ర సలహా ప్యానల్ ఏర్పరచలేదు.	**ఎల్‌పిఎస్ యొక్క తృతీయ-పక్ష అంచనా.** పైని అంశం ౪ ను చూడండి.
14	**ఓపి ౪.౧౨ యొక్క లక్ష్యాలతో అస్థిరత్వం:** అసంకల్పిత రీసెటిల్మెంట్ ను నివారించడానికి లేదా తగ్గించడానికి బ్యాంక్ యాజమాన్యం వారు ఎలాంటి చర్యలు తీసుకలేదు మరియు బదులుగా ఎ ఎస్ సిసిడిపి ద్వారా ప్రభావితులైన వ్యక్తులకు రెండు ఎంపికలు ఉన్నాయని తెలుపడం ద్వారా అసంకల్పిత రీసెటిల్మెంట్ గురించిన ఆందోళనలకు ప్రతిస్పందించింది: "మీరు భూ సేకరణ పథకం (ఎల్‌పిఎస్) లో లేదా భూ స్వాధీనం (ఎల్ ఎ) క్రింద పాల్గొనడాన్ని ఎంచుకోవచ్చు." మార్పిడి సమయంలో నష్టపరిహారం మరియు పరిమిత ఆన్యుటీలు, ఎల్‌పిఎస్ మరియు ఎల్ ఎ చట్టం ద్వారా అందించబడతాయి, ఇవి "ప్రాజెక్ట్ ద్వారా నిర్వాసితులైన వారికి ప్రాజెక్ట్ లాభాలు పంచడానికి తగిన పెట్టుబడి వనరులను అందిస్తుంది."[6]చివరగా, ఎల్‌పిఎస్ కు, బ్యాంక్ వారి శ్రద్ధతో కూడిన పద్ధతి వలన ఇదివరకే ఎల్‌పిఎస్ ద్వారా దెబ్బతిన్న భూస్వాంతదారు రైతులు, అసైనీలు, వ్యవసాయ కూలీలు, మరియు దుర్బల సమూహాల జీవనభృతులు పునరుద్ధరించడానికి ప్రమాణాలు తీసుకబడవు, మరియు ఎల్‌పిఎస్ నియమాల క్రింద పది సంవత్సరాల పాటు కేవలం ఆన్యుటీలను అందుకుంటారు.	**భూ సేకరణ అనేది రీసెటిల్మెంట్ ను తగ్గించడానికి మరియు భూమిని ఎవరినుండైతే పొందారో వారికి గరిష్ట లాభాలను అందించడానికి గల ఒక పద్ధతి. ముసాయిదా ఆర్‌పిఎఫ్ అనేది, భూ స్వాధీనానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క నిబద్ధతను భూసేకరణ, సంప్రదింపు సెటిల్మెంట్లు మరియు బ్యాంక్ విధానంతో ప్రముఖ డొమైన్ గుండా విశ్లేషిస్తుంది మరియు లోపాలను గుర్తిస్తుంది మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుంది.** **యాజమాన్యం, జీవనభృతులు మరియు రీసెటిల్మెంట్ పై ప్రతిపాదిత పాజెక్ట్ యొక్క సంభావ్య ప్రభావాలను, తగినవిధంగా అంచనావేయబడినవి, నిర్ధారించుకొనుటకు మరియు ఏవైనా గుర్తించబడిన ప్రభావాలు బ్యాంక్ విధానం ప్రకారంగా నిర్వహించబడునట్లుగా నిర్ధారించుకొనుటకు కట్టుబడి ఉంటుంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్,**

		బ్యాంక్ సహకారంతో ముందుకు వెళ్ళాలా వద్దా అని నిర్ణయించుకునే ముందుగా బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉంటుందని యాజమాన్యం ధృవీకరిస్తుంది. **అసంకల్పిత పున:పరిష్కారం**. ఎపిసిఆర్డిఎ ఇలా గమనించింది, అమరావతి మాస్టర్ ప్లాన్ (సింగపూర్ ప్రభుత్వ సహకారంతో సిద్ధం చేయబడింది) పై విస్తృత (౧౦౦కి పైగా) సంప్రదింపుల ఫలితంగా మరియు ఎల్పిఎస్ ఫలితంగా, భౌతిక నిర్వాసితాన్ని తగ్గించబడింది. ఉదాహరణకు, వాటాదారుని అభిప్రాయానికి ప్రతిస్పందనగా, ఎల్పిఎస్, గ్రామాలలోని నివాస ప్రాంతాలను మినహాయించిది, ఇది అమరావతి నగర పరిధిలోనే ౧౦౦,౦౦౦ గ్రామస్థులు నివసించేందుకు వీలుకల్పించింది. ఎల్పిఎస్ లో చేరని, భూ స్వంతదారులు, వరి భూమిని ప్రఖ్యాత డోమైన్ క్రింద పొందుతారు మరియు కాబట్టి అసంకల్పిత రీసెటిల్మెంట్ కు కట్టుబడి ఉంటారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఒక అసంకల్పిత రీసెటిల్మెంట్ అనేది బ్యాంక్ విధానాలకు లోబడి ఉంటుందిమరియు ముసాయిదా ఆర్పిఎఫ్ లో ఇది తెలుపబడింది. **ఓపి ౪.౧౨ తో స్థిరత్వము**. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఒక సృజనాత్మక పద్ధతిని పరిచయం చేస్తోంది, ఇది ప్రాజెక్ట్ కార్యాచరణల ద్వారా నిర్వాసితుల, ప్రాజెక్ట్ లాభాలలో ప్రత్యక్ష వాటా కూడా కలిగి ఉండునట్లుగా ప్రత్యేకంగా రూపొందించబడింది. భూ యజమానులకు కేవలం సాధారణ పద్ధతిలో మాత్రమే నష్టపరిహారం అందించబడలేదు; పెరిగిన భూమి విలువలో కూడా వారు వాటా పంచుకోబతున్నారు నూతన నగరం ఏర్పాటు చేయబడడంతో భూమికి విలువ మరియు ఇతర లాభాలు కలుగుతాయి. **జీవనభృతుల పునరుద్ధరణ** యాజమాన్యం దృష్టిలో, బాధిత ప్రజల జీవనభృతుల పునరుద్ధరణ గురించిన ఆందోళనలు, వీటి ద్వారా పరిష్కరించబడతాయి (౧) ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద నష్టపరిహారం, ఇది వ్యవసాయ భూముల లాంటి భూములు తీసుకోవడానిక వ్యవసాయ భూములను కొనుగలు చేయడానికి వీలుకల్పిస్తుంది; (౨) ఎల్పిఎస్ క్రింద వాపసు ఇవ్వదగిన ప్లాట్ల ఏర్పాటు; మరియు (౩) ఆన్యుటీలు/ఫించనుల కొరకు ప్రతిపాదిత ప్రమాణాలు, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి సహకారం, మరియు స్వయం-ఉపాధి ఎంటర్ ప్రైజెస్ ఏర్పరచడానికి సహకారం. ఈ సదుపాయాలన్నీ కూడా వేతన కూలీలకు అవకాశాలు మరియు ఈ ప్రమాణాలు ముసాయిదా ఆర్పిఎఫ్ లో ప్రతిపాదించబడినవి, ఇవి కొనసాగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు

		మరియు అవసరమైన చోట అదనపు ప్రమాణాలను రూపొందించుటకు సహకారం అందిస్తాయి.

౫ ఈ సందర్భంలో, అనుబంధం ౧౨ మరియు అభ్యర్థనదారుల ఆందోళనలకు యాజమాన్య ప్రతిస్పందన ను చూడండి.

౬ ఓపి ౪.౧౨. పేరా. ౨(b).

సం.	క్లెయిమ్	---
15	**ఓపి/బిపి 4.01:** అర్థవంతమైన సంప్రదింపును నిర్ధారించుకోవడంలో వైఫల్యం: అర్థవంతమైన సంప్రదింపు ప్రక్రియ లోపించిన ఫలితంగా (పేరాగ్రాపు 3౧ లో వివరించబడింది), అభ్యర్థనదారుల ఆందోళనలు, ప్రాజక్ట్ కొరకు గల రివైజ్డ్ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ ల పొందపరచబడలేదు మరియు అభ్యర్థనదారులు, విభాగం 3 లో వివరించబడిన విధంగా సంభావ్య హానిని ఎదుర్కొంటున్నారు.	**ఎపిసిఆర్‌డిఎ ద్వారా పొందుపరచబడిన బ్యాంక్ వ్యాఖ్యల తరువాత, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ ముసాయిదాలపై పున: వెల్లడింపు మరియు సంప్రదింపుల కొరకు యాజమాన్యం వారు ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తారు.** వివరాలకు, అంశం ౫ ను చూడండి.
16	**ఓపి ౪.౧౨ మరియు ఓపి ౪.౦౧ తో పునరుద్ధరించబడిన ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియుఆర్‌పిఎఫ్ ముసాయిదా యొక్క అనుసరణ.** ప్రతిపాదిత నష్టపరిహారం, రీప్లేస్మెంట్ ఖర్చును కవర్ చేయదు. పునరుద్ధరించబడిన్న ఆర్‌పిఎఫ్ అనేది ఓపి ౪.౧౨ యొక్క ప్రమాణ రీప్లేస్మెంట్ ఖర్చును అందుకోలేని నష్టపరిహార సొమ్మును ఏర్పరుస్తుంది. పేరాగ్రాఫ్ ౨౬లో వివరించినట్లుగా, పొందవలసిన భూమి యొక్క వ్యాల్యుయేషన్ కొరకు ఆర్‌పిఎఫ్ యొక్క ప్రక్రియ, ఐదు సంవత్సరాలలో రివైజ్ చేయబడని విలువల ఆధారంగా ఉంటుంది. అభ్యర్థనదారులు ఎల్ ఎ చట్టం క్రింద వాల్యుయేషన్ సమర్పిస్తారు, ఇది గత మూడు సంవత్సరాలలో నిజాయతీగా, పారదర్శక పద్ధతిలో జరిగిన లావదేవీల మార్కెట్ విలువలపై ఆధారపడి ఉండాలి. ప్రత్యేకంగా, మార్కెట్ విలువను కనీసం రెండు కారణాంకంతో గుణించాలి మరియు ౮౦శాతం భూమికి మార్కెట్ విలువ చెల్లించాలి మరియు మొదటి షెడ్యూల్ ప్రకారం మరియు ఎల్‌పిఎస్ క్రింద అందించబడిన భూమికి అనుగుణంగా ౨౦శాతం అభివృద్ధి పరచబడిన భూమిని వాపసు ఇవ్వాలి.	**ముసాయిదా ఆర్‌పిఎఫ్ ను బ్యాంక్ సమీక్షిస్తుందిమరియు ఎపిసిఆర్‌డిఎ ద్వారా తుది నిర్ణయం తీసుకోబడుతుంది, ఇందులో బ్యాంక్ వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారులు లేవనెత్తిన ఆందోళనలు ఉంటాయి. ఆర్‌పిఎఫ్ లో తగినవిధంగా అభ్యర్థనదారులు లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి ఎపిసిఆర్‌డిఎ వారు యాజమాన్యంతో కలిసి పనిచేస్తారు.** కోల్పోయిన భూముల కొరకు బ్యాంక్ విధానం ప్రకారం ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద అందించబడిన పరిహారాన్ని ఆర్‌పిఎఫ్ గమనిస్తుంది. ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ లో భూమి అభివృద్ధికి చెల్లింపు చేస్త నగరీకరణ కొరకు పొందిన ౨౦ శాతం భూములను అందించడానికి ఏర్పాటు ఉంది. బాధిత ప్రజలు భూమి అభివృద్ధి కోసం చెల్లిస్తామని అంగీకరిస్తే, ఈ ఎంపిక బాధిత ప్రజలు అందుబాటులో ఉంటుందని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా యాజమాన్యం అర్థం చేసుకుంది. ఇంకా, అంశాలు ౧౨ మరియు ౬ కు ప్రతిస్పందనలలో మరింత విస్తారంగా తెలుపబడింది.
17	ప్రాజెక్ట్ ప్రత్యామ్నాయాల విశ్లేషణ లోపించడం: ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ ఇలా అన్నారు, అమరావతి ముఖ్యపట్టణ ప్రాజెక్ట్ కు ప్రత్యామ్నాయాల విశ్లేషణ కాకుండా భవిష్య ఉప ప్రాజెక్ట్స్ కొరకు ప్రాజెక్ట్ ప్రత్యామ్నాయాల విశ్లేషణ ఉంటుంది. ఈ సందర్భంలో, ౨౦౧౪ లో ఒక వివరమైన నివేదికను ఒక నిపుణుడు అందించాడు, ఇందులో నగరం కొరకు ప్రత్యామ్నాయ డిజైన్లు ఉన్నాయి, ఇందులో ప్రాంతీయ కేంద్రాలలోని ప్రభుత్వ కార్యాలయాలలో గుర్తించడం ద్వారా పరిపాలన యొక్క వికేంద్రీకరణ కూడా ఉంటుంది.	**అమరావతి నగర ప్రాంతానికి ప్రత్యామ్నాయాలు, యాజమాన్య పరిధిలో లేవు. బ్యాంక్-వారి ఆర్థికసహాయ అంశాలకు ప్రత్యామ్నాయాలు ఎస్ ఇ ఎస్ ఎ-ఇఎస్ ఎంఎఫ్ లో అంచనావేయబడ్డాయి.** అమరావతి నగరం యొక్క ప్రాంత ఎంపిక అనేది ఒక సార్వత్రిక నిర్ణయం మరియు ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో బ్యాంక్ ను నియమించడానికి ముందుగానే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా తీసుకోబడింది. అమరావతి నగర సైటు ౨౦౧౪ చివర్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా వ్యూహాత్మకంగా ఎంచుకోబడింది, ఇది ఆప్రాంతపు చారిత్రాత్మక ప్రాముఖ్యత మరియు దాని ఆర్థిక సామర్థ్యము, నిర్దిష్టంగా ఒక శక్తివంతమైన నెట్వర్క్ రవాణా ఆధారంగా చేయబడింది మౌలికసదుపాయాలు. అనేక అతి పెద్ద ఆర్థిక కేంద్రాలకు అనుకూలత, నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి లభ్యత మరియు వృద్ధి చెందుతున్న జనాభా అవసరాలకు నీరు. ప్రాజెక్ట్ యొక్క ప్రతిపాదిత పరిధి అమరావత నగరంలని కొన్ని జోక్యాలకు పరిమితమైంది; అవి, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ యొక్క ప్రత్యామ్నాయల అంచనాలలో, అమరావతి నగరం యొక్క ప్రదేశం కొరకు సంభ్యావ్య

		ప్రత్యామ్నాయాల విశ్లేషణ ఉండదు, కానీ ప్రతిపాదిత ప్రాజక్ట్ క్రింద ఆర్థికసహాయం అందించగల నిర్దిష్ట జోక్యాల ప్రత్యామ్నాయాలకు పరిమితం చేయబడింది.
18	పర్యావరణ సమస్యలను తగినంతగా గుర్తించకపోవడం: పునరుద్ధరించబడిన ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ ఇలా చెబుతోంది, “పర్యావరణ చిత్రణల, వ్యవసాయ ప్రాంతాలు, తడినేలలు/జలాశయాలు (వ్యవసాయ కొలనులు మరియు నదీపాయలు), కృష్ణానది తీరం వెంబడి, రాతి గుంటలు మరియు నదీ తీర ప్రాంతాలు ఉన్నాయి. అమరావతి ముఖ్య పట్టణ ప్రాంతంలో ఎలాంటి పర్యావరణ సంవేదన ప్రాంతాలు లేవు. అయినా, అధ్యయనం ఈ క్రింది హాట్ స్పాట్స్ ను గుర్తించింది: తడి భూములు, రాతి గుంటలు, మరియు కృష్ణానది తీర ప్రాంతం.” అయినా, ఎస్ ఇఎస్ ఎ-ఇఎస్ ఎం ఎఫ్ లో అమరావతి కొరకు ప్రధాన ఇఐఎ-ఇఎంపి లో చేయబడిన సిఫారసులు లేవు, అవి జలాశయాల, తడి భూములు మరియు కృష్ణానదికి సంబంధించిన సిఫారసులు చేస్తుంది.	**యాజమాన్యం ప్రస్తుతం ముసాయిదా ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ ను సమీక్షిస్తోంది. సైటు-నిర్దిష్ట ఇఐఎలు, పెట్టుబడులుగా నిర్వహించి గుర్తించబడతాయి.** ఎస్ ఇ ఎస్ ఎ-ఇఎస్ ఎంఎఫ్ క్రింద ఏర్పాట్లు, తప్పనిసరి పర్యావర్ణ క్లియరెన్స్ పరిస్థితుల కంటే ఎక్కువ ఉన్నవి, జాతీయ పర్యావరణ చట్టాల క్రింద తెలుపబడ్డాయి. ప్రాజెక్ట్ అంశాలు రూపొందించినప్పుడు మరియు వాటి ఇఐఎలు సిద్ధం చేసినప్పుడు, ఎపిసిఆర్డిఎ వార్షు ఎటువంటి పరిస్థితులోనైనా కూడా, జాతీయ పర్యావరణ చట్టాలను పాటించాలి, అందుచేత, అది తన ఇఐఎ-ఇఎంపి లో చేయబడిన సిఫారసులను పరిగణనలోనికి తీసుకుంటుంది. ముసాయిదా ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ అనేది, ఇతర సమస్యలలో, వరదలు, జలాశయాల వినియోగం మరియు అటవీ భూమి వినియోగం లాంటి సంభావ్య ప్రాజెక్ట్ ప్రభావాలు పరిగణించి, ఏవైన ప్రతికూల ప్రభావాలను ఉపశమించడానికి చర్యలు తీసుకుంటుంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద పెట్టుబడులు, సైట్-నిర్దిష్ట ఆర్ఎపిలు, సైట్-నిర్దిష్ట ఇఐఎలు మరియు సైటు-నిర్దిష్ట ఇఎస్ ఎంపిల ను పాటిస్తుంది. యాజమాన్యం వారు ప్రస్తుతం ముసాయిదా ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ మరియు సైటు నిర్దిష్ట సంరక్షణ పత్రీకరణను సమీక్షిస్తున్నారు మరియు పత్రాలపై తుదినిర్ణయం తీసుకునే ముందుగా ఎపిసిఆర్డిఎ కు తమ వ్యాఖ్యలను తెలుపుతారు. అభర్థనదారులు లేవనెత్తిన ఆందోళనలు, తుది పత్రాలో పరిష్కరించబడ్డాయని, అవి ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించినవని యాజమాన్యం నిర్ధారించుకుంటుంది.
19	**యాజమాన్యంతో పూర్వ సంభాషణలు.** అభ్యర్థనదారులు ఎపిసిఆర్డిఎ, ప్రపంచ బ్యాంకు యాజమాన్యం మరియు ప్రపంచ బ్యాంకు జిఆర్ ఎస్ లకు వారి ఆందోళనల గురించి ఒక ఇమెయిల్స్ సరళితో మరియు సమావేశాల ద్వారా తెలిపారు (అనుబంధాలు ౧౨-౧౬ లను చూడండి). సిఆర్ డిఎ ఆహ్వానం తరువాత, కొంతమంది భూ స్వంతదారు రైతులు “ప్రజా సంప్రదింపు వర్క్షాప్” కు హాజరయ్యారు మరియు ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్పిఎఫ్ పై వారి ఆక్షేపణలను వ్యక్తీకరించారు. అయినా, పునరుద్ధరించబడిన ముసాయిదాలు, ప్రపంచ బ్యాంక్స్ వారి వెబ్ సైట్ లో పోస్ట్ చేయబడ్డాయి, వీటిలో, ప్రజా సంప్రదింప వర్క్షాప్ కు, పరిష్కరించబడని అభ్యర్థనదారుల ఆందోళనల రివైజ్డ్ పర్స్యూయెంట్ తెలుపబడింది. ప్రపంచ బ్యాంక్, అభ్యర్థనదారులు లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి ఇంకా ఎలాంటి చర్యలు తీసుకలేదు, ఇందులో ఎస్ఇఎస్ఏ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్పిఎఫ్ పై అనుబంధం ౧౫ లో తెలుపబడిన ఆక్షేపణలు కూడా ఉన్నాయి.	**సంరక్షణా పత్రాలు తుదిరూపు దాల్చుకునే సమయంలో వాటాదారుల ఆందోళనలు ఇంకా సమగ్రపరచబడతాయి. యాజమాన్యం వారు ఎపిసిఆర్డిఎ తో కలిసి పనిచేసి, తుది ఎస్ ఇఎస్ ఎం-ఇఎస్ ఎంఎఫ్ లోని నిర్దిష్ట వాటాదారుల ఆందోళనలను పరిష్కరిస్తుంది, ఇందులో అభ్యర్థనదారులు లేవనెత్తిన ఆందోళనలు కూడా తగినవిధంగా ఉంటాయి.** వాటాదారుల ద్వారా సంప్రదింపుల ప్రక్రియలో విన్న ఎంపికలు మరియు ఆందోళనలు, అంశం ౧౨ ల వివరించబడ్డాయి మరియు ఇవి అనేకరకాలుగా పరిష్కరించబడ్డాయి, ఇవి అంశం ౧౬ లో వివరించబడ్డాయి. ఆర్పిఎఫ్ గా పరిగణించబడిన సంప్రదింపుల అభిప్రాయాలు కూడా ఫైనలైజ్ చేయబడతాయి మరియు ఉప-అంశాలకు సంబంధించిన సైటు-నిర్దిష్ట ఆర్ఎపిలు సిద్ధం చేయబడతాయి. ప్రతిఒపాదిత ప్రాజెక్ట్ క్రింద ప్రాజెక్ట్ బాధిత జనాభాలెక్కలు అనేవి ౧౦ రోడ్ల కొరకు ఆర్ఎపి సిద్ధతలో ఒక భాగంగా కొనసాగుతున్నాయి. అదనపు సంప్రదింపులు వీటిలో భాగంగా తీసుకోబడతాయి

సం.	క్లెయిమ్	---
		ఆర్‌ఎపి సిద్ధత మరియు ముసాయిదా ఆర్‌ఎపిల వెల్లడించబడతాయి మరియు ప్రచురించబడతాయ.
20	**అభ్యర్థించబడిన ప్రమాణాలు.** అభ్యర్థనదారులు, ఇన్స్పెక్షన్ ప్యానల్ వారిని, పైన తెలుపబడిన విధాన ఉల్లంఘనలపై ఒక పరిశోధన జరపాలని అభ్యర్థిస్తారు మరియు ఈ ఉల్లంఘనలను సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మరియు అభ్యర్థనదారుల ఆందోళలనను పరిష్కరించాలని ప్రపంచ బ్యాంక్ యాజమాన్యాన్ని అభ్యర్థిస్తారు. అలాంటి దశలల్లో, ఇవి చేర్చబడి ఉంటాయి, కానీ వీటికే పరిమితం కాకుండా ఉంటాయి: - ప్రపంచ బ్యాంకు వారి అప్రైజల్ ప్రక్రియ ఆలస్యం మరియు ఎ ఎస్ సిసిపి పై పర్యవేక్షణకు స్వతంత్ర నిపుణులతో ఒక ప్యానల్ ఏర్పాటు మరియు అది ప్రపంచ బ్యాంక్ విధానాలు మరియు ప్రక్రియల ప్రకారం అమలు పరచునట్లుగా నిర్ధారించుకోండి. - ఎల్‌పిఎస్ పై సావధానత నిర్వహించడానికి బ్యాంక్ పద్ధతిని మార్చండి. ఓపి ౪.౧౨ పాటించకపవడం పరిష్కారం కోసం అవసరమైన దశలను గుర్తించగల ఎల్‌పిఎస్ యొక్క వాస్తవ స్వతంత్ర విశ్లేషణ కొరకు ఉల్లేఖనా నియమాలను బ్యాంక్ వారు అనుమతించాలి మరియు ఓపి ౪.౧౨ తో భవిష్య పాలన ఉండాలి, ఇందులో ఎల్‌పిఎస్ లోని పాల్గొనేవారికి చట్టపరమైన హామీలు కూడా ఉండాలి. - భూ స్వాధీన ప్రక్రియ, ప్రపంచబ్యాంకు విధానాలను పాటించునట్లుగా మరియు జాతీయ న్యాయవ్యవస్థ కు అనుకూలంగా నిర్ధారించుకోవాలి మరియు ప్రాజెక్ట్ కొరకు తుది పర్యావరణ మరియు సామాజిక పత్రికరణలో అభ్యర్థనదారుల ఆందోళనలు చేర్చబడునట్లుగా నిర్ధారించుకోవాలి. భవిష్య సంప్రదింపు ప్రక్రియ స్వేచ్చగా, నిజాయతిగా మరియు అర్థవంతమైన పద్ధతిలో నిర్వహించబడునట్లుగా నిర్ధారించకోవాలి.	**యాజమాన్యం దృష్టి ఇప్పటికీ ఎలా ఉందంటే, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధత అనేది బ్యాంక్ విధాన ఆవశ్యకతలను అనుసరిస్తుందని ఉంది**. అయినా, యాజమాన్యం, ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనను, అభ్యర్థనదారుల అభిప్రాయాలు మరియు ఆందోళలనను సమీక్షించడానికి మరియు పరిగణించడానికి ఒక అవకాశంగా పరిగణిస్తుంది. *యాజమాన్యం, ఋణగ్రహీతతో కలిసి ఒక కార్యాచరణ ప్రణాళికపై సమ్మతించి, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళలనలు పరిష్కరిస్తుంది.* క్రింద వివరించబడిన చర్యలు, ప్రాజెక్ట్ సిద్ధత సమయంలో, ఈ ఆందోళనలను పరిష్కరించడానికి తీసుకోబడతాయి. *బలవంతం మరియు అమలుపరచడంలోని ఇతర సమస్యలను పరిష్కరించడానికి సమాజ నియామకం మరియు పర్యవేక్షణ .* భూ స్వాధీనం మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్‌పై దాని సంభావ్య ప్రభావాల యొక్క సంక్లిష్ట స్వభావంతో, బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేసి, ఒక పౌర సలహా కమిటీని ఏర్పరుస్తారు, ఇందులో సంఘంలోని గుర్తించదగిన సభ్యులు మరియు బాహ్య నిపుణులు ఉంటారు, వీరు ఎపిసిఆర్‌డిఎ కు ఒక సలహా ప్యానల్ గా పనిచేసి, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అమలుపరచడాన్ని తెలుపుతారు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య ప్రతికూల ప్రభావాల ఉపశాంతిని తెలుపుతారు. ఇంకా, యాజమాన్యం ఇలా చేస్తుంది: • క్రియాశీలక మరియు బలవంత రహితంగా బహిరంగ వాటాదారుల నియామకం, అనేది ప్రాజెక్ట్ కోసం, బ్యాంక్ సహకారాన్ని ఒక ముందస్తు ఆవశ్యకత అని ప్రభుత్వానికి తెలపండి మరియు యాజమాన్యం, ప్రాజెక్ట్ డిజైన్ లలో వాటాదారుల ఇన్పుట్ ను తీసుకోవాలని ఆశిస్తుంది; • స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులు చేయడానికి ఒక స్వతంత్ర స్థానిక పక్షాన్ని నియమించి, ఏదైనా సంభావ్య బలవంతంపై అదనపు సమాచారాన్ని పొందండి; • బాధిత గ్రామాలకు తరచుగా వెళ్ళడానికి ఒక స్వతంత్ర స్థానిక నిపుణులను నిమయించి, ప్రాజెక్ట్ బాధిత ప్రజల ఆందోళనలను పర్యవేక్షించి, వీటిని బ్యాంక్ వారి దృష్టికి మరియు ఎపిసిఆర్‌డిఎ దృష్టికి తీసుకెళ్ళండి; • సిద్ధత మరియు పర్యవేక్షణ లక్ష్యాల తరచుదనాన్ని పెంచండి, అప్పుడు బ్యాంక్ వారు వాటాదారులను క్రియాశీలకంగా కలిసి, సాధారణ

మరియు సంభావ్య బలవంతంపు ఘటనలలోని అమలుపరచుట సమస్యలపై బ్యాంక్ సిబ్బంది సంభాషించడానికి వారికి ఎక్కువ అవకాశాలను అందించుటకు వీలవుతుంది;

ఒక దృఢమైన ప్రాజెక్ట్-స్థాయి ఇబ్బందుల పరిష్కార వ్యవస్థను ఏర్పరచడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయండి, దీనితో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సిద్ధత మరియు అమలుపరచుట సమయంల వాటాదారుల ఇన్పుట్ మరియు ఫిర్యాదులను సేకరించడానికి వీలవుతుంది.

ప్రాజెక్ట్ సిద్ధత. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క శక్తివంతమైన, దృఢమైన సిద్ధతను తుదివరకు నిర్ణయం తీసుకునే సమయంలో, ఈ క్రింది పత్రాలలో వాటిపై వాటాదారుని సంప్రదింపులతో పాటుగా కొనసాగించడానికి యాజమాన్యం కట్టుబడి ఉంది.

- ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద భూ స్వాధీన ప్రక్రియ విశ్లేషణతో పాటుగా ఆర్‌పిఎఫ్, ఎల్‌పిఎస్ తో సహా, సెటిల్మెంట్ మరియు ప్రాముఖ్య డొమైన్ సంప్రదింపులు జరిపి, అపాయాలు మరియు ప్రభావాల సంబంధిత అంచనా మరియు ఇవన్నీ ఎలా నిర్వహించబడాలి అనే అంశంపై జరిపింది.
- ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ , ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద అమరావతి నగరంలోపల ప్రతిపాదిత పెట్టుబడుల అంచనాతో సహా, సంబంధిత పర్యావరణ మరియు సామాజిక అపాయాలు మరియు ప్రభావాలు మరియు ఇవన్నీ ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఎలా పరిష్కరించబడతాయి అనే అంశం;
- కొనసాగుతున్న సంప్రదింపుల కొరకు ఒక ప్రణాళిక మరియు ఇబ్బందుల పరిష్కారం/పౌర నియామకం, స్పష్టమైన అభిప్రాయ వ్యవస్థలతో పాటుగా, ప్రాజెక్ట్ లో భాగంగా అమలుపరచబడాలి (ఫలితాల ఫ్రేంవర్క్ సూచికలతో సహా);
- ప్రాజెక్ట్ మరియు సంరక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహము.
- ప్రాజెక్ట్ మరియు సంరక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహము.

విధాన అనుసరణ. ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్ విధానాన్ని అనుసరించునట్లుగా నిర్ధారించుకొనుటకు, యాజమాన్యం ఇలా చేస్తుంది:

- బ్యాంక్ విధానం మరియు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ మధ్య ఏవైనా లోపాలను పరిష్కరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో మరియు తగినవిధంగా, తుది ఆర్‌పిఎఫ్ లో, ఎల్‌పిఎస్ తో, కలిసి పనిచేయాలి.
- ఎల్‌పిఎస్ యొక్క తుది తృతీయ పక్ష అంచనా నివేదికలోని సిఫారసులతో మరియు బ్యాంక్ కు గల అదనపు వ్యాఖ్యలపై ఎపిసిఆర్‌డిఎ ఎలా అంగీకరిస్తుందో, వాటిని

అమలుపరచాలి మరియు ఇతర ప్రాజెక్ట్ పత్రాలలో తగినవిధంగా సురక్షితంగా ఉంచాలి;

- ప్రాజెక్ట్ బాధిత భూయజమానుల కొరకు మరియు భూమిలేని కూలీల కొరకు, దుర్బల సమూహాల నైపుణ్యం పెంపొందించడంతో సహా, జీవనభృతి సహకారాన్ని జోడించుటకు గల పద్ధతులలో ఎపిసిఆర్‌డిఎ తో అంగీకరించాలి;
- తుది ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ నిర్దిష్ట వాటాదారుల ఆందోళనలను పరిష్కరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయడం
- ఇవి అభ్యర్థనదారుల ద్వారా తగినవిధంగా లేవనెత్తిన ఆందోళనలు.

సంప్రదింపులు మరియు సమాచారం. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఒక పెంపొందించబడిన సంప్రదింపు నుండి ప్రయోజనం పొందుతుంది మరియు
వాటాదారుల నియామక పద్ధతి.
అందుచేత, యాజమాన్యం ఇలా చేస్తుంది.

- ప్రాజెక్ట్ సంరక్షణ పత్రాలపై సంప్రదింపులను విస్తరించేడానికి, ఎందుకంటే అవి తుదిరూపు దాల్చబడుచున్నవి కాబట్టి, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ , ఆర్‌పిఎఫ్, సైట్-నిర్దిష్ట ఆర్ఎపిలు, సైట్-నిర్దిష్ట ఇఐఎలు మరియు సైట్-నిర్దిష్ట ఇఎస్ ఎంపిలతో సహా విస్తరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో పాటుగా పనిచేయాలి. ఇందులో వివిధరకాలుగా బాధితులైన ప్రజల విభాగాలతో ఫోకస్ గ్రూపు సంప్రదింపులు, అంటే చిన్న మరియు మార్జినల్ స్కేల్ రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు మరియు స్థానభ్రష్ట జనాభా వంటివారు ఉంటారు. ఇందులో, పూర్తి చేయబడిన సురక్షణా పత్రాలను పరిచయం చేయడానికి మరియు చర్చించడానికి ఒక వాటాదారుల వర్క్‌షాప్ కూడా ఉంటుంది, ఇంకా వాటాదారుల ఆందోళనలను వారెలా పరిష్కరిస్తారో మరియు కీలక సంరక్షణా సమస్యలు ఎలా నిర్వహించబడతాయో (ఉదాహరణకు, నష్టపరిహారం మరియు సామాజిక అభివృద్ధి మరియు నైపుణ్యం పెంపొందించుకొను పథకాలు) ఆ అంశాలు కూడా ఉంటాయి.
- అభ్యర్థనదారుల ద్వారా మరియు ఇతర వాటాదారుల ద్వారా భూ స్వాధీనం మరియు ఎస్ ఇ ఎస్ ఎ-ఇఎస్ ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ యొక్క తుది ముసాయిదాలలోని సంభావ్య పర్యావరణ ప్రభావాలకు సంబంధించి, లేవనెత్తబడిన ఆందోళనలను, తగినవిధంగా పరిష్కరించడానికి ఎపిసిఆర్‌డిఎ తో పనిచేయాలి.
- సంప్రదింపులు స్వేచ్ఛగా, నిజాయతీగా మరియు అర్థవంతంగా కొనసాగునట్లు నిర్ధారించుకోవడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయడం.

ఇబ్బందుల పరిష్కారం. శక్తివంతమైన ఇబ్బందుల ఉపశాంతి వ్యవస్థలు ప్రాజెక్ట్

		స్థాయిలవద్దే ఉండాలని, ఇవి ప్రాజెక్ట్ ద్వారా బాధితులైన ప్రజల ఆందోళనలను వినాలని మరియు తగినవిధంగా పరిష్కరించబడాలని యాజమాన్యం గుర్తిస్తోంది. యాజమాన్యం ఇలా చేస్తుంది: • ఒక ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ ఎం ఏర్పరచడానికి ఏపిసిఆర్డిఏ తో పనిచేయడంలో, ప్రాజెక్ట్ బాధిత ప్రజలు, ఇప్పటి బాధా ఉపశాంతి వ్యవస్థ వలన వారి సమస్య తీరలేదని భావిస్తున్న ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రాజెక్ట్ తో సంబంధం లేని సభ్యులు ఉంటారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు ఉపయోగించాల్సిన భూమి ప్లాట్ల యొక్క భూ యజమానులతో బ్యాంకువారి సురక్షణ విధానాల పరిధిలో, పర్యావరణ మరియు సామాజిక అపాయ నిర్వహణలో పరిష్కారాల్లు అన్వేషించుటకు మరియు మెరుగుదలలకోసం, మాట్లాడాలి.

అనుబంధం ౨. ఎల్‌పిఎస్ కొరకు మద్దతు లేఖ

AMARAVATI RAJADHANI SAMEEKARANA RAITHU SAMAKYA

(Reg. No. 261 of 2015)

4-204/1, Yadava Bazar, Neerukonda, Mangalagiri Mandal,
Guntur Dist., Andhra Pradesh, India.

Amaravati

May 15, 2017

To

Mrs Sona Thakur,
Senior Social Development Expert
Amaravati Sustainable Capital City Development Project
The World Bank,
Hindustan Times Building,
New Delhi.

Dear Mrs Sona Thakur ji,

Subject: World Bank Support to Amaravati, Request for fast tracking the process and safeguarding the interests of the LPS farmers of the Capital City - reg.

Greetings from Amaravati!!

Kindly recall the multiple discussions we had during your previous missions to Amaravati regarding the Capital City Development Project and World Bank assistance.

We have provided a detailed account of the enthusiasm, intent and passion of the members of the farmers community, cutting across cast, creed and religion and financial status, in our interactions with you and your team. We convey our gratitude for the time and patient hearing given to us in spite of your busy schedules.

AMARAVATI RAJADHANI SAMEEKARANA RAITHU SAMAKYA

(Reg. No. 261 of 2015)

4-204/1, Yadava Bazar, Neerukonda, Mangalagiri Mandal,
Guntur Dist., Andhra Pradesh, India.

We understand from the media articles as well as the documents available in the public domain that persons with vested interests having insignificant stakes in the Bank funded project area are attempting to derail the process of financial assistance by miscommunicating and providing misleading information. We are sure that the Bank officials had already personally examined the ground realities which indicate that the facts are otherwise.

You are probably aware that the returnable plot allotment has concluded in 22 out of 24 villages for over 50000 plots in a fair and transparent manner in the presence of pooling farmers and other stakeholders. It is a matter of pride for all of us that the entire process has concluded without any dissent or disturbance. This shows the willingness and commitment of the LPS community for the development of the Capital City.

We would also like to bring to your attention that our Organisation, 'Amaravati Rajadhani Sameekarana Raithu Samakya' (Federation of Amaravati Capital Land Pooling Farmers) represents more than 12000 individual members across all the 24 villages of the Capital City and along with their family members, represent over 70% of the total LPS community. In addition, together with another like minded association of LPS, we represent 98% of the total private land ownership of the Capital City. This is to bring the fact that those who are attempting to create misrepresentation are a miniscule of the remaining 2% of the farmers.

In conclusion, we request you to carefully examine the above facts on merit and expedite and fast track the World Bank assistance to ensure that the projects are grounded as soon as possible.

Thanking you,

(Dr. Madala Srinivas)
President
Ph: 98499 11139; 99404 44000

Encl: Certificate of Registration of our federation

Exhibit 5: Relevant Extracts of grounds from the Writ Petition WP No 632/2016 filed before Hon'ble Supreme Court of India

" ….

3. GROUNDS :

That the present Writ Petition is being filed on following amongst other grounds without prejudice to each other:-

A. Because in the name of voluntary pooling of land, the State authorities have adopted every coercive measure to ensure that even those farmers who are not willing to be part of the Land Pooling Scheme, surrender their land to the authorities.

..

..

E. Because the decision of the State Government to get hold of land by floating the Land Pooling Scheme is nothing but to evade the rigours of the newly enacted Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 and thereby depriving the right of the farmers to get fair compensation and resettlement.

F. Because in the name of the voluntary land pooling scheme, the concerned authorities are taking recourse to every trick to deprive the farmers and landless labourers of their livelihood, even by using force and coercion against such people who refuse to fall in line.

G. Because the State Government proposes to acquire about one lakh acres of land along the banks of River Krishna without there being any justification for the same, given the fertility of land. It is submitted that the acquisition/ surrender of such a large stretch of land poses serious threat to the food security of the country as a whole and effects the environment in river Krishna catchment area.

H. Because in the whole process, the State Government is discriminating between the land owners and the Dalits who have acquired rights over the land by way of assignment or grant. It is submitted that large chunk of the agricultural land in this region are being cultivated by the tenant farmers.

I. Because there is complete opaqueness in so far as the process of land pooling scheme and the future benefits that may accrue to the land owners. The whole scheme is quite speculative in nature and far from the reality.

J. Because thousands of farmers/labourers are opposing the land pooling method adopted by State Government and as such the State machineries are being used to create panic among people in order to ensure that neither public opinion is formed against the ill conceived scheme nor any serious protest/ agitation takes place, which is against the ethos of our Constitution.

K. Because more than one lakh agricultural labourers earn their livelihood given the fertility of land and once this area becomes commercial or non agricultural, such landless labourers are bound to face serious livelihood problems. Most of the agricultural workers hails from the weaker sections of society i.e. Dalits, O.B.Cs, tribals and women.

That the quantum of money involved in developing the 8460 sq kms large scale city creates several doubts. Lakhs of crores of rupees of public money and private investment are stated to be pumped in the biggest Green Field New Capital building process. Hence, there is lack of transparency on whole process right from identifying, acquiring the land, disbursement of package to farmers and affected people, construction of structures and allotment of development of costly land.

L. Because the Environment Clearance accorded by State Environment Impact Assessment Authority is under challenge before the Hon'ble National Green Tribunal.

..

..

I. Because there is complete opaqueness in so far as the process of land pooling scheme and the future benefits that may accrue to the land owners. The whole scheme is quite speculative in nature and far from the reality.

J. Because thousands of farmers/labourers are opposing the land pooling method adopted by State Government and as such the State machineries are being used to create panic among people in order to ensure that neither public opinion is formed against the ill conceived scheme nor any serious protest/ agitation takes place, which is against the ethos of our Constitution.

K. Because more than one lakh agricultural labourers earn their livelihood given the fertility of land and once this area becomes commercial or non agricultural, such landless labourers are bound to face serious livelihood problems. Most of the agricultural workers hails from the weaker sections of society i.e. Dalits, O.B.Cs, tribals and women.

That the quantum of money involved in developing the 8460 sq kms large scale city creates several doubts. Lakhs of crores of rupees of public money and private investment are stated to be pumped in the biggest Green Field New Capital building process. Hence, there is lack of transparency on whole process right from identifying, acquiring the land, disbursement of package to farmers and affected people, construction of structures and allotment of development of costly land.

L. Because the Environment Clearance accorded by State Environment Impact Assessment Authority is under challenge before the Hon'ble National Green Tribunal.

Exhibit 6: Judgment of The Hon'ble Supreme Court in the above matter WP 632/2016 dated 21.08.2016

ITEM NO.22 COURT NO.1 SECTION PIL (W)

S U P R E M E C O U R T O F I N D I A
RECORD OF PROCEEDINGS

Writ Petition(s)(Civil) No(s). 632/2016

A.B.K. PRASAD & ORS. Petitioner(s)

VERSUS

UNION OF INDIA & ORS. Respondent(s)

With I.A.No.1 - Appln. For permission to file addl. Documents.

Date : 12/08/2016 This petition was called on for hearing today.

CORAM :
HON'BLE THE CHIEF JUSTICE
HON'BLE MR. JUSTICE A.M. KHANWILKAR
HON'BLE DR. JUSTICE D.Y. CHANDRACHUD

For Petitioner(s) Mr. Aruneshwr Gupta,Adv.
Mr. D. Mahesh Babu,Adv.
Mr. Srvan Kumar,Adv.

For Respondent(s)

UPON hearing the counsel the Court made the following

O R D E R

Heard.

We do not see any merit in this writ petition, which is hereby dismissed.

Applications, if any, shall also stand disposed of.

(MAHABIR SINGH) COURT MASTER

(VEENA KHERA) COURT MASTER

అనుబంధం ౪. సంప్రదింపు వర్క్‌షాప్ పై స్థానిక మాధ్యమ కవరేజ్

ఆంధ్ర జ్యోతి (తెలుగు) మరియు ద హిందు (ఆంగ్లము) లో ౩౧వ డిసెంబర్ ౨౦౧౬ లో, ఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ యొక్క వెల్లడింపుకు సంబంధించిన సార్వజనిక ప్రకటనల పత్రికా క్లిప్పింగులు



HINDU - 31/12/2016

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada-520002 (A.P.)
Ph : 0866-2577475, Website : www.crda.ap.gov.in

PUBLIC NOTICE

Draft Strategic Environmental & Social Assessment - Environmental and Social Management Framework (SESA-ESMF), and Draft Resettlement Policy Framework (RPF) documents are available on the CRDA website. In this regard the concerned experts and stakeholders including Public and NGOs are invited to submit their suggestions/ concerns within 15 days from the date of this publication, on the drafts for incorporation for effective and impact less implementation of the Projects with World Bank's financial assistance. For further details please visit our website:www.crda.ap.gov.in

Sd/-Commissioner, APCRDA, Vijayawada

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ
లెనిన్‌సెంటర్, గవర్నర్‌పేట, విజయవాడ-520002 (ఎ.పి.)
ఫోన్ నెం:0866-2577475, Website: www.crda.ap.gov.in

పబ్లిక్ నోటీస్

పర్యావరణ, సామాజిక ముదింపుల వ్యూహాత్మక ముసాయిదా, పర్యావరణ, సామాజిక నిర్వహణ ఫ్రేంవర్క్ (ఎస్.ఇ.ఎస్.ఎ-ఇ.ఎస్.ఎం.ఎఫ్.) మరియు పునరావాస విధాన ఫ్రేంవర్క్ (ఆర్.ఎఫ్.పి.) ముసాయిదా డాక్యుమెంట్లు సి.ఆర్.డి.ఎ. వెబ్‌సైట్ (www.crda.ap.gov.in) లో సందర్శన కోసం ఉంచడం జరిగింది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో ప్రాజెక్టులను ప్రభావవంతంగా అమలుపరిచేందుకు ఆయా రంగాల నిపుణులు, భాగస్వాములు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు తమ సూచనలు, సలహాలను ఈ ముసాయిదాలో చేర్చేందుకు ఈ నోటీసు వెలువడిన 15 రోజులలోపు పంపాల్సిందిగా కోరడమైనది.

సం/-కమీషనర్, ఎ.పి.సి.ఆర్.డి.ఎ., విజయవాడ

౧౯ జనవరి ౨౦౧౭న నిర్వహించిన వర్క్‌షాప్ కు సంబంధించిన సార్వజనిక ప్రకటన ఆంగ్ల దిన పత్రిక, డెక్కన్ క్రానికల్, తేదీ. ల సార్వజనిక ప్రకటన ౧౭-౦౧-౨౦౧౭

Deccan Chronicle on 17-01-2017

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada-520002 (A.P.)
Ph : 0866-2577475, Website : www.crda.ap.gov.in

PUBLIC NOTICE

The Workshop on the documents viz., Draft Strategic Environmental & Social Assessment - Environmental and Social Management Framework (SESA-ESMF); Draft Resettlement Policy Framework (RPF); Social Impact Assessment - Resettlement Action Plan for 7 sub-arterial Roads and the Environmental Impact Assessment and Environmental Management Plan for 7 sub-arterial roads will be held on 19th January 2017 at 9.30 AM at APCRDA - Thulluru Office, Guntur District, Andhra Pradesh.

In this regard, concerned experts are invited to participate in the above workshop for consultation and detailed discussions on the above mentioned draft documents. The suggestions / concerns raised in the workshop will be incorporated in these documents for effective and impactless implementation of the projects with the support of World Bank. For details, please visit our website: www.crda.ap.gov.in

Sd/-
Commissioner, APCRDA

తెలుగు దిన పత్రిక, సాక్షి, తేది, లో సార్వజనిక ప్రకటన. ౧౭-౦౧-౨౦౧౭

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY

Lenin Center, Governorpet, Vijayawada-520002 (A.P.)
Ph : 0866-2577475, Website : www.crda.ap.gov.in

PUBLIC NOTICE

The Workshop on the documents viz., Draft Strategic Environmental & Social Assessment - Environmental and Social Management Framework (SESA-ESMF); Draft Resettlement Policy Framework (RPF); Social Impact Assessment - Resettlement Action Plan for 7 sub-arterial Roads and the Environmental Impact Assessment and Environmental Management Plan for 7 sub-arterial roads will be held on 19th January 2017 at 9.30 AM at APCRDA - Thulluru Office, Guntur District, Andhra Pradesh.

In this regard, concerned experts are invited to participate in the above workshop for consultation and detailed discussions on the above mentioned draft documents. The suggestions / concerns raised in the workshop will be incorporated in these documents for effective and impactless implementation of the projects with the support of World Bank. For details, please visit our website: www.crda.ap.gov.in

Sd/-
Commissioner, APCRDA

సాక్షి
SAKSHI TELUGU DAILY
Tue, 17 January 2017
epaper.sakshi.com//c/16149892

౧౯ జనవరి ౨౦౧౭న నిర్వహించబడిన వర్క్‌షాప్ పై ప్రింట్ మీడియా కవరేజ్ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ & ఆర్‌పిఎఫ్ పత్రాలపై దినపత్రిక క్లిప్పింగ్స్

సందేహాలపై సలహాలు

- ముసాయిదా మాస్టర్‌ప్లాన్‌పై రైతుల అభ్యంతరాల
- పరిష్కారాలు చూపించిన సాంకేతిక కమిటీ

గుంటూరు, ఆంధ్రజ్యోతి: అమరావతి రాజధాని నగరంలో రైతుల నుంచి సలహాలు, అభ్యంతరాలు స్వీకరించిన సాంకేతిక బృందం వాటన్నింటిని క్రోడీకరించింది. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ జీవీ రఘు, ఏపీసీఆర్‌డీఏ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ రామకృష్ణారావు, డెవలప్‌మెంట్ డైరెక్టర్ పీ రాముడు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ టీ రామచంద్రయ్య, ప్రిన్సిపల్ ప్లానర్ వీపీఎల్ఎన్ శర్మ, రవాణా విభాగం ప్రిన్సిపల్ ప్లానర్ ఎస్ అరవింద్, ప్లానింగ్ అధికారి సీహెచ్ పీ సాంబశివరావు, జీ నాగేశ్వరరావులు రాజధానిలోని అన్ని గ్రామాల్లో పర్యటించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. అమరావతి రాజధాని నగర ముసాయిదా మాస్టర్‌ప్లాన్‌పై సేకరించిన రైతుల అభ్యంతరాలు, సలహాలు, వాటిపై కమిటీ సిఫార్సులతో కూడిన నివేదికను ప్రభుత్వానికి అందజేశారు.

నేలపాడు

రైతులు: ప్రతిపాదిత రోడ్డు నెట్‌వర్కు సర్వే నెంబర్ 90లో శ్మశానవాటిక మీదగా ఉంది.

సాంకేతిక కమిటీ: అది ప్రతిపాదిత కలెక్టర్ రోడ్డు. రోడ్డుని రీఎలైన్‌మెంట్ చేయండి.

రైతులు: బలహీన వర్గాల ఇళ్ల పథకం కింద పక్కా గృహాలు నిర్మించాలి.

సాంకేతిక కమిటీ: ఈ విజ్ఞప్తిని తప్పక పరిగణనలోకి తీసుకొంటారు.

రైతులు: సర్వే నెంబర్ 91లోని వాటర్ ట్యాంక్‌ను అలానే ఉంచాలి.

సాంకేతిక కమిటీ: చెరువు మొత్తాన్ని కాపాడాలి.

రైతులు: మాకు ఇచ్చే ప్లాట్లు గ్రామానికి ఉత్తరం వైపున ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: ఉత్తరం భాగం రాయపూడి కోసం రిజర్వు చేశారు. గ్రామ పరిధిలోనే రైతులకు ప్లాట్ల కేటాయింపు జరిగింది.

నీరుకొండ

రైతులు: మాకు ఇచ్చే ప్లాట్లు లోతట్టు ప్రదేశానికి 500 మీటర్ల దూరంలో ఇవ్వాలి. సర్వే నెంబర్లు 18, 414, 415, 378, 379, 353, 358లో ప్లాట్లు ఇవ్వొద్దు.

సాంకేతిక కమిటీ: రైతులకు ఇచ్చే భూములు ఎత్తు ప్రదేశాల్లో ఇవ్వాలి.

లింగాయపాలెం

రైతులు: సీ3, సీ4, సీ6గా మార్కింగ్ చేసిన కమర్షియల్ జోన్లలో ప్లాట్లు ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. రైతులు సీడ్, ఆర్థిక ప్రాంతంలో ప్లాట్లు కోరుతున్నారు.

రైతులు: గ్రామాన్ని తరలిస్తారన్న సందేహాలు ఉన్నాయి.

సాంకేతిక కమిటీ: మాస్టర్‌ప్లాన్‌లో అలాంటి ప్రతిపాదన ఏదీ లేదు.

ఉద్దండ్రాయునిపాలెం

రైతులు: కృష్ణానది కరకట్టను నాలుగు వరుసల రహదారిగా విస్తరించాలి.

సాంకేతిక కమిటీ: సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయించాలి.

రైతులు: జరీబు భూముల్లోనే మాకు ప్లాట్లు ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: పరిగణనలోకి తీసుకోవచ్చు.

ఐనవోలు

రైతులు: మేజర్ రోడ్డు గ్రామాన్ని నాలుగు ముక్కలుగా విభజిస్తున్నాయి.

సాంకేతిక కమిటీ: దీనిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదు. గ్రామాన్ని వీలైతే వేరొక ప్రదేశంలోకి తరలించాలి.

రైతులు: వెలగపూడిలో రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: వాణిజ్య ప్లాట్ల విషయంలో రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవచ్చు. నివాస ప్లాట్లు మాత్రం గ్రామంలోనే ఇవ్వండి.

రైతులు: సర్వే నెంబర్ 79లోని చెరువు, హైస్కూల్‌ని పరిరక్షించాలి.

సాంకేతిక కమిటీ: రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోండి.

రైతులు: ప్రతిపాదిత రోడ్డు జంక్షన్ సర్వే నెంబర్ 88/7లోని శ్మశానవాటిక మీదగా ఉంది.

సాంకేతిక కమిటీ: శ్మశానవాటికని వేరొక ప్రదేశంలోకి మార్చండి.

వెలగపూడి

రైతులు: సర్వే నెంబర్ 163లో ఒక ఎకరం భూమిని గ్రేవ్‌యార్డుకు కేటాయించాలి.

సాంకేతిక కమిటీ: రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొంటూ ఆర్3ని రీజోన్ చేయాలి.

సాధారణ అభ్యంతరాలు, సలహాలు

రైతులు: గ్రామకంఠం విస్తీర్ణాన్ని విస్తరించాలి.

సాంకేతిక కమిటీ: జిల్లా కలెక్టర్ నిర్ణయించాలి

రైతులు: రోడ్డు విస్తరణలో కోల్పోయే భూములకు నష్టపరిహారాన్ని ప్రకటించాలి.

సాంకేతిక కమిటీ: ప్రభుత్వం విధివిధానాలు రూపొందించాలి.

రైతులు: డెవలప్‌మెంట్ పర్మిట్ ఫీజులు మినహాయించాలి.

సాంకేతిక కమిటీ: ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలి.

రైతులు: గన్నవరం విమానాశ్రయం విస్తరణ కోసం ఇచ్చిన భూములకు సంబంధించిన రైతులకు అమరావతి రాజధాని నగరంలో భూములు ఇవ్వరాదు.

సాంకేతిక కమిటీ: ప్రభుత్వం నిర్ణయం చేయాలి.

రైతులు: ద్వీపాల అభివృద్ధి బలహీన వర్గాలను ప్రభావితం చేస్తుంది.

సాంకేతిక కమిటీ: ప్రభుత్వం పాలసీ ప్రకారం నిర్ణయం తీసుకోవాలి.

కురగల్లు

రైతులు: సర్వే నెం.223లో ఆర్3గా మార్కింగ్ చేసిన జోన్‌లో శ్మశాన వాటిక ఉంది. సర్వే నెం.189, 213, 214లో చెరువులు, కుంటలు ఉన్నాయి.

సాంకేతిక కమిటీ: శ్మశానవాటికలు, చెరువులు రెవెన్యూ రికార్డుల ప్రకారం అలానే ఉంచాలి. కొత్త టౌన్‌షిప్, వరద నియంత్రణలో భాగంగా సమగ్ర సర్వే జరపాలి.

రైతులు: మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఉద్యానవన భూములు మీదుగా ఉండటం అభ్యంతరకరం.

సాంకేతిక కమిటీ: పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదు.

మంగళగిరి

రైతులు: అమరావతి టౌన్‌షిప్‌కు ఎదురుగా మంగళగిరి మునిసిపల్ ఏరియా నుంచి లాజిస్టిక్ హబ్‌ని తొలగించాలి.

సాంకేతిక కమిటీ: రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలి.

శాకమూరు

రైతులు: ప్రతిపాదిత కాలువ సర్వే నెంబర్ 71లోని శ్మశానవాటిక మీదగా ఉంది.

సాంకేతిక కమిటీ: కాలువని రీఎలైన్‌మెంట్ చేయాల్సిందిగా సూచిస్తాం.

రైతులు: సర్వే నెంబర్ 38, 46లో చెరువు ఉంది.

సాంకేతిక కమిటీ: నివాస, వాణిజ్య ప్లాట్ల కోసం చెరువుని మినహాయించాలి.

రైతులు: సర్వే నెంబర్ 107లో రోడ్డు నిర్మాణం కారణంగా నిరాశ్రయులైన వారికి గ్రామకంఠం పక్కనే ఇళ్లు ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలి.

రైతులు: గ్రామం మీదుగా ప్రతిపాదించిన రోడ్డుని మార్చాలి.

సాంకేతిక కమిటీ: ఇది మేజర్ ఆర్టీరియల్ రోడ్డు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదు.

అనంతవరం

రైతులు: గ్రామకంఠం మీదుగా ఎలైన్ చేసిన రోడ్డును రీఎలైన్‌మెంట్ చేయాలి

సాంకేతిక కమిటీ: ఇది అమరావతి రాజధాని నగరానికి మూలన ఉన్నందున పరిగణనలోకి తీసుకోవచ్చు. రీఎలైన్‌మెంట్ టీటీడీ ఆలయ అభివృద్ధిని కనెక్టు చేస్తుంది.

రైతులు: సర్వే నెంబర్ 221లోని కొండను టీటీడీకి స్వాధీనపరిచారు.

సాంకేతిక కమిటీ: విద్యుత్ ఉప కేంద్రం, దేవాలయం విస్తీర్ణాన్ని మార్కింగ్ చేసి వాటి వరకే మినహాయించాలి.

రైతులు: సర్వే నెంబర్ 210లోని కొండ (చర్చి) ఉంది. దానిని ఆర్3గా మార్కింగ్ చేశారు.

సాంకేతిక కమిటీ: దీనిని పీ2గా జోనింగ్ చేయాలి.

రైతులు: సర్వే నెంబర్ 209లో చెరువు ఉన్నప్పటికీ ఆర్3గా మార్కింగ్ చేశారు.

సాంకేతిక కమిటీ: దీనిని పీ3గా రీజోన్ చేయాలి.

రైతులు: సర్వే నెంబర్ 39లోని శ్మశానవాటిక మీదగా రోడ్డు నెట్‌వర్కుని ప్రతిపాదించారు.

సాంకేతిక కమిటీ: రీఎలైన్‌మెంట్ చేయండి.

రైతులు: సర్వే నెంబర్ 37లో కొంత భాగాన్ని ఆర్3గా మార్కింగ్ చేశారు. అయితే అందులో దేవాలయం, మసీదు ఉన్నాయి.

సాంకేతిక కమిటీ: ఆర్3ని అక్కడి నుంచి తొలగించాలి.

రైతులు: సర్వే నెంబర్ 177లో చెరువు ఉన్నది.

సాంకేతిక కమిటీ: జూనియర్ కళాశాల, ప్రాథమిక పాఠశాల విస్తీర్ణాలను సర్దుబాటు చేయాలి. ఆర్3లో చెరువు ఉండరాదు.

దొండపాడు, పిచ్చుకలపాలెం

రైతులు: పిచ్చుకలపాలెం ఎస్సీ కాలనీ దొండపాడులో కలిపేయాలి.

సాంకేతిక కమిటీ: రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవచ్చు.

రైతులు: సర్వే నెంబర్ 87లోని భూమి చెరువు పోరంబోకు భూమిని పారిశ్రామిక జోన్‌గా మార్కింగ్ చేశారు.

సాంకేతిక కమిటీ: చెరువుని ఉంచాల్సిన అవసరం లేదు.

రైతులు: ప్రతిపాదిత కూడలి చెరువుకు ఇబ్బందికరంగా మారింది.

సాంకేతిక కమిటీ: కొద్ది మార్పులతో రీఎలైన్‌మెంట్ చేయొచ్చు.

రైతులు: జాయింట్ ప్లాట్లు మాకు పిచ్చుకలపాలెంలో ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: పరిగణనలోకి తీసుకోవాల్సిన పని లేదు. భూయజమానులకు అదే గ్రామంలో ఇవ్వాలి.

రైతులు: సర్వే నెంబర్ 18/ఏ, 21, 22, 23, 26, 30, 44(కొంతభాగం)లో నిరాశ్రయులయ్యే వారికి వేరొక చోట భూములు ఇవ్వాలి.

సాంకేతిక కమిటీ: చట్టం ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలి.

ఆంధ్రజ్యోతి Tue, 03 January 2017
epaper.andhrajyothy.com//c/15837192

రాజధాని ప్రాంతంలో ప్రపంచబ్యాంక్ పథకాలు

ఈనాడు, అమరావతి: నవ్యాంధ్ర రాజధాని అమరావతి పరిధిలో ప్రపంచబ్యాంకు రుణంతో పలు పథకాలు చేపట్టనున్నారు. రహదారులు, కాలువలు తదితర నిర్మాణ పనులను రాజధాని ప్రాంతంలో చేపట్టనున్నారు. ఇందుకోసం జరప తలపెట్టిన స్థల సేకరణకు పునః పరిష్కార విధాన ముసాయిదా పత్రం, అలాగే అమరావతిలో పర్యావరణ, సామాజిక మదింపు, పర్యావరణ సామాజిక నిర్వహణకు సంబంధించిన ముసాయిదా పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) విడుదల చేసింది. ఈ పత్రాలను ప్రజల సందర్శనార్థం ఆ సంస్థ వెబ్‌సైట్‌లో ప్రకటించింది. రాజధాని కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే భూ సమీకరణ విధానం ద్వారా భూములు సేకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రపంచబ్యాంకు రుణంతో పలు నిర్మాణ పనులను చేపట్టనుంది. ఈ పనులకు సంబంధించి స్థల సేకరణకు సంబంధించి పునః పరిష్కారం(రీ సెటిల్‌మెంట్) ప్రక్రియ, పర్యావరణంపై ప్రభావాలకు సంబంధించి ఈ ముసాయిదా పత్రాలను రూపొందించింది.

అదనపు పరిహారం!

అభివృద్ధిలో మాకూ భాగం కావాలి

జవాబుదారీ వ్యవస్థ ఏర్పాటుచేయాలి

ఇళ్లు కోల్పోతున్న వారికి ఎక్కువ పరిహారం

యువతకు స్థానికంగా ఉద్యోగావకాశాలు

ప్రజాభిప్రాయ సేకరణలో రాజధాని రైతుల డిమాండ్లు

ఈనాడు అమరావతి

"రాజధానిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో రైతుల్ని భాగస్వాముల్ని చేయాలి. ఇక్కడ ఏర్పాటయ్యే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో స్థానిక యువతకు వారి విద్యార్హతల్ని బట్టి ఉద్యోగాలు ఇవ్వాలి. అమరావతిలో ఐటీకి పెద్దపీట వేయాలి. రైతులకు ఇస్తున్న, సీఆర్‌డీఏ వద్ద ఉన్న స్థలాల విలువను ప్రైవేటు సంస్థతో పారదర్శకంగా మదింపు చేయించాలి. దాని (మిగతా 13లో)

అదనపు పరిహారం!

(మొదటిపేజీ తరువాయి) ప్రకారం విలువ నిర్ణయించాలి. సీఆర్‌డీఏ వద్ద ఉన్న భూముల్ని ప్రైవేటు సంస్థలకు తక్కువ ధరకు ఇస్తూ పోతే, రైతుల భూములకు మెరుగైన ధర రాదు. ప్రైవేటు సంస్థలకు అవసరం మేరకే భూములివ్వాలి. ఒకవేళ భారీగా తీసుకున్నా.. భూములను ఆ సంస్థ గడువులోగా వినియోగంలోకి తేకపోతే వెనక్కు రాబట్టేలా నిబంధనలు ఉండాలి" ఇలాంటి అనేక సూచనలు, డిమాండ్లు రాజధాని ప్రాంత రైతుల నుంచి వచ్చాయి. రాజధానిలో రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రపంచబ్యాంకు రూ.3200కోట్ల రుణం ఇస్తున్న నేపథ్యంలో.. చేపట్టే ప్రాజెక్టులకు సంబంధించిన పర్యావరణ, సామాజిక ప్రభావం, ముసాయిదా పునరావాస విధానంపై రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(సీఆర్‌డీఏ) గురువారం తుళ్లూరులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించింది. దీనికి సీఆర్‌డీఏ అధికారులు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు.

పునరావాస ప్యాకేజీ ఇలా..!

రాజధానిలో ఏడు ప్రధాన రహదారుల నిర్మాణం వల్ల వివిధ గ్రామాల్లో 461 ఇళ్లు దెబ్బతింటున్నాయని సీఆర్‌డీఏ జాయింట్ డైరెక్టర్(ఎస్టేట్స్) మోహనరావు తెలిపారు. ఇళ్లు కోల్పోతున్న వారికి ఇవ్వనున్న పరిహారం గురించి వివరించారు. గ్రామకంఠాల పరిధిలో భూములు కోల్పోతున్న వారికి దానికి సమానమైన స్థలాన్ని సీఆర్‌డీఏ వేరేచోట ఇస్తుంది. ఇళ్లు పోతుంటే దాని విలువను రోడ్లు భవనాల శాఖ ఇంజినీర్లు అంచనా కడతారు. రెట్టింపు విలువను ఇంటి యజమానికి పరిహారంగా ఇస్తారు. దీనికి అదనంగా ఐఏవై పథకం కింద రూ.2.75 లక్షలు కూడా అందజేస్తారు. ఇల్లు కోల్పోతున్న కుటుంబం మరో ఇంటికి మారడానికి రూ.50 వేలు ఇస్తారు. కుటుంబానికి రూ.2,500 చొప్పున పదేళ్ల పాటు పింఛను ఇస్తారు. కుటీర పరిశ్రమలు, చేతివృత్తుల వారు ఉంటే.. వారు మళ్లీ అలాంటి షెడ్లు వేసుకోవడానికి రూ.25 వేలు, మూలధనం కింద మరో రూ.25 వేలు అందజేస్తారు. ఏడు ప్రధాన రహదారుల నిర్మాణానికి 850 ఎకరాల భూమి అవసరం అవుతోంది. దీనిలో గ్రామాల్లో 23 ఎకరాలు ఉంది. 50 ఎకరాలు భూసేకరణ ద్వారా తీసుకోవలసి ఉందని మోహనరావు తెలిపారు. పర్యావరణ, సామాజిక ప్రభావం గురించి సీఆర్‌డీఏ డైరెక్టర్(స్ట్రాటజీ) శాస్త్రి వివరించారు.

రెండింతలు ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న రైతుల ప్రధాన డిమాండ్లు ఇలా..

1. గ్రామాల్లో కోల్పోతున్న భూమికి రెండింతలు ఎక్కువ ఇవ్వాలి.
2. రోడ్ల నిర్మాణం వల్ల పోతున్న వాటిలో ఇటీవలే నిర్మించిన ఆధునిక భవంతులు ఉన్నాయి. రోడ్లు భవనాల శాఖ అంచనాలు ఇక్కడ సరిపోవు. ఎక్కువ మొత్తం ఇవ్వాలి.
3. కొండవీటి వాగు ముంపు నివారణ చర్యల గురించి రైతులకు స్పష్టతనివ్వాలి.
4. కృష్ణా కరకట్టను 200 అడుగులు వెడల్పు, ఒకటిన్నర మీటర్ల ఎత్తు పెంచాలి.
5. రాజధానిలో నిర్మిస్తున్న ప్రధాన అనుసంధాన రహదారి, నేలపాడు లేఅవుట్‌లో వేస్తున్న రహదారుల నాణ్యతపై భరోసా ఇవ్వాలి.
6. రైతులకు జవాబుదారీగా ఉండే వ్యవస్థను ఏర్పాటుచేయాలి. రైతు సమస్యలను పరిష్కరించే సమీకృత సేవాకేంద్రం ఏర్పాటుచేయాలి.

రాజధాని రహదారులకు ప్రపంచబ్యాంకు సహకారం

తుళ్లూరు, న్యూస్‌టుడే: నూతన రాజధాని అమరావతిలో తొలిదశగా నిర్మించే రహదారుల నిర్మాణానికి ప్రపంచబ్యాంకు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చిందని ఏపీ సీఆర్‌డీఏ పర్యావరణ విభాగం సంచాలకులు జేఎస్ఆర్‌కే శాస్త్రి తెలిపారు. తుళ్లూరులో ఏపీ సీఆర్‌డీఏ సిటీ కార్యాలయం ఆవరణలో గురువారం పర్యావరణ ముసాయిదా, సామాజిక అంచనాపై రాజధానిలోని 29గ్రామాల ప్రజలు, రైతులు, మేధావులతో అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమానికి ప్రపంచబ్యాంకు నుంచి ఐదుగురు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎస్ఆర్‌కే శాస్త్రి మాట్లాడుతూ రాజధాని అమరావతి నిర్మాణ పనులకు రాష్ట్రప్రభుత్వం ప్రపంచబ్యాంకు సహాయాన్ని కోరిందని తెలిపారు. రహదారుల నిర్మాణానికి రూ.3200 కోట్ల ఆర్థిక సాయం చేసేందుకు ప్రపంచబ్యాంకు ముందుకు వచ్చిందని తెలిపారు. రాజధాని అమరావతిలో నిర్మించే వివిధ అభివృద్ధి పనులపై ప్రజల నుంచి అభిప్రాయసేకరణ చేపట్టామని చెప్పారు. కొండవీటివాగు ముంపునివారణ, రహదారుల అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి కనీసం రూ.40వేల కోట్ల నిధులు అవసరమైతే ప్రపంచబ్యాంకు పదిశాతం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే రాజధాని ప్రతిపాదిత గ్రామాల్లోని ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకొన్నామని చెప్పారు. ఏపీ సీఆర్‌డీఏ ఎస్టేట్ డైరెక్టర్ మోహనరావు మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి 34వేల ఎకరాలు సేకరించినట్లు చెప్పారు. గ్రామకంఠాలను భూ సమీకరణ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న గ్రామాలను కొత్తగా నిర్మించే రాజధాని నగరస్థాయికి అభివృద్ధి చేయనున్నారని చెప్పారు. కొండవీటి వాగును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి రాజధాని అవసరాలకు నీటిని వినియోగించే ప్రాజెక్టును రూపొందిస్తామని చెప్పారు. రహదారుల నిర్మాణంలో నష్టపోయే బాధితులకు స్థలానికి స్థలం, భవనాలు నష్టపోతే రెండింతల పరిహారం ఇస్తామని తెలిపారు. రహదారుల విస్తరణలో ఇళ్లు కోల్పోయే వారికి కేంద్రరాష్ట్రప్రభుత్వాల సహకారంతో గృహ నిర్మాణ పథకం మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టరు బీఎల్ చెన్నకేశవరావు, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు, సీఆర్‌డీఏ అధికారులు, రైతులు పాల్గొన్నారు. వివిధ గ్రామాలకు చెందిన బెల్లంకొండ నరసింహారావు, మల్లెల హరేంద్రనాథ్ చౌదరి, మల్లెల శేషగిరిరావు, మాదల శ్రీనివాస్, ధనేకుల రామారావు, ముప్పవరపు కృష్ణారావులతో పాటు ఇతర గ్రామాల రైతులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు.

ఏపీ సీఆర్‌డీఏ పర్యావరణ విభాగం సంచాలకులు జేఎస్ఆర్‌కే శాస్త్రి

మాట్లాడుతున్న జేఎస్ఆర్‌కే శాస్త్రి, అభిప్రాయం వ్యక్తం చేస్తున్న హరేంద్రనాథ్‌చౌదరి

రాజధాని నిర్మాణ కమిటీలో రైతుల భాగస్వామ్యం ఏదీ?

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో గందరగోళం ఏర్పడింది. రాజధాని నిర్మాణానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సీఆర్‌డీఏ అధికారులు కోరారు. ఒక్కో గ్రామం నుంచి రైతులు తమ అభిప్రాయాలు వివరిస్తున్నారు. రాయపూడి నుంచి మల్లెల శేషగిరిరావు రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలు ప్రస్తావించారు. ఇంత పెద్ద ప్రాజెక్టులో రైతులకు ప్రాధాన్యం లేకుండా పోయిందని, రాజధాని నిర్మాణకమిటీలో రైతులను భాగస్వామ్యం లేకుండా చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం 33వేల ఎకరాలు ఇస్తే తగిన ప్రాధాన్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ల్యాండ్‌పూలింగ్‌పై ఇంతవరకు స్పష్టతలేదన్నారు. ఇప్పటివరకు 20 గ్రామాల రైతులకు ప్లాట్లు కేటాయిస్తూ అధికారులు ఇస్తున్న ధ్రువపత్రం ఎందుకూ పనికిరాదని అన్నారు. ఇప్పుడు ప్రపంచ బ్యాంకు నిధులు కేటాయిస్తుందని చెబుతున్నారు. మనప్రాంతాన్ని వారి గుప్పెట్లో పెట్టుకోవడానికే నిధులు కేటాయిస్తున్నారని చెబుతుండగా సభలో గందరగోళం ఏర్పడింది. తుళ్లూరు, దొండపాడు గ్రామాలకు చెందిన పలువురు ప్రపంచబ్యాంకు నిధులు వస్తుంటే వద్దనడానికి మీరెవరంటూ ఎదురుతిరిగారు. దీంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి సీహెచ్ బాబూరావు, సీఐటీయూ నాయకులు జొన్నకూటి నవీన్ ప్రకాష్, రాజధాని యువజన సంఘం కార్యదర్శి లెనిన్, తెదేపా నాయకులు దామినేని శ్రీనివాసరావు, ధనేకుల సుబ్బారావు, పరిటాల రవి, జూజాల చలపతిరావు, కాకుమాను చెన్నారావు, లంక సుధాకరరావు, మల్లెల హరేంద్రనాథ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అభిప్రాయ సేకరణలో గందరగోళం

సభలో పరస్పరం వాగ్వాదానికి దిగిన రైతులు

రాజధానిలో మమ్మల్ని బతకనివ్వరా!

- ప్రపంచ బ్యాంకు బృందం సమక్షంలో సీఆర్‌డీఏ అధికారులపై టీడీపీ నేత ధ్వజం
- కొండవీటి ముంపు గురించి మీకేం తెలుసు?
- కృష్ణా నది కరకట్టను పటిష్టం చేయకుండా రాజధాని నిర్మిస్తారా?
- రైతులకు ఎందుకు నిజాలు చెప్పడం లేదు

సాక్షి, అమరావతి: రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న పనులు, ప్రతిపాదనలు, అధికారుల తీరుతెన్నులు, ఇతర వ్యవహారాలపై అధికార తెలుగుదేశం పార్టీ నేతలే విరుచుకుపడ్డారు. రాజధానికి సంబంధించిన విషయాల్లో రైతులు, స్థానికులను ఎందుకు భాగస్వాములను చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానిలో మమ్మల్ని బతకనివ్వరా అని మండిపడ్డారు. అమరావతి ప్రణాళికలు, పనుల గురించి తమకు తెలియకుండా ఎలా కొనసాగిస్తారని నిలదీశారు. ఎక్కడి నుంచో వచ్చిన అధికారులు, ఇంజనీర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగైతే భవిష్యత్తులో ఈ ప్రాంతమంతా తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజధానిపై రైతులకు వాస్తవాలను ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు అధికారుల ఎదుటే వైఎస్సార్‌సీపీ, సీపీఎం నేతలు, రైతులు, స్థానికులతో పాటు టీడీపీ నాయకులు కూడా శివాలెత్తిపోవడంతో సీఆర్‌డీఏ అధికారులు బిత్తరపోయారు. రాజధాని వ్యవహారాలపై టీడీపీ నేతలే ఆరోపణలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

ఒక్క రోడ్డయినా వేయలేదు

అమరావతిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నుంచి రూ.3,200 కోట్ల రుణం కోసం సీఆర్‌డీఏ ప్రయత్నిస్తోంది. ప్రజాభిప్రాయ సేకరణ కోసం బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో గురువారం తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. టీడీపీకి చెందిన తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ బెల్లంకొండ నరసింహారావు మాట్లాడుతూ... కొండవీటి వాగు ఉప్పొంగితే ఏ ప్రాంతం మునుగుతుందో ఇంజనీర్ల కంటే ఇక్కడి రైతులకే ఎక్కువ తెలుసని చెప్పారు. కానీ వారితో మాట్లాడకుండా దానికి సంబంధించిన నిర్ణయాలన్నీ తీసుకుంటున్నారని విమర్శించా రు. కృష్ణా నది కరకట్టను పటిష్టం చేయకుండా రాజధానిని నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రతి విషయాన్ని రికార్డుల్లో గొప్పగా చూపిస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో ఏం చేస్తారు, ఎలా ఉంటుందో చెప్పడం లేదని మండిపడ్డారు. మందడం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ముప్పవరపు కృష్ణారావు మాట్లాడుతూ... రాజధానిలో ఇప్పటి వరకూ ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదని విమర్శించారు. రాజ ధానిలో పరిశ్రమలు, విద్యా సంస్థల కోసం భూములు, రాయితీలిస్తున్నారని, స్థానిక రైతులను ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. నీరుకొండకు చెందిన టీడీపీ నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతుల కిచ్చే లేఔట్లను ప్రణాళిక లేకుండా తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ లేఔట్ల వల్ల రైతులు నష్టపోతారని తెలిపారు. బీజేపీ నేత మాదల శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజధానిలో జరుగుతున్న వ్యవహారాలన్నీ లోపభూయిష్టంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవరావు రైతుల ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు. పోలీసుల సహకారంతో త్వరత్వరగా సమావేశాన్ని ముగించుకుని వెళ్లిపోయారు.

సాక్షి Sat, 21 January 2017
epaper.sakshi.com//c/16249449

***